RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 89, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 11 - జూలై - 2025 , వెల రూ.5/-

## కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు రండి.. తేల్చుకుందాం
# రేవంత్ రెడ్డికి కవిత సవాల్

- మహిళలకు ఇచ్చిన హామీలపై పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో చర్చిద్దామన్న కవిత
- ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని తీవ్ర విమర్శ
- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్
- డిమాండ్ల సాధన కోసం ఈ నెల 17న రైల్ రోకోకు పిలుపు
- భద్రాచలం ఐదు గ్రామాల సమస్యపై మంత్రి తుమ్మల చొరవ చూపాలని సూచన



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, మహిళలందరితో కలిసి పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు వస్తామని ఆమె స్పష్టం చేశారు.

# మామిడి రైతులకు కష్టాలే లేనట్టుగా మాట్లాడుతున్నారు

## చంద్రబాబుపై జగన్ విమర్శలు

- ★ మామిడి రైతులపై తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటు అంటూ జగన్ విమర్శ
- ★ నిరసన తెలిపిన రైతులను రౌడీలుగా చిత్రీకరించడం దారుణమని వెల్లడి
- ★ మీ ఫ్యాక్టరీల కోసమేనా ఈ కుట్ర అంటూ సర్కారుపై జగన్ ఆరోపణల వర్షం




అమరావతి: మామిడి రైతుల సమస్యలపై నిరసన తెలుపుతున్న వారిని రౌడీషీటర్లుగా, అసాంఘిక శక్తులుగా చిత్రీకరిస్తున్నారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయనకు మద్దతిస్తున్న ఎల్లో మీడియా సంస్థలు మరింతగా దిగజారిపోయాయంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వానికి, ఆ మీడియాకు ఉన్న బాధ్యతారాహిత్యం, తేలికభావం ఈ వక్రీకరణలతో బయటపడిందని మండిపడ్డారు.

బంగారుపాళ్యం ఘటనపై వక్రీకరణలా?

బంగారుపాళ్యంలో తాను చేపట్టిన పర్యటనకు ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టినా, వందల మందికి నోటీసులు ఇచ్చి నిర్బంధించినా వేలాదిగా రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారని జగన్ పేర్కొన్నారు. ప్రభుత్వ తీరుపై రైతుల్లో ఉన్న ఆగ్రహాన్ని రాష్ట్రమంతా చూసిందన్నారు. ఈ క్రమంలో, తమకు జరుగుతున్న తీవ్ర నష్టాన్ని దేశం దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో కొందరు రైతులు రోడ్లపై మామిడికాయలు పోసి నిరసన తెలిపారని, దీనిని నేరంగా చూపిస్తూ రైతులను, వారికి మద్దతిస్తున్న ప్రతిపక్షాన్ని దొంగలుగా చిత్రీకరించడం సిగ్గుచేటని అన్నారు. "మామిడి రైతులకు కష్టాలే లేనట్టు,




### చేనేత రుణమాఫీ నిధులు వెంటనే జమ చేయండి

అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

- రుణమాఫీ కోసం రూ. 33 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం
- రాష్ట్ర వ్యాప్తంగా 5,691 మంది కార్మికులకు లబ్ధి
- ప్రభుత్వ వస్త్రాల ఆర్డర్లను వేగవంతం చేయాలని తుమ్మల సూచన



### ఫోన్ ట్యాపింగ్ కేసు: ప్రభాకర్ రావు అరెస్ట్‌పై స్టే ఎత్తివేయాలని సుప్రీంకోర్టుకు సిట్

2

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం




## ప్రస్తుతానికి కుర్చీ ఖాళీ లేదు..

- డీకే శివకుమార్ సీఎం పదవి ఆశిస్తున్న మాట వాస్తవమేనని.. కానీ నాయకత్వ మార్పు ఉండదని
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పటిష్టంగా ఉంది: ముఖ్యమంత్రి
- బీజేపీ 60శాతం అవినీతి ఆరోపణ కేవలం రాజకీయ నాటకం

కర్ణాటక: కర్ణాటకలో ముఖ్యమంత్రి పీఠంపై మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందన్న ఊహాగానాలపై సీఎం సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. ఐదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతానని ఆయన స్పష్టంగా ప్రకటించారు. ఆ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. డీకే శివకుమార్

### ఐదు దేశాల పర్యటనను ముగించుకుని భారత్‌కు చేరుకున్న మోదీ

8 రోజుల విదేశీ పర్యటన ముగించుకుని భారత్‌కు వచ్చిన ప్రధాని




- ఒకే పర్యటనలో మూడు దేశాల అత్యున్నత పురస్కారాలు
- 2014 నుంచి మోదీకి ఇప్పటివరకు 27 అంతర్జాతీయ పురస్కారాలు

### షేక్ హసీనాను అప్పగించండి

భారత్‌కు బంగ్లాదేశ్ ప్రభుత్వం మరోసారి విజ్ఞప్తి




- భారత్ తన మనస్సాక్షితో వ్యవహరించాలన్న మహ్మద్ యూనస్ ప్రభుత్వం
- హసీనాపై హత్య, మానవత్వ వ్యతిరేక నేరాల కింద తీవ్ర ఆరోపణలు
- ఇప్పటికే కోర్టు ధిక్కరణ కేసులో ఆమెకు ఆరు నెలల జైలు శిక్ష

### కల్తీ కల్లు ఘటన, కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు




- కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనపై స్పందించిన మాజీ మంత్రి కేటీఆర్
- మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్
- బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సూచన
- ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని స్పష్టీకరణ

హైదరాబాద్: కూకట్‌పల్లిలో వెలుగుచూసిన కల్తీ కల్లు ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన అత్యంత

### గాజాలో మళ్లీ భీకర దాడులు..

ట్రంప్ శాంతి యత్నాలు కొనసాగుతున్నా ఆగని హింస

- ★ గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ మరోసారి వైమానిక దాడులు




- ★ తాజా ఘటనలో 40 మంది పాలస్తీనియన్లు మృతి
- ★ 21 నెలలుగా కొనసాగుతున్న యుద్ధంలో 58 వేలు దాటిన మృతులు

### చంద్రబాబు కాళ్లకు నమస్కరించిన నారా లోకేశ్




- పండుగ వాతావరణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం
- చంద్రబాబుతో కలిసి పాల్గొన్న లోకేశ్

## టీచర్లను గౌరవప్రదంగా చూస్తాం..
# కొత్త సంస్కరణలు తీసుకొస్తాం

- పాఠశాలలు పవిత్ర దేవాలయాలు.. మన పిల్లల్ని తీర్చిదిద్ది జ్ఞానాన్ని అందించే పుణ్యక్షేత్రాలు
- "నేను అనుకునే లక్ష్యాన్ని నెరవేరుస్తాననే ధైర్యం కొత్తచెరువులో ఇచ్చారు
- చదువుకుని పైకి వచ్చిన వారు స్కూళ్లకు ఎంతోకొంత చేయూత ఇవ్వాలి
- లోకేశ్ చదువుకునే రోజుల్లో ఎప్పుడూ పేరెంట్స్ మీటింగ్‌కు వెళ్లలేకపోయా
- పిల్లలకు సంబంధించిన ప్రతి విషయంలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలి






కొత్తచెరువు: పాఠశాలలు పవిత్ర దేవాలయాలు.. మన పిల్లల్ని తీర్చిదిద్ది జ్ఞానాన్ని అందించే పుణ్యక్షేత్రాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల (మెగా పీటీఎం-2.0) సమావేశానికి సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "నేను అనుకునే లక్ష్యాన్ని నెరవేరుస్తాననే ధైర్యం కొత్తచెరువులో ఇచ్చారు. పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలని 1998లో అనుకున్నా. చదువుకుని పైకి వచ్చిన వారు స్కూళ్లకు ఎంతోకొంత చేయూత ఇవ్వాలి. విద్యావ్యవస్థను అద్భుతంగా నిర్వహిస్తున్న మంత్రి లోకేశ్‌కు అభినందనలు. ఎవరినైనా మర్చిపోతాం కానీ, టీచర్లను మరచిపోలేం. తల్లి, తండ్రి తర్వాత స్థానం గురువుది. పనుల్లో పడి పిల్లల్ని మర్చిపోతున్నాం. లోకేశ్ చదువుకునే రోజుల్లో ఎప్పుడూ పేరెంట్స్ మీటింగ్‌కు వెళ్లలేకపోయా. పిల్లలకు సంబంధించిన ప్రతి విషయంలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలి. విద్యార్థుల విషయంలో టీచర్లకే కాదు.. తల్లిదండ్రులకు కూడా బాధ్యత ఉటుంది. నేను మహిళా పక్షపాతిని.. ఏ పని చేసినా మహిళలను దృష్టిలో పెట్టుకునే చేస్తాను. ఆడపిల్లల్ని చదివిస్తే ఏం వస్తుందని గతంలో అనుకునేవారు. మగ పిల్లల కంటే ఆడపిల్లలు తక్కువ కాదు. మగ, ఆడ బిడ్డలను సమానంగా చూసుకోవాలి. అందుకే ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చాం.

### 'బంగారు పాళ్యం వైసీపీ మామిడికాయ సినిమా'ను రక్తి కట్టించారు




- ★ తోతాపురి రైతుల కష్టాలపై ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆవేదన
- ★ కూటమి ప్రభుత్వం మద్దతు ధర కల్పించడంలో విఫలమైందని విమర్శ
- ★ బంగారుపాళ్యంలో జగన్ పర్యటన ఓ రాజకీయ డ్రామా అని ఆరోపణ
- ★ జగన్‌కు కూటమి ప్రభుత్వం, పోలీసులు సహకరించారని సంచలన వ్యాఖ్య
- ★ రైతుల సమస్యపై తక్షణం ఉన్నత స్థాయి కమిటీ వేయాలని డిమాండ్



### మయన్మార్‌లో చిక్కుకున్న యువత.. రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్

- ఉద్యోగాల పేరుతో మోసం చేసిన ఏజెంట్
- మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్న 8 మంది యువకులు
- విదేశాంగశాఖతో మాట్లాడిన పవన్ కల్యాణ్

అమరావతి: ఉద్యోగాల ఆశతో విదేశాలకు వెళ్లి మానవ అక్రమ రవాణా ముఠాల చేతిలో చిక్కుకున్న తమ బిడ్డలను రక్షించాలంటూ

## ఫోన్ ట్యాపింగ్ కేసు: ప్రభాకర్ రావు అరెస్ట్‌పై స్టే ఎత్తివేయాలని సుప్రీంకోర్టుకు సిట్

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విషయంలో సిట్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆయనకు సుప్రీంకోర్టు ఇచ్చిన మినహాయింపులను రద్దు చేయాలని కోరుతూ ఢిల్లీ బాట పట్టారు. ఈ కేసు విచారణలో భాగంగా వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరితో కూడిన సిట్ బృందం ఢిల్లీకి చేరుకుంది. ప్రభాకర్ రావు విచారణకు ఏమాత్రం సహకరించడం లేదని, ఆయనను కస్టడీలోకి తీసుకుని విచారిస్తేనే కీలక వాస్తవాలు వెలుగులోకి వస్తాయని సిట్ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయన అరెస్ట్‌పై ఉన్న స్టేను ఎత్తివేయాలని కోరుతూ గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే ఐదుసార్లుగా దాదాపు 40 గంటల పాటు ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించారు. అయితే, ప్రతిసారి ఆయన పొంతనలేని సమాధానాలు ఇస్తూ దర్యాప్తును తప్పుదోవ పట్టిస్తున్నారని అధికారులు పేర్కొంటున్నారు. పై అధికారుల ఆదేశాల ప్రకారమే తాను నడుచుకున్నానని ఆయన చెబుతుండగా, ఆయన ఆదేశాలతోనే తాము ఫోన్ ట్యాపింగ్ చేశామని ఇప్పటికే అరెస్టయిన ఇతర నిందితులు వాంగ్మూలం ఇచ్చారు. ఈ వైరుధ్యాల నేపథ్యంలో, ఆగస్టు 5 వరకు ప్రభాకర్ రావును అరెస్ట్ చేయరాదన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులను రద్దు చేయించడం ద్వారా, కస్టోడియల్ విచారణకు మార్గం సుగమం చేసుకోవాలని సిట్ అధికారులు యోచిస్తున్నారు.

## చేనేత రుణమాఫీ నిధులు వెంటనే జమ చేయండి

### అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

హైదరాబాద్: చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ నిధులను తక్షణమే వారి ఖాతాల్లో జమ చేయాలని, వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఈరోజు హైదరాబాద్‌లో చేనేత జౌళి శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖలకు అవసరమైన వస్త్రాల కోసం సెప్టెంబర్ నెలలోపే ఆర్డర్లు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే అందిన ఆర్డర్లకు సంబంధించిన వస్త్రాలను వేగంగా సరఫరా చేయాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా, హైదరాబాద్‌లో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ)ని ఏడాదిలోగా యాదాద్రి జిల్లా పోచంపల్లికి శాశ్వతంగా తరలించాలని ఆదేశించారు. టెస్కో షోరూంల పనితీరును మెరుగుపరిచి, 'మహిళా శక్తి' చీరల ఉత్పత్తిని వేగవంతం చేయాలన్నారు. ఈ సమీక్షలో భాగంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, చేనేత కార్మికుల రుణమాఫీ కోసం ప్రభుత్వం రూ. 33 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5,691 మంది కార్మికులు లబ్ధి పొందనున్నారని, వెరిఫికేషన్ పూర్తి కాగానే నిధులు విడుదల చేస్తామని వివరించారు. 'నేతన్నకు చేయూత' పథకం కింద 194 మంది మృతుల కుటుంబాలకు రూ. 9.70 కోట్లు అందించినట్లు ఆమె పేర్కొన్నారు. అనంతరం, 2024 సంవత్సరానికి గాను జాతీయ చేనేత పురస్కారాలకు ఎంపికైన పుట్టపాక గ్రామానికి చెందిన గజం నర్మద, గూడ పవన్‌లను మంత్రి తుమ్మల శాలువాతో సత్కరించారు. తెలంగాణ చేనేతకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని, కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన భరోసా ఇచ్చారు.

## గాజాలో మళ్లీ భీకర దాడులు..

### ట్రంప్ శాంతి యత్నాలు కొనసాగుతున్నా ఆగని హింస

గాజా : గాజా స్ట్రిప్‌లో మరోసారి భయానక వాతావరణం నెలకొంది. ఇజ్రాయెల్ భద్రతా దళాలు తాజాగా జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 40 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడులతో అనేక మంది తీవ్రంగా గాయపడ్డారని, వారికి ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నామని స్థానిక ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. హమాస్‌ను పూర్తిగా అంతం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఈ దాడులను తీవ్రతరం చేసింది. ఒకవైపు ఈ హింస కొనసాగుతుండగానే, మరోవైపు యుద్ధాన్ని ముగించేందుకు దౌత్యపరమైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. గత 21 నెలలుగా సాగుతున్న ఈ యుద్ధానికి ముగింపు పలకాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో రెండు రోజుల వ్యవధిలో రెండుసార్లు వైట్‌హౌస్‌లో సమావేశమయ్యారు. బందీల విడుదల, కాల్పుల విరమణ ఒప్పందంపై సుదీర్ఘంగా చర్చించారు. గాజాలో 60 రోజుల పాటు కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించిందని, ఈ సమయంలో శాశ్వత శాంతి కోసం ప్రయత్నిస్తామని ట్రంప్ తెలిపారు. ఖతార్, ఈజిప్ట్ మధ్యవర్తిత్వంతో ఈ ప్రతిపాదన సిద్ధమవుతోందని, మిడిల్‌ఈస్ట్ శ్రేయస్సు కోసం హమాస్ దీనికి అంగీకరిస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, గాజాపై యుద్ధాన్ని శాశ్వతంగా ఆపితేనే ఎలాంటి ఒప్పందానికైనా అంగీకరిస్తామని హమాస్ స్పష్టం చేసింది. దీంతో చర్చల్లో ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. 2023 అక్టోబర్‌లో హమాస్ జరిపిన దాడిలో 1200 మంది ఇజ్రాయెల్ పౌరులు మరణించడంతో ఈ యుద్ధం మొదలైంది. అప్పటి నుంచి ఇజ్రాయెల్ జరుపుతున్న ప్రతీకార దాడుల్లో ఇప్పటివరకు 58 వేలకు పైగా పాలస్తీనియన్లు మరణించారు. లక్షలాది మంది నిరాశ్రయులై, తీవ్రమైన ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు.

## షేక్ హసీనాను అప్పగించండి

### భారత్‌కు బంగ్లాదేశ్ ప్రభుత్వం మరోసారి విజ్ఞప్తి

బంగ్లాదేశ్ : భారత్‌లో ఆశ్రయం పొందుతున్న తమ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాను వెంటనే తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం మరోసారి విజ్ఞప్తి చేసింది. ఈ విషయంలో భారత్ తన మనస్సాక్షితో వ్యవహరించి సముచిత నిర్ణయం తీసుకోవాలని సూచించింది. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్ కార్యాలయం ఈ మేరకు సామాజిక మాధ్యమం ద్వారా ఒక ప్రకటన విడుదల చేసింది. "షేక్ హసీనాను అప్పగించాలని మేం పదేపదే అభ్యర్థిస్తున్నప్పటికీ, భారత్ నుంచి స్పందన కరువైంది. ఈ అంశాన్ని మరింత జాప్యం చేయడం సముచితం కాదు" అని యూనస్ ప్రభుత్వం ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. మానవత్వానికి వ్యతిరేకంగా తీవ్ర నేరాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి భారత్ వంటి ప్రజాస్వామ్య దేశం ఆశ్రయం కల్పించడం సబబు కాదని హితవు పలికింది. చట్టం ముందు ఎంతటి శక్తిమంతులైనా సమానులేనని, బాధితులకు న్యాయం జరగాల్సిందేనని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పౌరులను ఉద్దేశపూర్వకంగా హత్య చేసిన వారిని ప్రాంతీయ బంధాలు లేదా రాజకీయ నేపథ్యం కాపాడలేవని తేల్చి చెప్పారు. చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్య సమగ్రత వంటి ఉమ్మడి విలువల పట్ల భారత్ గౌరవం ప్రదర్శించాలని యూనస్ ఆ ప్రకటనలో కోరారు. గత సంవత్సరం విద్యార్థుల ఉద్యమాన్ని అణచివేసిన కారణంగా అధికారం కోల్పోయిన షేక్ హసీనా, ఆగస్టు 5 నుంచి భారత్‌లో తలదాచుకుంటున్నారు. నిరసనల సందర్భంగా ఆమె పార్టీ అవామీ లీగ్ మద్దతుదారులు, మైనారిటీ వర్గాలపై దాడులు జరిగాయి. ఈ అల్లర్లలో దాదాపు 1400 మంది మరణించారని ఐక్యరాజ్యసమితి పేర్కొంది. అనంతరం బంగ్లాదేశ్‌లో అధికారంలోకి వచ్చిన యూనస్ ప్రభుత్వం, హసీనాపై హత్యతో సహా పలు కేసులు నమోదు చేసింది. ఇదివరకే ఒక కోర్టు ధిక్కరణ కేసులో అక్కడి అంతర్జాతీయ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఆమెకు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. ఈ నేపథ్యంలో ఆమెను స్వదేశానికి రప్పించేందుకు బంగ్లా ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది.

## ఐదు దేశాల పర్యటనను ముగించుకుని భారత్‌కు చేరుకున్న మోదీ

ఢిల్లీ: ప్రధాని మోదీ తన ఎనిమిది రోజుల విదేశీ పర్యటనలో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ఒకే పర్యటనలో ఏకంగా మూడు దేశాల అత్యున్నత పౌర పురస్కారాలను స్వీకరించిన ఆయన, తన పర్యటనను విజయవంతంగా ముగించుకుని భారత్‌కు తిరిగి వచ్చారు. ఈ పర్యటనలో భాగంగా బ్రెజిల్, నమీబియా, ట్రినిడాడ్ అండ్ టొబాగో దేశాలు తమ అత్యున్నత పౌర పురస్కారాలను ప్రధాని మోదీకి అందించి సత్కరించాయి. 2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మోదీ విదేశీ ప్రభుత్వాల నుంచి అందుకున్న అంతర్జాతీయ పురస్కారాల సంఖ్య దీనితో 27కు చేరింది. మొత్తం 8 రోజుల పాటు సాగిన ఈ పర్యటనలో ప్రధాని మోదీ ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాతో సహా ఐదు దేశాలను సందర్శించారు. గ్లోబల్ సౌత్‌లో భారతదేశ ప్రభావాన్ని పెంచడం, ద్వైపాక్షిక సంబంధాలను పటిష్టం చేయడం, ఆర్థిక సహకారాన్ని ప్రోత్సహించడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యాలు. బ్రెజిల్‌లో జరిగిన 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్న మోదీ.. ప్రపంచ ఆర్థిక పాలన, సుస్థిర అభివృద్ధి వంటి అంశాలపై ఉన్నత స్థాయి చర్చలు జరిపారు. అలాగే, అర్జెంటీనాతో వాణిజ్యం, పెట్టుబడులు, వ్యవసాయం, రక్షణ రంగాల్లో సహకారంపై చర్చించగా.. ఘనా, నమీబియా దేశాల్లో మౌలిక వసతులు, విద్యా భాగస్వామ్యాలపై దృష్టి సారించారు. కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు మరింత బలపడ్డాయి.

## కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు రండి.. తేల్చుకుందాం

# రేవంత్ రెడ్డికి కవిత సవాల్



ముఖ్యమంత్రి పదేపదే కేసీఆర్‌ను అసెంబ్లీకి రావాలని కోరడాన్ని ప్రస్తావిస్తూ, తాము చర్చకు సిద్ధమంటూ ప్రతి సవాల్ చేశారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ జాగృతి విస్తృత స్థాయి సమావేశంలో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ఆడబిడ్డలకు నెలకు రూ. 2,500, తులం బంగారం ఇస్తామన్న హామీలు ఏమయ్యాయి? పింఛన్ల పెంపు సంగతేమిటి? ఈ అంశాలపై చర్చించేందుకు మేం సిద్ధం. మీరు కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు రండి, తేల్చుకుందాం" అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజల దృష్టిని మళ్లించే రాజకీయాలు చేస్తున్నారని, ఆయన మోసాలను ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఆ మాట నిలబెట్టుకోవాలని కవిత డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలకు వెళితే చూస్తూ ఊరుకోబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈ నెల 17న రాష్ట్రవ్యాప్తంగా 'రైల్ రోకో' నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భద్రాచలం పరిసరాల్లోని ఐదు గ్రామ పంచాయతీల సమస్యను ప్రస్తావించిన కవిత, వాటిని తెలంగాణలో విలీనం చేసేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవ తీసుకోవాలని కోరారు. పురుషోత్తపట్నంలో భద్రాచలం ఆలయ భూముల పరిశీలనకు వెళ్లిన ఈవో రమాదేవిపై జరిగిన దాడిని ఆమె తీవ్రంగా ఖండించారు. భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడని ఆమె వ్యాఖ్యానించారు.

## ప్రస్తుతానికి కుర్చీ ఖాళీ లేదు..

# ఐదేళ్లు నేనే సీఎం

మొదటి పేజి తరువాయి

ఆ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. డీకే శివకుమార్ సీఎం పదవి ఆశిస్తున్న మాట వాస్తవమేనని.. కానీ నాయకత్వ మార్పు ఉండదని వ్యాఖ్యానించారు. 2028 ఎన్నికల వరకు తానే సీఎంగా ఉంటానన్నారు. తనను సీఎం పదవి నుంచి హైకమాండ్ తొలగిస్తుందనే వార్తలు అవాస్తవమన్నారు. తనను పదవి నుంచి దిగిపోవాలని లేదా డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు మార్గం సుగమం చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం కోరిందనే వార్తల్లో నిజం లేదన్నారు. "నేను ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటాను. నేను ఇప్పటికే చాలా స్పష్టంగా చెప్పాను. నేను జూలై 2న కూడా ఈ ప్రకటన చేశాను. ఆ రోజు డీకే శివకుమార్ కూడా అక్కడే ఉన్నారు. నేను ఒక సంవత్సరం తర్వాత కూడా అదే కుర్చీలో ఉంటాను. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా ఆశావహుడే. కానీ ఇప్పుడు కుర్చీ ఖాళీ లేదు." అని సిద్ధరామయ్య ఇప్పటివరకు వచ్చిన పుకార్లను కొట్టిపడేశారు. నాయకత్వ మార్పిడికి అధిష్టానం అంతర్గత సూచనలు లేదా కాలపరిమితులు నిర్ణయించిందనే వాదనలను సిద్ధరామయ్య తిరస్కరించారు. రెండున్నర సంవత్సరాలు ఎప్పుడూ నిర్ణయించబడలేదన్నారు. అది సరికాదని.. అధిష్టానం మాకు చెప్పిందేమిటంటే.. ఏం నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉండాలని మాత్రమే చెప్పిందిన్నారు. అధిష్టానం ఆదేశాలను పాటించాలని సూచించిందని స్పష్టం చేశారు. మాది అధిష్టానం పార్టీ అని మల్లికార్జున్ ఖర్గే ఇప్పటికే చెప్పారని ఆయన వెల్లడించారు. తనతో పాటు డీకే శివకుమార్ కూడా అది పాటిస్తారన్నారు. ఇక పార్టీ నాయకత్వంపై కాంగ్రెస్ రణదీప్ సుర్జేవాలా ఎటువంటి ప్రశ్నలు లేవనెత్తలేదన్నారు. డీకే శివకుమార్‌కు మద్దతు ఇచ్చే కొద్దిమంది ఎమ్మెల్యేలు ఉన్నారని అంగీకరించారు. తాను నేడు రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరానని అయితే ఇప్పటివరకు దానిపై ఎలాంటి కన్ఫర్మేషన్ లేదని చెప్పారు. రణదీప్ సుర్జేవాలా వంటి కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో నాయకత్వం గురించి ప్రశ్నలు లేవనెత్తారని జరుగుతున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. సుర్జేవాలా ఎటువంటి ప్రశ్న అడగలేదని సిద్ధరామయ్య అన్నారు. డీకే శివకుమార్‌కు మద్దతు ఇచ్చే కొందరు ఎమ్మెల్యేలు ఎప్పుడూ ఉంటారని, కానీ ఎక్కువ మంది కాదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కూడా పటిష్టంగా ఉందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పష్టం చేశారు. డబ్బు కొరత లేదని సీఎం స్పష్టంగా చెప్పారు. మా వద్ద తగినంత డబ్బు ఉందన్నారు. ఒకటి లేదా రెండు కేసులో ఉండవచ్చని.. కానీ దాని అర్థం ప్రభుత్వం దివాళా తీసిందని కాదన్నారు. మూడేళ్ల సమర్థవంతమైన పాలనను ఉటంకిస్తూ, ఆర్థిక దుర్వినియోగం అనే కథనాన్ని ఆయన ప్రశ్నించారు. "ప్రభుత్వం దివాలా తీస్తే మా హామీలను అమలు చేయడం ఎలా సాధ్యమవుతుంది?" అని ఆయన అడిగారు. కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకోవడానికి కేంద్ర దర్యాప్తు సంస్థలను కేంద్రం ఉపయోగిస్తోందని సిద్ధరామయ్య ఆరోపించారు. కేంద్రం కాంగ్రెస్ నేతలను లక్ష్యంగా చేసుకుంటోందని మండిపడ్డారు. జూన్ 4న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాటపై ప్రశ్నలకు సిద్ధరామయ్య సమాధానమిచ్చారు. సిద్ధరామయ్య మాట్లాడుతూ, "రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి), కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కెఎస్‌సిఎ) విధాన్ సౌధా సమీపంలో ఒక కార్యక్రమాన్ని నిర్వహించాలని నన్ను కోరారు, నేను అనుమతించాను." అని సీఎం చెప్పారు ఈ ఘటన పట్ల విచారం వ్యక్తం చేస్తున్నారా అని అడిగినప్పుడు.. సిద్ధరామయ్య స్పందిస్తూ, "ఖచ్చితంగా, 11 మంది మరణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పొరపాటు ఉంది, కానీ ప్రభుత్వ వైఫల్యం లేదు. ఈ కార్యక్రమానికి పోలీసులు సరైన బందోబస్తు కల్పించి ఉండాలి" అని అన్నారు "నేను సాయంత్రం 4:15 గంటలకు కార్యక్రమానికి వెళ్లాను, ఎందుకంటే అంతకు ముందే తొక్కిసలాట జరిగింది. పోలీసులు నాకు అస్సలు తెలియజేయలేదు, నాకు తెలియదు." ఈ కారణంగానే సంబంధిత ఉన్నతాధికారులను సస్పెండ్ చేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 60 శాతం అవినీతికి పాల్పడుతోందని రాష్ట్ర కాంట్రాక్టర్ల సంఘం ఇప్పుడు ఆరోపిస్తోందని బీజేపీ విమర్శలపై స్పందిస్తూ.. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దానిని రాజకీయ ప్రకటనగా కొట్టిపారేశారు. "ఇది బీజేపీ చేసిన రాజకీయ ప్రకటన. బీజేపీ 40 శాతం కమిషన్ ప్రభుత్వాన్ని నడిపిందని మేము ఆరోపించాము. ఇది మేము లేవనెత్తిన నినాదం కాదు - కాంట్రాక్టర్ల సంఘం ఆ ఆరోపణలు చేసింది. సంఘం అధ్యక్షుడు అయిన ఒక కెంపన్న ఈ విషయం చెప్పారు" అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై సంఘం ఇదే విధమైన ఆరోపణలు చేసిందనే వాదనను ముఖ్యమంత్రి గట్టిగా ఖండించారు.

## మయన్మార్‌లో చిక్కుకున్న యువత..

# రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్

అమరావతి: ఉద్యోగాల ఆశతో విదేశాలకు వెళ్లి మానవ అక్రమ రవాణా ముఠాల చేతిలో చిక్కుకున్న తమ బిడ్డలను రక్షించాలంటూ ఓ తల్లి పెట్టిన కన్నీళ్లకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తక్షణమే స్పందించారు. బాధితులను సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి, తక్షణ చర్యలకు మార్గం సుగమం చేశారు. విజయనగరానికి చెందిన గండబోయిన సూర్యకుమారి అనే మహిళ పవన్ కల్యాణ్‌ను కలిసి తన గోడు వెళ్లబోసుకున్నారు. ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసపోయిన తన ఇద్దరు కుమారులతో పాటు మరో ఆరుగురు యువకులు మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, ఎలాగైనా కాపాడాలని ఆమె కన్నీటితో వేడుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న పవన్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులతో మాట్లాడారు. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న 8 మంది తెలుగు యువకుల దుస్థితిని వారికి వివరించి, వారిని రక్షించాలని కోరారు. పవన్ చొరవపై కేంద్ర విదేశాంగ శాఖ సానుకూలంగా స్పందించింది. బాధితులను వీలైనంత త్వరగా గుర్తించి, సురక్షితంగా భారత్‌కు తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చింది.

## 'బంగారు పాళ్యం వైసీపీ మామిడికాయ

# సినిమా'ను రక్తి కట్టించారు: షర్మిల

అమరావతి: రాష్ట్రంలో అధికార కూటమి, ప్రతిపక్ష వైసీపీ మధ్య "నువ్వు కొట్టినట్లు చెయ్యి, నేను ఏడ్చినట్లు చేస్తా" అన్నట్లుగా వ్యవహారం నడుస్తోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ఒకవైపు తోతాపురి మామిడి రైతులు ధరలు పతనమై కన్నీరు పెడుతుంటే, మరోవైపు ఈ రెండు పార్టీలు రాజకీయ డ్రామాలకు తెరలేపాయని ఆమె సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. బంగారుపాళ్యంలో వైఎస్ జగన్ పర్యటనను ఆమె ఓ పెద్ద నాటకంగా అభివర్ణించారు. కూటమి ప్రభుత్వ దర్శకత్వంలో, పోలీసుల సహకారంతో ఈ "బంగారుపాళ్యం వైసీపీ మామిడికాయ సినిమా"ను రక్తి కట్టించారని ఎద్దేవా చేశారు. పరామర్శల పేరుతో వేలాది మందితో బలప్రదర్శన చేస్తుంటే, ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషించిందని విమర్శించారు. ప్రధాని మోదీకి జగన్ దత్తపుత్రుడు కావడం, వారి మధ్య అక్రమ పొత్తు ఉండటం వల్లే రాష్ట్రంలో ఆయనకు పూర్తి స్వేచ్ఛ లభిస్తోందని, అందుకే ఎలాంటి చర్యలు ఉండటం లేదని షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. తోతాపురి రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని షర్మిల దుయ్యబట్టారు. కిలోకు 16 రూపాయలు ఇస్తే తప్ప తాము కోలుకోలేమని రైతులు వేడుకుంటుంటే, మార్కెట్లో 4 రూపాయలకు మించి ధర పలకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మాత్రం 12 రూపాయలు ఇచ్చి న్యాయం చేశామని అబద్ధాలు చెబుతోందని మండిపడ్డారు.ఇది రైతుల కోసం జగన్ చేస్తున్న పోరాటం కాదని, కేవలం డబ్బుతో కూడిన బలప్రదర్శన అని షర్మిల స్పష్టం చేశారు. రైతులపై జగన్ కనబరుస్తున్నది ముసలి కన్నీరేనని ఆమె వ్యాఖ్యానించారు. తోతాపురి రైతుల సమస్యలపై తక్షణం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి, శాశ్వత పరిష్కారం చూపాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## కల్తీ కల్లు ఘటన, కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

హైదరాబాద్: కూకట్‌పల్లిలో వెలుగుచూసిన కల్తీ కల్లు ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన అత్యంత బాధాకరమని పేర్కొంటూ, బాధితుల పట్ల ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై స్పష్టమైన డిమాండ్లు చేశారు. అదే సమయంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై సామాజిక మాధ్యమ వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. కల్తీ కల్లు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూ.20 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న బాధితులకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి విషాదకరమైన సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు. "ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ బుల్డోజర్" అంటూ ప్రస్తుత పాలనను అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను గాలికొదిలేసి, ప్రజలు అడగని బుల్డోజర్ పాలనను ముందుకు తెచ్చిందని ఆరోపించారు. పేదలకు రూ.4000 పెన్షన్, మహిళలకు మహాలక్ష్మి పథకం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు వంటి కీలక హామీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. మహానగరం నుంచి మారుమూల పల్లెల వరకు బుల్డోజర్ రాజ్యం నడుస్తోందని, తెలంగాణ ప్రజలు మేల్కోవాలని "జాగో తెలంగాణ జాగో" అంటూ పిలుపునిచ్చారు.

## చంద్రబాబు కాళ్లకు నమస్కరించిన నారా లోకేశ్

అమరావతి: శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పీటీఎం 2.0 కార్యక్రమం ఆద్యంతం పండుగ వాతావరణంలో కొనసాగింది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి మంత్రి నారా లోకేశ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ముందుగా జూనియర్ కళాశాల ప్రాంగణానికి చేరుకున్న చంద్రబాబు పాదాలకు మంత్రి నారా లోకేశ్ నమస్కరించారు. అనంతరం తల్లుల గొప్పదనంతో పాటు తల్లికి వందనం పథకం గురించి తెలియజేసేలా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వాల్స్ ను ముఖ్యమంత్రితో కలిసి వీక్షించారు. ఫొటోలు దిగారు. అనంతరం ఎన్ సీసీ క్యాడెట్స్ గౌరవ వందనం మధ్య జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చేరుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా వారికి ఘనస్వాగతం పలికారు. ముందుగా జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చేరుకున్న చంద్రబాబు, లోకేశ్ పదో తరగతి విద్యార్థులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థుల విద్యా ప్రగతి, అభిరుచి, ప్రవర్తన, ఆరోగ్యం హాజరు మొదలైన అంశాలతో కూడిన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఒకే కుటుంబానికి చెందిన పదో తరగతి ఏ సెక్షన్ కు చెందిన పి.రిహాన్ బాష, పి.జిగ్ను ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. వారి మార్కులను అడిగి తెలుసుకున్నారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఇంకా బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. స్కూల్ కు గైర్హాజరైన విద్యార్థులకు సంబంధించి తల్లిదండ్రులకు ఆగస్టు నుంచి మెసేజ్ రూపంలో తెలియజేయజేస్తామని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ తెలిపారు. పదో తరగతి విద్యార్థులతో ఇష్టాగోష్టి అనంతరం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి బి సెక్షన్ కు చంద్రబాబు, లోకేశ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఉపాధ్యాయుడుగా మారి విద్యార్థులకు 'వనరులు' అనే సబ్జెక్ట్ పై క్లాస్ చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థిగా మారిన నారా లోకేశ్.. ముందు బెంచీలో కూర్చొని సీఎం చెప్పిన పాఠాన్ని శ్రద్ధగా విన్నారు. మానవ వనరులు అంటే ఏమిటి, సహజ వనరులు, పునరుత్పాదక వనరులు, పునరుత్పాదకం కాని వనరులపై విద్యార్థులకు ముఖ్యమంత్రి పాఠం బోధించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని విద్యార్థులకు చెప్పారు. సమాజంలో మార్పు తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు. భవిష్యత్ లో విద్యార్థులు ఏం కావాలనుకుంటున్నారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. పోలీస్, డాక్టర్, ఐఏఎస్, క్రికెట్ ప్లేయర్లు కావాలనుకునేవారు చేతులు పైకి ఎత్తాలని సూచించారు. వారంతా తమ లక్ష్యాన్ని చేతులు పైకి ఎత్తి చెప్పారు. విద్యార్థులకు ఆశయం ఉండాలని.. ఆశయ సాధన కోసం ఇప్పటినుంచే కష్టపడి చదవాలని మార్గదర్శకం చేశారు.

# టీచర్లను గౌరవప్రదంగా చూస్తాం.. కొత్త సంస్కరణలు తీసుకొస్తాం

మొదటి పేజి తరువాయి

అందుకే ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చాం. మీ పిల్లలని ఎక్కడ చదివించుకున్నా నాకు అభ్యంతరం లేదు. మీ పిల్లల చదువు బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రభుత్వ బడుల్లో బాగా చదువు చెప్పరని ఒక అపోహ. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నాం. మెగా పేరెంట్స్ మీటింగ్‌తో గిన్నిస్ రికార్డు నెలకొల్పాం. విద్యార్థుల హాజరును తల్లిదండ్రులు తెలుసుకునేందుకు కొత్తగా యాప్ తెచ్చాం. పిల్లలు స్కూల్‌కు డుమ్మా కొడితే తల్లిదండ్రులకు వెంటనే తెలిసిపోతుంది. పిల్లలకు మంచి యూనిఫాం, పుస్తకాలు ఇచ్చాం. గడిచిన ఐదేళ్లలో ఒక్క టీచర్‌ను కూడా నియమించలేదు. టీచర్లు లేకుండా విద్యాసంస్కరణలు ఎలా తెచ్చారో జగనే చెప్పాలి. ఆంగ్ల మాధ్యమం పెట్టామంటూ లేనిపోని అపోహలు తీసుకొచ్చారు. టీచర్లను గౌరవప్రదంగా చూస్తాం..కొత్త సంస్కరణలు తీసుకొస్తాం" అని సీఎం అన్నారు.

మాస్టారుగా మారిన ముఖ్యమంత్రి.. పుట్టపర్తి స్కూలులో చంద్రబాబు పాఠాలు..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మాస్టారుగా మారారు.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు చెప్పారు. పుట్టపర్తిలోని కొత్తచెరువు జెడ్పీ స్కూల్ లో చంద్రబాబు విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం మాస్టారుగా మారి వారికి బోధించారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. వివరాల్లోకి వెళితే.. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు పుట్టపర్తికి చేరుకున్నారు. విమానాశ్రయం నుంచి నేరుగా కొత్తచెరువు జెడ్పీ స్కూల్ కు వెళ్లారు. సీఎం చంద్రబాబుకు ఎన్సీసీ కేడెట్ లు గౌరవ వందనం సమర్పించి స్వాగతించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, వార తల్లిదండ్రులతో చంద్రబాబు మాట్లాడుతూ.. విద్యార్థులు చిత్రించిన తల్లికి వందనం పోస్టర్లు, కళారూపాలను మంత్రి నారా లోకేశ్ తో కలిసి తిలకించారు. అనంతరం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లోగోతో రూపొందించిన ఫొటో ఫ్రేమ్ లో



ఫొటోలు దిగారు. ఈ సందర్భంగా స్కూలు క్యాంపస్ ను పరిశీలించిన చంద్రబాబు.. క్యాంపస్ ను మరింత సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు సీఎం చంద్రబాబు కొద్దిసేపు పాఠాలు బోధించారు. విద్యార్థుల తల్లితండ్రులకు, విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తూ.. మార్కులు పెంచుకుని ఉన్నత స్థాయికి వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. హాజరు, మార్కుల వివరాలను తల్లిదండ్రులకు వివరించి కౌన్సిలింగ్ నిర్వహించారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రభుత్వం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహిస్తోంది. వరుసగా రెండో ఏడాది విద్యార్థుల తల్లిదండ్రులు- ఉపాధ్యాయులతో ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని 61 వేల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చేపట్టిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమంలో 2.28 కోట్ల మంది పాల్గొన్నారు. ఈ వేదిక ద్వారా పాఠశాల విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అభిప్రాయాలు, సూచనలను ప్రభుత్వం స్వీకరించింది. ఈ కార్యక్రమంలో భాగంగా తమ తల్లుల పేరిట విద్యార్థులు మొక్కలు నాటనున్నారు.

# మామిడి రైతులకు కష్టాలే లేనట్టుగా మాట్లాడుతున్నారు

మొదటి పేజి తరువాయి

"మామిడి రైతులకు కష్టాలే లేనట్టు, వారంతా ఆనందంతో కేరింతలు కొడుతున్నట్టు మీరు రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఇంతకన్నా నిస్సిగ్గుతనం ఉంటుందా? పాలకుడినని చెప్పుకోవడానికి చంద్రబాబుకు, పత్రికలమని చెప్పుకోవడానికి మీ ఎల్లో మీడియాకు సిగ్గుండాలి?" అని జగన్ తీవ్ర స్వరంతో ప్రశ్నించారు.

మీ చర్యలే నష్టాలకు నిదర్శనం

మామిడి రైతులు నిజంగా కష్టాల్లో లేకపోతే, ప్రభుత్వం ఎందుకు కిలోకు రూ.4 ఇస్తామని ప్రకటించిందని జగన్ నిలదీశారు. ఫ్యాక్టరీలు కిలో రూ.8 చొప్పున కొనాలని దొంగ ఆదేశాలు ఎందుకు జారీ చేశారని ప్రశ్నించారు. తన పర్యటన ఖరారు కాగానే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడిని ఢిల్లీకి ఎందుకు పంపారని అడిగారు. కర్ణాటకలో కిలో మామిడిని రూ.16 కనీస మద్దతు ధరకు కొంటామని కేంద్ర ప్రభుత్వం, ఎన్డీయే భాగస్వామి జేడీఎస్ నేత కుమారస్వామికి లేఖ రాయడాన్ని ఆయన గుర్తుచేశారు. "ఒకవైపు రైతులు నష్టపోతున్నారని మీరే అంగీకరిస్తూ, ఆ నష్టాన్ని మేం ఎత్తిచూపితే మాపై, రైతులపై ఈ దౌర్భాగ్యపు మాటలు, రాతలు ఎందుకు?" అని జగన్ నిలదీశారు.



మా పాలనతో పోల్చుకోండి

గత ఏడాది తమ ప్రభుత్వ హయాంలో మామిడికి కిలోకు రూ.25 నుంచి రూ.29 వరకు ధర లభించిందని, కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ధరలు దారుణంగా పడిపోయాయని జగన్ విమర్శించారు. ప్రతి ఏటా మే 15లోగా తెరుచుకోవాల్సిన పల్ప్ ఫ్యాక్టరీలను నెలరోజులు ఆలస్యంగా, అదీ కొన్నింటిని మాత్రమే ఎందుకు తెరిచారని ప్రశ్నించారు. "మీ గల్లా ఫ్యాక్టరీకి, మీ శ్రీని ఫుడ్స్‌కు మేలు చేయాలన్న ఉద్దేశంతోనే ఉద్దేశపూర్వకంగా దోపిడీకి ఆస్కారం కల్పించడం లేదా?" అని ఆయన ఆరోపించారు. కిలోకు రూ.2.5 నుంచి రూ.3కు రైతులు అమ్ముకుంటున్న దయనీయ పరిస్థితిని ప్రస్తావిస్తూ, దీనిపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.

అన్ని పథకాలకూ మంగళం పాడారు

చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వరి నుంచి మామిడి వరకు ఏ పంటకూ కనీస మద్దతు ధర రావడం లేదని జగన్ ఆరోపించారు. తమ హయాంలో రూ.3 వేల కోట్లతో ఏర్పాటు చేసిన ధరల స్థిరీకరణ నిధితో రూ.7,800 కోట్లు ఖర్చు చేసి రైతులను ఆదుకున్నామని, ఈ ప్రభుత్వం ఆ పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత పంటల బీమా వంటి పథకాలను గాలికి వదిలేశారని విమర్శించారు. ఆర్బీకేలు, ఈ-క్రాప్, టెస్టింగ్ ల్యాబ్‌ల వంటి వ్యవస్థలను నిర్వీర్యం చేసి రైతులకు అండగా ఉండే ప్రతి కార్యక్రమాన్ని దెబ్బతీశారని ఆరోపించారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని రైతులకు తోడుగా నిలబడాలని చంద్రబాబుకు జగన్ హితవు పలికారు.

## ఖమ్మం వరప్రదాత షిర్డీసాయి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర







ఖమ్మం,(నేటి శుభోదయ): ఖమ్మం గాంధీచౌక్ వద్ద కొలువైన వరప్రదాత షిర్డీసాయి మందిరంలో 15వ గురుపౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ఆలయ కమిటీ ఛైర్మన్,ప్రముఖ వ్యాపారవేత్త వేములపల్లి వెంకటేశ్వర రావు ఆహ్వానం మేరకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర భక్తిశ్రద్ధలతో సాయిబాబాకు దీపారాధనతో ప్రత్యేక పూజలు చేశారు. వేడుకలకు పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు ఎంపీ రవిచంద్ర అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు. ఎంపీ రవిచంద్ర కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వర రావు-సామ్రాజ్యలక్ష్మీ దంపతులను శాలువాతో సత్కరించి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలకు హాజరయ్యేందుకు వచ్చిన ఎంపీ వద్దిరాజు,ఆయన సన్నిహితులు ఆకుల గాంధీ,శీలంశెట్టి వీరభద్రం, మహంకాళి రాజశేఖర్ తదితరులకు వెంకటేశ్వర రావుతో పాటు కమిటీ సభ్యులు నిరంజన్,జగన్, ప్రసాద్, నాగేశ్వరరావులు సాదర స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. దేవుళ్ల చిత్రపటాలను బహుకరించారు.

## పినపాక మాజీ శాసన సభ్యులు రేగా కాంతారావుని పరామర్శించిన తాతా






భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, (నేటి శుభోదయ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం లో భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మాతృమూర్తి రేగా నర్సమ్మ బుధవారం పరమపదించడంతో వారి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్. ఈ కార్యక్రమంలో మణుగూరు మాజీ జెడ్పిటిసి పోశం నరసింహారావు, కరకగూడెం, మణుగూరు,పినపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల సోమయ్య, కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, సతీష్ రెడ్డి, కరకగూడెం మండలం సీనియర్ నాయకులు అక్కిరెడ్డి వెంకటరెడ్డి, రేగా సత్యనారాయణ, అక్కి నరసింహారావు, పోలిశెట్టి సత్తిబాబు, రేగా లక్ష్మణరావు, ఆవుల నరసన్న తదితరులు పాల్గొన్నారు.

## గురువును పూజిస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయి




ఏన్కూరు,(నేటి శుభోదయ): ఏన్కూర్ మండల కేంద్రంలో గురు పౌర్ణమి పూజోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏన్కూర్ మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో గురూపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువు అంటే గురు అనే శబ్దానికి చీకటిని పోగొట్టేవాడు అని కూడా అర్థం ఉందని, చీకటి అజ్ఞానాన్ని పోగొట్టి జ్ఞానం అనే వెల్తురు చూపించే గురువు కి గురుపౌర్ణమి సందర్భంగా గురువులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గురు పౌర్ణమి సందర్భంగా గురు పూజ్యులు తోట రాంచంద్రయ్య దంపతులను బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ సీనియర్ నాయకులు నరుకుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ....విద్యార్థులు సరైన మార్గం నడవాలంటే గురువు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా వింటే ప్రపంచ జ్ఞానమే తెలుస్తుందని , గురువు లేని జీవితం అసంపూర్ణమని ఒక జీవితానికి వెలుగు ఉండాలంటే గురువు ముఖ్యమని, మానవ జీవితానికి బాటలు వేసే గురువులను పూజించటం ఎంతో సంతోషకరమైన విషయం అని ఆయన అన్నారు.కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్, మండల ఉపాధ్యక్షులు మోరుబోయిన కృష్ణ, మండల నాయకులు వజినేపల్లి దర్గయ్య, మండల నాయకులు గుగులోత్ రాములు, నాయకులు చెరుకుమల్ల సత్యనారాయణ, జి. మనోజ్ ,కొరకొప్పుల సీతారాములు, జి .వెంకన్న, కె .రాంబాబు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కర్త వ్యంగా మొక్కలు నాటాలి మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్




బండ్లగూడ ప్రతినిధి.జులై10(నేటి శుభోదయ): బండ్లగూడ జాగి ర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ పద్మావతి పాప యాదవ్ నేతృత్వంలో వందరోజుల ప్రభుత్వ ప్రణాళికలో భాగంగా మొక్కలు నాటారు. 7 వ డివిజన్ పద్మ శ్రీ హిల్స్ కాలనీ లో వన మహోత్సవం లో భాగంగా కాలనీ వారిచే నిర్వహించబడిన కార్యక్రమంలో మొక్కలు నాటడం జరిగింది . సందర్భంగా కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన పిలుపుల భాగ ంగా మన మహోత్సవంలో కార్యక్రమంలో నేడు కార్పొరేషన్ పరిధిలోని ఏడో వార్డులో మొక్కలు నాటడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. ప్రతి ఇంట్లో ఒక్కొక్కరూ రెండేసి మొక్కలు చొప్పున నాటి వాటి సంరక్షణ బాధ్యతను చేపట్టాలని ఆమె సూచించారు. మొక్కలు నాటడంతో వాటిని వదిలేయకుండా అని నిత్యం వాటిని రక్షించి నీరు పోసి చెట్లు భారీగా పెరిగేఅంత వరకు వాటి సంరక్షణ బాధ్యత కూడా మనదేనని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర,అమరేధర్ రెడ్డి ,సతీష్,రాజశేఖర్,సాయిబాబ,శివా రెడ్డి,సుమన్, హనుమంత్,రాజు యాదవ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు




ఏన్కూర్, (నేటి శుభోదయ): ఏన్కూరు మండల కేంద్రంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో ముందు అభిషేకాలతో ప్రారంభించి అర్చనలు ,గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు అర్చకులు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆవుల నరసయ్య, కొవ్వూరు నాగేశ్వరరావు, కొప్పుల ప్రభావిత రెడ్డి ,రాయల రామలింగేశ్వరరావు, రాయలభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు మొదటి వారం నాటికి కోడిగుడ్ల సరఫరా టెండర్ ఫైనల్ చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### నిబంధనల ప్రకారం కోడిగుడ్ల టెండర్ నోటిఫికేషన్ జారీ చేయాలి

### విద్యా సంస్థలకు కోడిగుడ్ల సరఫరా టెండర్ ప్రక్రియ, శిథిలావస్థలో ఉన్న భవనాల మార్పు, కామన్ డైట్ మెనూ అమలు, తదితర అంశాలపై సమీక్షించిన అదనపు కలెక్టర్





ఖమ్మం,(నేటి శుభోదయ): జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ల (రెసిడెన్షియల్ పాఠశాలలు), అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన కోడిగుడ్ల సరఫరా టెండర్ ను ఆగస్టు మొదటి వారం నాటికి ఫైనల్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి గురువారం జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ల (రెసిడెన్షియల్ పాఠశాలలు), అంగన్వాడీ కేంద్రాల్లో కోడిగుడ్ల సరఫరా టెండర్ ప్రక్రియ, శిథిలావస్థలో ఉన్న భవనాల మార్పు, కామన్ డైట్ మెనూ అమలు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మినహాయించి మిగిలిన సంక్షేమ హాస్టల్, కేజీబీవీ, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర విద్యా సంస్థలకు జిల్లా స్థాయిలోనే అవసరమైన కోడిగుడ్లు కొనుగోలు చేసేందుకు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కొనుగోలు కమిటీకి అధికారాలు అప్పజెప్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. జిల్లా కొనుగోలు కమిటీలో విద్యాశాఖ అధికారి, ఎస్సీ అభివృద్ధి అధికారి, బీసీ సంక్షేమ అధికారి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, గిరిజన సంక్షేమ అధికారి, రెసిడెన్షియల్ విద్యా సంస్థల జిల్లా కో-ఆర్డినేటర్లు, పశుసంవర్ధక శాఖ అధికారి, ఆగ్ మార్క్ అధికారులు సభ్యులుగా ఉంటారని అన్నారు. ఆగస్టు మొదటి వారం వరకు జిల్లాలో మధ్యాహ్నం భోజనం మినహాయించి మిగిలిన రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలకు అవసరమైన గుడ్లను స్థానికంగా సరఫరా చేసేందుకు టెండర్లను ఫైనల్ చేయాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాలు, కేజీబీవీలు, ఇతర విద్యా సంస్థలకు సరఫరా చేసే విధంగా టెండర్ ప్రక్రియ నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. నూతన టెండర్లు ఫైనల్ అయ్యే వరకు ప్రస్తుత సరఫరా ప్రక్రియ బ్రేక్ కాకుండా చూసుకోవాలని అన్నారు. జిల్లాలో శిథిలావస్థ భవనాలలో ఉన్న హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలను త్వరగా షిఫ్ట్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. హాస్టల్స్ లో కామన్ డైట్ మెనూ అమలు జరిగేలా చూడాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ ను సంబంధిత అధికారులు తనిఖీ చేయాలని అన్నారు. ప్రతి బుధవారం జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేస్తూ నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలోని పాఠశాలల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన క్యాంపులు చేపట్టాలని అన్నారు. పిల్లలకు సేవింగ్స్ ఖాతా, డబ్బులు ఎలా జమ చేసుకోవాలి, ఆర్థిక అంశాల గురించి వివరించాలని అన్నారు. జిల్లాలో 6వ తరగతి విద్యార్థులందరికీ బ్యాంకు ఖాతాలు ప్రారంభించి, దానిని ఎలా వినియోగించాలో అవగాహన కల్పించాలని అన్నారు. షెడ్యూల్ తయారు చేసుకుని ఏ పాఠశాలలో ఎప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో రిపోర్ట్ అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ అభివృద్ధి అధికారి కస్తాల సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ఎన్. విజయలక్ష్మీ, మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, సి.ఎం.ఓ. రాజశేఖర్, ఇంచార్జీ బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా గురు పూర్ణిమ ఉత్సవాలు

### వ్యాసుని పూజిస్తే అనుగ్రహిస్తాడు





మంథని, జూలై-10 (నేటిశుభోదయ): గురుపౌర్ణమ పుణ్య తిథిని పురస్కరించుకొని ఆధ్యాత్మిక గురువులైన పురాణ శిఖమని, బ్రహ్మశ్రీ మారుపాక సత్యనారాయణ శర్మ, బ్రహ్మశ్రీ కొల్లారపు వెంకటరాజం శర్మ లను ప్రముఖ క్రికెట్ కామెంటేటర్లు మహావాది సుధీర్, మహావాది విజయాలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన హైందవ సమాజంలో గురువుకు తల్లిదండ్రుల తర్వాత స్థానం దక్కిందక్కుతుందని, పూర్వ కాలంలో గురువులను శిష్యులు ప్రసన్నం చేసుకుని వారి నుంచి విద్యా బుద్ధులు నేర్చుకునేవారన్నారు. ఆశ్రమంలోనే ఆయనతోపాటు నివశించే వారన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది రంగి నగేష్, రిటైర్డ్ ఇన్కమ్ టాక్స్ అధికారి గులుకోట మధుకర్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు పల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

### గురుపౌర్ణిమ విశిష్టత :

ఆషాఢ శుద్ధపౌర్ణమిని 'గురుపూర్ణిమ' 'వ్యాసపూర్ణిమ' అని అంటారు. ఈ రోజున గురువులను పూజించి, గౌరవించడం సంప్రదాయం. గురు పూర్ణిమ రోజునే వ్యాసమహర్షి జన్మించినట్టు పురాణాలు చెబుతున్నాయి. ఆయన జన్మదినాన్ని ఒక మహాపర్వదినంగా జరుపుకోవడం తరతరాలుగా కొనసాగుతోంది. ఈ రోజున గురు భగవానుడిని , వ్యాస మహర్షిని పూజించే వారికి అష్టైశ్వర్యాలు కలుగుతాయి. 'గురుబ్రహ్మ గురుర్విష్ణు గురుర్దేవో మహేశ్వరః గురుస్సాక్షాత్పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః' గురు పౌర్ణమి చాతుర్మాస దీక్ష ప్రారంభ సమయంలో వస్తుంది. యతులు ఎక్కడకీ వెళ్లకుండా ఒకచోట ఉండి జ్ఞానబోధ చేసే సమయమే ఈ చాతుర్మాసం. ఈ కాలంలోని తొలి పౌర్ణమి గురుపౌర్ణమి. అంటే తమకు సమీపంగా నివసిస్తున్న తపస్సంపన్నులను సమీపించి , పూజించి , జ్ఞానాన్ని సాధించే ఆచారానికి గురుపౌర్ణమి భూమికగా నిలుస్తుంది. గురుపూజ శ్రేష్ఠమైంది. దీని వెనుక ఒక విశిష్టత దాగి ఉంది.

### పురాణాల కథనం ప్రకారం

పూర్వం వారణాసిలో బీద బ్రాహ్మణ దంపతులు నివాసం ఉండేవారు. ఆ బ్రాహ్మణుని పేరు వేదనిధి. ఆయన సతీమణి పేరు వేదవతి. ఎల్లప్పుడూ ఆధ్యాత్మిక చింతన , భక్తి జ్ఞానం కలిగి జీవించే ఈ దంపతులకు సంతానం లేదు. ఎన్ని నోములు నోచి , వ్రతాలు చేసినా ఫలితం లేకపోయింది. ఇదే సమయంలో వారణాసిలో ఉండే వ్యాసభగవానుడు రోజూ మధ్యాహ్న సమయంలో రహస్యంగా గంగానదికి స్నానానికి వస్తూ ఉంటారని తెలుసుకున్న వేదనిధి ఎలాగైనా ఆయన దర్శించుకోవాలని భావించాడు. ఆ రోజు నుంచి వ్యాసుడి కోసం వేయికళ్లతో వెతకడం ప్రారంభించాడు. ఈ నేపథ్యంలో ఒకరోజు భిక్షువు రూపంలో చేతిలో దండం , కమండలం ధరించిన వ్యక్తిని చూసిన వేదనిధి వెంటనే అతడి పాదాలపై పడి నమస్కరించాడు. ఆ భిక్షువు మాత్రం కసురుకున్నా సరే పట్టిన పాదాలను మాత్రం విడవకుండా 'మహానుభావా తమరు సాక్షాత్తు వ్యాస భగవానులని నేను గ్రహించాను. కాబట్టి మిమ్మల్ని శరణు పొందగోరు చున్నాను' అని అంటాడు. ఆ మాటలకు ఖంగుతిన్న ఆ సన్యాసి గంగానది ఒడ్డున నలుదిశలా చూస్తూ , ఎవరైనా తనను చూస్తున్నారేమోనని పరికించాడు. వెంటనే వేదనిధిని ఆప్యాయంగా పైకిలేపి ఏమి కావాలో కోరుకోమంటారు. రేపు నా తండ్రి పితృకార్యం , దానికి తమరు బ్రాహ్మణార్థమై అతిథిగా మా ఇంటికి తప్పక విచ్చేయాలని వేడుకుంటాడు. వేదనిధి ఆహ్వానాన్ని మన్నించి మహర్షి దీనికి అంగీకరిస్తాడు. దీంతో సంతోషంగా ఇంటికి చేరుకున్న వేదనిధి తన సతీమణికి గంగానదీతీరంలో జరిగిన వృత్తాంతమంతా వివరించాడు. ఇచ్చిన మాట ప్రకారం మర్నాడు ఉదయమే వారి ఇంటికి విచ్చేసిన వ్యాసభగవానుడిని ఆ దంపతులు సాదరంగా లోనికి ఆహ్వానించి అతిథి సత్కారాలు చేసి పూజించారు. అనంతరం దేవతార్చనకు తులసీదళాలు , పువ్వులను సిద్ధం చేసి , శ్రాద్ధవిధులను విధి విధానంగా నిర్వహించి , అనంతరం వ్యాస భగవానునికి సాష్టాంగ నమస్కారం చేశారు. వారి ఆతిథ్యానికి సంతుష్టుడైన ఆయన వారికి ఏ వరం కావాలో కోరుకోమన్నారు. స్వామి ఎన్ని నోములు , వ్రతాలు చేసినా సంతానభాగ్యం మాత్రం లేదని , ఆ వరాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. వారు కోరుకున్న వరాన్ని అనుగ్రహించిన మహర్షి త్వరలోనే తేజోవంతులు , ఐశ్వర్యవంతులైన పది మంది పుత్రులు జన్మిస్తారని ఆశీర్వదించాడు. వ్యాసుడి అనుగ్రహంతో వేదనిధి , వేదవతి సంతానయోగం లభించింది.సుఖసంతోషాలతోజీవితచరమాంకంలో విష్ణుసాయుజ్యాన్ని పొందగలిగారు. కాబట్టి వ్యాసపూర్ణిమ రోజున మహామునిని ప్రార్థిస్తే ఆయన అనుగ్రహం లభిస్తుందని పండితులు వివరిస్తున్నారు.

# షిరిడి సాయి మందిరంలో ఘనంగా భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

### దేవాలయాల్లో పోటెత్తిన భక్తులు

### భక్తులచే పాలాభిషేకం





వైరా,(నేటి శుభోదయ): వైరా పట్టణంలోని ఐదో వార్డ్ లో సాయి నగర్ లో ఉన్న వేంచేసి ఉన్న షిరిడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకల ను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు వైరాలోని శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం గండగల పాడు క్రాస్ రోడ్ లో ఉన్న సాయిబాబా దేవాలయం( చిన్న షిరిడి) నందు భక్తులు గురు పౌర్ణమి వేడుకలకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు షిరిడి సాయిబాబా మందిరంలో ఉదయం ఆరు గంటల నుండి కాగడ హారతి విశేష పంచామృత సహిత పండ్ల రసాలు వివిధ నది జలాలతో స్వామివారికి అభిషేకాలు అలంకారాలు అర్చనలు నిర్వహించారు సాయిబాబా మందిరంలో ఉన్న ఉత్సవ విగ్రహానికి వచ్చిన భక్తులచే పాలాభిషేకం మరియు తీర్థ ప్రసాద వితరణ బాబా వారికి లడ్డు వేలం పాట నిర్వహించారు 12 గంటలకు మధ్యాహ్న హారతి నిర్వహించారు మందిరంలో నూకల అన్నపూర్ణ ఆధ్వర్యంలో శ్రీ వాసవి నటరాజ భక్త బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు అర్చకులు శ్రీ రంగు పట్ల ప్రసాద్ శర్మ శ్రీ తాటి కొండల ఆదిత్య అనంతరాయ శర్మ శ్రీ ఆశిష్ పాండే వచ్చిన భక్తులకు గోత్రనామాలతో పూజలు నిర్వహించారు గురుపౌర్ణమి విశిష్టతను వివరిస్తూ వ్యాసమహర్షి జన్మదినం గుర్తుగా పౌర్ణమి అంటారని సృష్టికి ఆధారమైన వేదాలను నాలుగు భాగాలుగా సులభతరం చేసి అందించినందుకు వేద మహర్షి వేద వ్యాసు డని పిలవబడతారని తెలిపారు వ్యాసమహర్షి శ్రీ మహాభారతం భాగవతం అష్టాదశ 18 పురాణాల్లో రచించారని ముఖ్యంగా హిందువులు అందరూ గ్రహించవలసింది వ్యాసమహర్షి సపనత చిరంజీవి ఒకరిని వీరి అవతారానికి మరణం లేదని వ్యాస పూర్ణమి పర్వదినాన జగద్గురులు చతుర్మాస వ్రతం ప్రారంభం పూజతోనే ప్రారంభిస్తారని తెలిపారు జీవించి ఉండే శ్రీ వ్యాసమహర్షిని గురు పౌర్ణమి రోజున అందరూ స్మరించాలని పూజించాలని వీరిని ఆరాధించాలని అంతేగాని మన ధర్మానికి సంబంధించిన గురువులుగా భావించకూడదని ఈ సత్యాన్ని ప్రతి ఒక్కరు పిల్లలకు తెలియచేయాలని తెలిపారు శుక్రవారం ఆషాడ బహుళ భాగ్యం రోజున బాబా వారికి 108 కలిశాలతో అభిషేకాలు నిర్వహిస్తారని తదనంతరం మహా పూర్ణహతి కల శోద్భాసన మాల దీక్ష విసర్జన పండితుల ఆశీర్వచనం ఉంటాయని తెలిపారు అనంతరం విచ్చేసిన భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు గురు పౌర్ణమి పురస్కరించుకొని అన్నప్రసాద కార్యక్రమానికి శ్రీ రామినేని వరాలమ్మ కుమారుడు కోడలు నాగేశ్వరరావు నర్మద మనవడు మనవరాలు కార్తీక్ ఈశ్వర్ కారుణ్య రూ25000. విరాళంగా అందజేశారు అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో అన్న ప్రసాదం స్వీకరించారు మందిరంలో అన్నదాన కార్యక్రమానికి మూడు కౌంటర్లు ఏర్పాటు చేశారు మహిళా కౌంటర్ ను 5వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత ప్రారంభించారు పురుషుల కౌంటర్ లలో మందిర కోశాధికారి లగడపాటి బోస్ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ తల్లపరెడ్డి గోపాలకృష్ణారెడ్డి మిద్దె సుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు ప్రారంభించారు మందిరంలో జరిగిన లడ్డు వేలం పాటలో శ్రీకృష్ణ మెటల్ స్టోర్స్ అధినేత మిట్టపల్లి శ్రీమన్నారాయణ పద్మావతి దంపతులు పాల్గొని రూ5.216 లకు అందుకున్నారు అన్నప్రసాద కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపాముర‌ళీకృష్ణ లయన్స్ ఐ హాస్పిటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వై బుచ్చి రామారావు గజ్జల కృష్ణమూర్తి డి సత్యనారాయణ నాళ్ళ అప్పారావు చెరుకూరి శ్రీనివాసరావు చింతలపూడి వెంకటేశ్వరరావు ఏలూరి నరసింహారావు నూకల ప్రసాద్ రావు మిట్టపల్లి సత్యంబాబు నల్లమోతు లక్ష్మీనారాయణ నూకల అన్నపూర్ణ రాయలఅన్నపూర్ణ రాయలరోజ గుంటి పద్మ మిట్టపల్లి నరసింహారావు సరిపుడి రాము హరిహర అయ్యప్ప క్షేత్రంలో చైర్మన్ కొప్పురావూరి వెంకటకృష్ణ సెక్రెటరీ రంగా జనార్ధన్ రావు పెనుగొండ రామారావుశిరిడి సాయిబాబా దేవాలయం గండగల పాడు అన్నప్రసాద కార్యక్రమంలో పి రవీందర్ దొంతబోయిన చింతయ్య మురిసెట్టి జనార్ధన్ బండారు పల్లి భాస్కరరావు నల్లమోతు వెంకటేశ్వరరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నానో ఎరువులపై అవగాహన కార్యక్రమం




ఏన్కూర్,(నేటి శుభోదయ): ఏన్కూర్ రైతు వేదికలో గురువారం వ్యవసాయ శాఖ, ఇఫ్కో కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో నానో ఎరువులపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు హాజరై ఏవో మాట్లాడుతూ..నానో ఎరువుల ప్రాముఖ్యతను రైతులకు వివరించినారు.నానో ఎరువుల వినియోగం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరుచుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.అనంతరం ఇఫ్కో సేల్స్ ఆఫీసర్ ఎం.నాగార్జున్ మాట్లాడుతూ.... నానో యూరియా ప్లస్, నానో డీఏపీ వినియోగం ద్వారా సంప్రదాయ ఎరువులపై ఆధారపడే అవసరాన్ని తగ్గించుకొని,దిగుబడి పెంపుతో పాటు భూసారం పరిరక్షించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇఫ్కో డెవలప్మెంట్ ఆఫీసర్ వై. మహేందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు బాలకృష్ణ, శ్రీకాంత్, లహరి, నవ్య, భవ్య, డీలర్లు స్థానిక రైతులు , తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం సెకూరు గ్రామం





(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ /ప్రకాశం): సెకూరు దుర్గ భవాని ఆడపడుచుల ఆధ్వర్యంలో రెండవ సంవత్సర ఆషాడ



బోనాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. దుర్గ భవాని ఆడపడుచుల ఆధ్వర్యంలో రెండవ సంవత్సర ఆషాడ బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతలు మార్లమ్మ మరియు హులిగమ్మ బోనాలు సమర్పణ అత్యంత వైభవంగా చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు యడాలి. యశోద, క్రోసూరు శాంతి, బెల్లంకొండ. త్రివేణి, కాటూరి. లక్ష్మి తిరుపతమ్మ, వాకా. జయశ్రీ, కుమారి,

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుండెపోటుతో కన్నుమూత



వైరా, (నేటి శుభోదయ): వైరా కు చెందిన మాజీ శాసనసభ్యులు బండారు ప్రసాద్ రావు తమ్ముడు బండారు శరాబంది రాజు బుధవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. రాజు వడ్డెర జాతిని ఎస్టీ సాధన కోసం 1983 నుండి పని చేశారు. ఏరుకలా, యానాది, లంబాడి ,వడ్డేర ను డీనోటిఫైగా గుర్తించిన ప్రభుత్వం, తరువాత కాలంలో లంబాడీ వారినే మాత్రమే ఆర్డినెన్స్ తో ఎస్ టి గా ప్రభుత్వం వడ్డెర లను బీసీ - ఏ గా గుర్తించింది. 1978 లో కాంగ్రేసు ప్రభుత్వం బండారు ప్రసాదరావు వారి అన్న గెలుపులో ప్రముఖ పాత్ర వహించారు. తరువాత కాంగ్రెస్ నుంచి మధిర ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్ నుండి పోటీగా తమ్ముడికి టికెట్ ఇప్పించారు. ఓటమి తరువాత నామినేటెడ్ పోస్ట్ హస్తకళల చైర్మన్ పదవి ఇప్పించగలిగారు, కీ ? శే రాజశేఖరరెడ్డి ను ఒప్పించి కులం ను ఏకతాటి పై నడిపించి 25 ముంది కాంగ్రెస్ ఎంపీలతో 1999 లో వడ్డెరలను ఎస్టిలో లో కలపాలని సుముఖత తో ఉన్నట్టు లెటర్ వ్రాయించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా అప్పటి నాయకుడు పర్వతనేని ఉపేంద్ర సహకారంతో ప్రధాని పీవి నరసింహారావు అపాయింట్మెంట్ తీసుకోవడంలో వారికి వివరించడంలో సఫలీకృతం అయ్యారు. కాంగ్రేసు ప్రభుత్వం 2023 లో అధికారం రావటానికి కృషిచేశారు. వారి చిరకాల కోరిక కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావాలని భట్టి విక్రమార్క చిన్న నాటి నుండి అన్నగా తోడుగా ఉన్న వ్యక్తిత్వం మల్లు తో సన్నిహిత సంబంధాలు, కోనిజేటి రోశయ్య అనుచరుడు గా గుర్తింపు, అటు ఆంధ్ర లో చంద్రబాబుతో సన్నిహిత సంబంధాలు కోనసాగిస్తు కులాన్ని ఏకతాటి నడపగలిగారు. ం- శోకసంద్రంలో కుల సభ్యులు అభిమానులు శోకసంద్రంలో కుటుంబ సభ్యులు బండారు అనీల్ సాయిరాజ్, నరేష్ కుమార్, శివనాగు. రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘం సంఘాల నాయకులు ఘన నివాళులర్పించారు.

## మందిరంలో అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించిన

### ఐదో వార్డ్ మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత





వైరా,(నేటి శుభోదయ): వైరా శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి పురస్కరించుకొని మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి నిర్వహించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహిళ కౌంటర్లో అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఐదవ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత ప్రారంభించారు. అన్న ప్రసాద కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. మహిళా భక్తులు సాయిబాబా ఉత్సవ విగ్రహానికి ఉదయం 6 గంటల నుండి పాలాభిషేకం నిర్వహించారు. మందిరంలో కమిటీ సభ్యులు నిర్వహించిన లడ్డు వేలం పాటలో మిట్టపెల్లి శ్రీమన్నారాయణ పద్మావతి దంపతులు పాల్గొని 5216 రూపాయలకు అందుకున్నారు. అనంతరం శ్రీమన్నారాయణ దంపతులను తహసిల్దార్ వి శ్రీనివాసరావును కమిటీ నిర్వాహకులు మాల దీక్ష స్వాములు వారిని ఘనంగా సన్మానించారు.



ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 30వ తారీకు ఆషాడ శుద్ధ పంచమి పదో తారీకు గురువారం ఆషాడశుద్ధ పౌర్ణమి వరకు బాబా వారికి ఆవు పెరుగు ఆవు నెయ్యి తేనె పంచదార కొబ్బరి నీళ్లు పండ్ల రసాలతో పసుపు కుంకుమ సుగంధ ద్రవ్యములతో బాబా వారికి అభిషేకం నిర్వహించామని తెలిపారు. గురు పౌర్ణమి నాడు మహా అన్నప్రసాద కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి బాబా వారి కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు. శుక్రవారం రోజున స్వామివారికి 108 కలశాలతో విగ్రహ నయన ము అభిషేకం ఉంటాయని తెలిపారు. అనంతరం 11 రోజులు మాలాధారణ ధరించిన భక్తులు దీక్ష విసర్జన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి విరిగా విరాళాలు సహాయ సహకారాలు అందించిన భక్తులకు ఆ స్వామివారి కృపకు పాత్రులు అయ్యారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మందిర కమిటీ కోశాధికారి లగడపాటి బోస్, మందిర కమిటీ సభ్యులు మాది నేని దుర్గాప్రసాద్, తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి, మిద్దె సుబ్బారావు, నల్లమోతు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# హామీలు నెరవేర్చి స్థానిక ఎన్నికల్లో పోటీకి రండి

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు.

ఏన్కూర్,(నేటి శుభోదయ): కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల, హామీలను అమలు చేసి, స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు డిమాండ్ చేశారు. గురువారం ఏన్కూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయి మళ్లీ కేసీఆర్ నాయకత్వం కావాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ కి లేదని ఆయన అన్నారు.ఎన్నికల సమయంలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500, రాజీవ్ యువవికాసం పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల యువతి, యువకులకు ఉపాధి కల్పనకు సబ్సిడీ రుణాలు అందిస్తామన్నారు. రాజీవ్ యువవికాసం పేరుతో దరఖాస్తులు స్వీకరించి యువతలో ఆశచూపి మధ్యలోనే నిలిపివేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రమైందని, ప్రభుత్వం ఉపాధి అవకాశాలు యువతకు కల్పిస్తుంది అనుకుంటే అవి నీటి మూటలే అయ్యాయని ఆరోపించారు. రూ.2 వేల వృద్ధాప్య పెన్షన్ ను రూ.4 వేలు చేస్తామన్నారు, వికలాంగులకు రూ.6 వేలు పెన్షన్ ఇస్తామన్న హామీలు అలాగే మిగిలిపోయాయని, ప్రభుత్వం ఏర్పడి దాదాపు 19 నెలల కావొస్తున్న ఇచ్చిన హామీలు హామీలుగానే ఉండి పోయాయని, రైతు బంధు రెండు పంటలకు ఎగనామం పెట్టారని, రైతు రుణమాఫీ 60శాతం కూడాఅమలు కాలేదని , రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా రూ.10 లక్షలకు పెంచుతామని ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారం చేపట్టిందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి సొంత భూమి కలిగిన అర్హులైన లబ్దిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలని, వారికున్న స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూములను అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలన్ని అభివృద్ధి జరిగి సస్యశ్యామలంగా ఉన్నాయన్నారు. రైతులు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించారన్నారు. రాబోయే అన్ని ఎన్నికల్లో ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా కోర్టులోనే ఓటుతోబుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ చాంద్ పాషా, భూక్యా ధర్మ నాయక్, షేక్ బాజీ, భూక్యా వినోద్, షేక్, నాగులమీరా, షేక్ యాకూబ్ పాషా, రచబండి వీరభద్రం, షేక్ జాను, శివకృష్ణ, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# పదివేల రూ" పెట్టి కొంటే పది రోజులు కూడా పని చేయవా..?

- భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో నాసిరకపు సైకిలను అమ్ముతున్న రమాదేవి సైకిల్ షాప్.
- ఏజెన్సీ ప్రాంతపు ప్రజలను ఎల్లవేళలా మోసం చేస్తున్నటువంటి యాజమాన్యం.
- జిల్లా క్వాలిటీ తనిఖీ అధికారులు ఉన్నారా లేరా
- కంప్యూటర్ బిల్లులు ఇవ్వకుండా ప్రింటింగ్ పేపర్ బిల్లుల పై వస్తువులు విక్రయిస్తున్న రమాదేవి సైకిల్ షాప్.
- జిల్లా, సేల్స్ టాక్స్ అధికారులు ఉన్నారా లేరా
- జి ఎస్ టి బిల్లులు ఇస్తే ప్రభుత్వానికి టాక్స్ కట్టాల్సి వస్తుందని జి ఎస్ టి బిల్లు లేకుండా వస్తువులు విక్రయిన.
- జి ఎస్ టి బిల్లు చూపెట్టకుండా ప్రింటింగ్ బిల్లులతో కోట్లల్లో ఆదాయం వెనకేసుకుంటున్న వంటి రమాదేవి సైకిల్ షాప్.
- రాష్ట్ర ప్రభుత్వానికి సేల్స్ టాక్స్ ఆదాయం కు కుచ్చుటోపి పెడుతున్నటువంటి రమాదేవి సైకిల్ షాప్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 10, (నేటి శుభోదయ): భద్రాచల పట్టణంలో బస్టాండ్ కాంప్లెక్స్ లో ఎన్నో సంవత్సరాల నుంచి సైకిల్ వ్యాపారం చేస్తూ గిరిజన ప్రజలను మోసం చేస్తు గిరిజన ప్రజల రక్తాన్ని పీల్చుకుంటూ కోట్లకు పడగెత్తిన రమాదేవి సైకిల్ షాప్ యాజమాన్యం. 26 జూన్ 2025 తేదీన భద్రాచలం పట్టణాని కి చెందినటువంటి పాయం కృష్ణ కుమారి అను గిరిజన మహిళ తిని తినక తండ్రి లేని తన మనవడినీ సంతోష పరచడానికి సైకిల్ కొనడానికి డబ్బులు దాచిపెట్టుకొని, పుట్టినరోజు సందర్భంగా తన మనవడికి సైకిల్ కొనడానికి తాను తన కూతురు మనవడు వెళ్లారు. రమాదేవి సైకిల్ షాప్ నందు ఉన్నటువంటి యజమానిరాలు అభం శుభం తెలియని చిన్న పిల్లవాడికి తన దగ్గర ఉన్నటువంటి నాసిరకపు సైకిలను ఇదే కంపెనీ సైకిల్ పిల్లలంతా ఇదే సైకిల్ కొంటున్నారు నువ్వు కూడా కొనుక్కో అంటూ పిల్లగాడని మోసపూరితమైన మాటలు చెప్పి తాను తను దగ్గర ఉన్నటువంటి నాసిరకకు సైకిలను అక్షరాల 10 వేలు రూపాయలు కి సైకిల్ అమ్మడం జరిగినది. సైకిల్ కొనుక్కుని సంతోషంగా ఇంటికి తిరిగి వచ్చిన పిల్లాడి కి ఆ సంతోషం ఎన్నో గంటలు మిగల్లేదు తెచ్చిన మూడు రోజులకే సైకిలు పాడైపోవడం జరిగినది. దానిని రమాదేవి




సైకిల్ షాప్ యాజమాన్యానికి ఫోన్ చేసి అడగగా ఆ సైకిల్ రిపేర్ చేసే టెక్నీషియన్ లేరు. వారం రోజుల తర్వాత తీసుకురండి చేసి పెట్టే బాధ్యత నాది అని హామీ ఇవ్వడం జరిగినది. వారం రోజుల తర్వాత తీసుకెళ్తే ఈ వస్తువు పనిచేయదు పాడైపోయింది కొత్త వస్తు వేయాలంటే 2,500 రూపాయలు అవుతది. సైకిళ్ళకి ఎటువంటి వారంటీలు ఉండవు అని డబ్బులు ఇస్తేనే సైకిల్ బాగు చేస్తానని పిల్లవాడి మామయ్యతో రమాదేవి సైకిల్ షాప్ యజమాని దురుసుగా చిరాగ్గా సమాధానం చెప్పడం జరిగింది.. తన మామయ్య సైకిల్ షాప్ యజమానిని పాడైపోయిన వస్తువు తీసేసి మాములు సైకిల్ లాగా చేయండి అని బతిమిలాడాడు. యజమాని డబ్బులకి కక్కుర్తి పడి సరే దీనిని 500 రూపాయలు ఇవ్వు మాములు సైకిల్ లాగా చేసి ఇస్తాను అని మరలా హామీ ఇచ్చాడు. ఇచ్చి రెండు రోజుల తర్వాత ఫోన్ చేసి సైకిలు బాగు చేయడం జరిగినది వచ్చి తీసుకెళ్ళు అని పిల్లవాడి మామయ్యకి ఫోన్ చేసి రమాదేవి సైకిల్ షాప్ యజమాని తెలపడం జరిగినది. తన మామయ్య సైకిల్ షాప్ వద్దకు వెళ్లి తను ఒప్పుకున్నటువంటి 500 రూపాయలు యజమానికి ఫోన్ పే ద్వారా చెల్లించడం జరిగినది. డబ్బులు కట్టి సైకిల్ తీసుకెళ్లిన పది నిమిషాలకే మరల ఇంకొక వస్తువు పాడైపోవడం జరిగినది. వెంటనే సైకిల్ షాప్ వద్దకు సైకిల్ తీసుకొని పాడైపోయిన వస్తువుని యజమాని కి చూపెట్టగా ఈ వస్తువు పాలైపోయింది మరల 15 వందల రూపాయలు ఇవ్వు బాగు చేసి పెడతాను అని యజమాని వాళ్ళ మామయ్యతో అన్నారు. ఇదేంటి ఇప్పుడే బాగు చేసావు 500 రూపాయలు తీసుకున్నావు మళ్ళీ ఇంకొక వస్తువు పాడైపోయింది ఇట్లాంటి నాసిరక్క వస్తువులు ఎందుకు అమ్ముతున్నావు అని ప్రశ్నించగా నేను అమ్మే వస్తువుకి ఎటువంటి వారంటీలు గ్యారెంటీలు ఉండవు, నన్ను ఏ అధికారి అయినా ఏమి చేయలేదు. మాకు సంబంధించిన అధికారులకు మేము భారీగా ముడుపులు చెల్లిస్తున్నాము మీ దిక్కున చోట చెప్పుకో అంటూ పిల్లవాడిని, వాళ్ల మావయ్యకి సమాధానం చెప్పడం జరిగినది. గిరిజన ఏజెన్సీ లాంటి. ప్రాంతంలో నాసిరకపు సైకిల్ తయారీ రమాదేవి సైకిల్ షాపు పై స్టేట్ అండ్ డిస్టిక్ క్వాలిటీ చెకప్ అధికారులు. ఏజెన్సీ అధికారి అయినటువంటి ఐ టి డి ఎ, పి ఓ, జిల్లా ఎస్పీ , జిల్లా కలెక్టర్ తక్షణమే రమాదేవి సైకిల్ షాప్ ను సీజ్ చేసి యజమానిపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని భద్రాద్రి వాసులు వ్యాపోతున్నారు.

## ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభించిన

### సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి అంబా పరమేశ్వరి టిఫిన్స్ అండ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా స్వయం ఉపాధితో ఆర్థికంగా బలపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి అవినాష్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ చిట్టి రెడ్డి నరసింహారెడ్డి,మాజీ ఎంపిటిసి నాగిళ్ల యాదయ్య, బాలరాజ్ గౌడ్. చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి, లాలమెని చంద్రయ్య , డాక్టర్ వెంకటేష్ ,పోగుల నర్సింలు ,చిట్టి రెడ్డి రామ్ రెడ్డి, పోగుల నరేష్ ,కల్వకోలు నిరంజన్ ,తిరుపతి, ఖజాహలి, మల్లేష్, చెన్నయ్య, తిరుపతి రెడ్డి,కందెన చందు,ఉదయ్ కుమార్,నిర్వహకులుకల్వకొలు నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో గురువులకు ఘన సత్కారం

### గురువు తత్వం మన సంస్కృతిలో పునితమైనది

### బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



ఖమ్మం,(నేటి శుభోదయ): శ్రీ గురు పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం ఖమ్మం జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు వేడుకలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఖమ్మం బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. వేదికపై ప్రముఖ గురువులు, ఉపాధ్యాయులు, వేద పండితులు, సాంప్రదాయ కళల మాస్టర్లకు ఘన సన్మానం నిర్వహించారు. ముఖ్యంగా తేజశ్రీ, కొదండ రామాచార్యులు, తాంధ్ర రాంప్రసాద్ గురుస్వామి, ఆరుట్ల శ్రీనివాసాచార్యులు, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి లను ప్రత్యేకంగా గౌరవించారు. వారందరికీ శాలువాలు కప్పి, మొమెంటోలు అందించి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ గురువు తత్వం మన సంస్కృతిలో పునితమైనది. గురువు బోధనలే విద్యార్థుల భవితకు బలం. గురువును 'పరబ్రహ్మ'గా భావించే దేశం మనది. ప్రతి విద్యార్థి తమ గురువును గౌరవిస్తూ, వారి ఆశయాన్ని నమ్మి ఎదగాలి. ప్రభుత్వాలు, ప్రైవేట్ విద్యాసంస్థలు గురువులకు కనీస గౌరవాన్ని కల్పిస్తూ, వేతనాలు సమయానికి చెల్లించాలి," అని పిలుపునిచ్చారు.ఇలాంటి వేడుకల ద్వారా గురుత్వాన్ని గుర్తించి, విద్య, సంస్కృతి పరిరక్షణకు బీజం





వేయడం ప్రస్తుత సమాజానికి అవసరం అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ఇచ్చిందని వారు అభిప్రాయపడ్డారు.ఈ వేడుకల్లో ఖమ్మం జిల్లా గురు పౌర్ణమి కన్వీనర్ మేకల నాగేందర్, గెంటేల విద్యాసాగర్ బీజేపీ ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, సుదర్శన్ మిశ్రా ,మందడపు సుబ్బారావు, తడుపునూరి రవీందర్ , మందా సరస్వతి, అత్తి విజయ రెడ్డి , నెల్లూరు బెనర్జీ, పొట్టి మూర్తి జనార్దన్, రజినీ రెడ్డి, శ్రీరామనేని మనీ, ఈశ్వరప్రగడ రాము, పాలెపు రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన బాధితులకు పరామర్శలు

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని, జూలై-10 (నేటి శుభోదయ): మంథని నియోజకవర్గం ముత్తారం మండలం



లోని కేశనపల్లి గ్రామానికి చెందినవారు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాధితులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముత్తారం మండలం మైదంబండ ప్రధాన రహదారిపై ప్రైవేట్ స్కూల్ బస్సు కూలీలతో వెళుతున్న ఆటోను ఢీ కొట్టిన ప్రమాదంలో పలువురు కూలీలు గాయపడ్డారు. ఈప్రమాదంలో గాయపడి కరీంనగర్ సిటీ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న సగర్ల కీర్తనను, మెడికేర్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న కొండవెన మానస, సిద్ధి ఉమాదేవి, చొప్పటి రాధ , కలవేన కోమలను పరామర్శించి ,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదబాదితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి , మాజీ సర్పంచ్ నూనె కుమార్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## చదువుతో తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలి




పులిచెర్ల, జూలై 10,(నేటి శుభోదయ) :మండలంలోని కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పేరెంట్స్ అసోసియేషన్ చైర్మన్ అస్రూఫ్ అధ్యక్షతన మెగా టీచర్ పేరెంట్ మీటింగ్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన చల్లా రామచంద్రారెడ్డి కి ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థులు తల్లులకు పాదాభివందనం చేశారు. పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా పండుగ వాతావరణం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, జయసింహ, ఎంపీడీవో రాజశేఖర్ బాబు, ఎంఈఓ లు సిద్ధరామయ్య, పోకల తాతయ్య,సింగల్ విండో అధ్యక్షులు లెక్కల ధనంజయ నాయుడు,సి అర్ పి మునీర్ అహ్మద్ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యను మించిన సంపద లేదు



పులిచెర్ల, జూలై 10,(నేటి శుభోదయ) : చిత్తూరు జిల్లా రొంపిచర్ల, బొమ్మయ్య గారి పల్లి మోడల్ పాఠశాలలో గురువారం జరిగిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ విద్యను మించిన సంపద లేదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ బోధన మౌలిక వసతులు ఉన్నాయని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ బిడ్డలను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించాలన్నారు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కు విచ్చేసిన కలెక్టర్ సుమిత్ కుమార్ ఎస్పీ మణికంఠ చందోలు కు పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యాల రమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్తాత్రేయ ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు





మంథని/కాటారం,జూలై-10 (నేటిశుభోదయ): గురు పౌర్ణమి సందర్భంగా కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయంలో దత్తాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు పాల్గొని స్వామి వారికి అభిషేకం, సహస్ర నామ అర్చన, మంగళ హారతి,మంత్ర పుష్పం,తీర్థ ప్రసాద వితరణ, నిర్వహించారు, రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు శ్రీనుబాబు తెలిపారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు.శ్రీపాద వల్లభుడైన దత్తాత్రేయ స్వామి వారి ఆలయ క్షేత్రంలో ప్రత్యేక భజనలతోపాటు అన్నదానం నిర్వహించారు.

## శ్రీ శ్రీ శ్రీ ఉమా కాశీనాధుని ఆలయంలో

# గురు పౌర్ణమి సందర్భంగా పూజా



మణికొండ ప్రతినిధి.(జులై10నేటి శుభోదయ) : మణికొండ మున్సిపాలిటీలోని భాగ్యలక్ష్మి కాలనీలో శ్రీ శ్రీ శ్రీ ఉమా కాశీనాధుని ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి భాగ్యలక్ష్మి కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి బి రవి కాంత్ రెడ్డి మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి కాశీనాథ్ దేవరాజ్ నాయుడు రామారావు శివరాం రెడ్డి ఆనంద్ రావు. మాజీ కౌన్సిలర్ వందన నాగేష్ శైలజ లావణ్య భాగ్యలక్ష్మి కాలనీవాసులు భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది.

## భారత్ వికాస్ పరిషత్ సంపర్క ప్రెసిడెంట్ దాతృత్వంలో

# 600 నోటు పుస్తకములు పంపిణీ






మణికొండ ప్రతినిధి.జులై10(నేటి శుభోదయ): భారత్ వికాస్ పరిషత్ స్థాపన దివాస్ సందర్భంగా... మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో సుమారు 200 మంది పిల్లలకు భారత్ వికాస్ పరిషత్ సంపర్క ప్రెసిడెంట్ దాతృత్వంలో 600 నోటు పుస్తకములు పంపిణీ చేయడం జరిగింది. అంతేకాకుండా భారత్ వికాస్ పరిషత్ జిజియాబాయి బ్రాంచ్ ప్రెసిడెంట్ మ్. పెంటా రెడ్డి, బాల భారతి కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శి హరిహర అజయ్ కుమార్,భాస్కర్, బెజ్జం సతీష్, కమల కుమారి, గురుపూజోత్సవ సందర్భంగా మణికొండ ప్రాంతం మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ కే. నరేందర్ రెడ్డి, బిజెపి మణికొండ ప్రెసిడెంట్ రవి కాంత్ రెడ్డి, ఎక్స్ 9 వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి,ఆనంద్ రావు, ఎక్స్ కోఆప్షన్ మెంబర్ సిద్ధప్ప, శివరామిరెడ్డి, మహిళా మండలి సభ్యులు మంజుల,శిరీష, హేమ, ఆ పాఠశాల సిబ్బంది పిల్లలు పాల్గొనడం జరిగింది. వారు ఆ పాఠశాల ఇంచార్జ్ టీచరు గారిని రఘు సతీష్ కుమార్ ని సన్మానించడం జరిగింది.శ్రీ రఘు సతీష్ కుమార్ భారత్ వికాస్ చీప్ పాటర్న్ రాజశేఖర్, కే,నరేందర్ రెడ్డి భావి భారత పిల్లలను ఉద్దేశించి గురుపూజోత్సవ ప్రాముఖ్యతను గురించి భారత్ వికాస్ పరిషత్ స్థాపన దినోత్సవ సందర్భంగా గురించి మాట్లాడడం జరిగింది.



## అయ్యప్ప స్వామి మాలాధారణ ధరించిన పెద్దిరెడ్డి





పులిచెర్ల, జూలై 10,(నేటి శుభోదయ) :తిరుపతి కపిల తీర్థంలో గురువారం మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అయ్యప్ప స్వామి మాలాధారణ ధరించారు. ఈ సందర్భంగా ఆలయములో ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వామి భక్తులైన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రతి సంవత్సరం రెండు పర్యాయాలు మాలాధారణ చేయడం ఆనవాయితీ. అనంతరం వేద పండితులు ఆశీర్వదించారు.

# గ్రామీణ వైద్యుల సమస్యలపై

## ప్రతేక కమిటీ ఏర్పాటు చేస్తానని ప్రకటించడం హర్షనీయం



గుడివాడ, జులై 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గ్రామీణ వైద్యుల సమస్యలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామన్న రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రకటించడం హర్షనీయమని బి హెచ్ ఎం పీఏ. ఏపీ (ఫెడరేషన్ ఆఫ్ ఫస్ట్ ఎయిడ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్. ఏపీ ) కృష్ణాజిల్లా నాయకులు. స్థానిక పామర్రు రోడ్డులోని పెద్దకాలువ సెంటర్ వద్దనున్న హాస్పిటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిహెచ్ఎంపిఏ ఏపీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు సాగిరాజు ఉదయభాస్కరరాజు హర్షం వ్యక్తం చేశారు. చట్టబద్ధత కొరకు ఎదురుచూస్తున్న సుమారు 50వేల మంది ఆర్.ఎం.పి, పిఎంపి అనబడే గ్రామీణ వైద్యులకు మంత్రి ప్రకటన ఊరట నిచ్చిందన్నారు. అనుసంధాన కర్తగా వ్యవహరించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ పాలిట్ బ్యూరో సభ్యులు తొండెపు దశరథ జనార్ధన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కూడా రాష్ట్రంలోని ప్రధాన ఫెడరేషన్ల నాయకులను సమావేశపరచాలన్నారు. ఏప్రిల్ 25వ తేదీన ప్రధాన ఫెడరేషన్లతో దశరథ జనార్దన్ చీఫ్ గెస్ట్ గా శ్రీశైలంలో ఏర్పాటు చేసిన సమావేశం ప్రత్యేకతను సంతరించుకుంది అన్నారు. బిహెచ్ఎంపిఏ ఏపీ నాయకులు కరెళ్ల గణపతి కి ధన్యవాదాలు తెలిపారు. సమావేశాలలో ముఖ్య నాయకులందరినీ ఏక తాటి మీదకు తీసుకొచ్చే బాధ్యత జనార్ధన్ మీద ఉందనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారు కోలా వెంకటేశ్వరరావు కార్యదర్శి పోలా సింహాచలం వర్కింగ్ ప్రెసిడెంట్ గుదే నాగ చంద్రశేఖర్, కోశాధికారి మేదూరి రమేష్ బాబు, గుడివాడ ఏరియా కోశాధికారి సిహెచ్ ప్రదీప్ కుమార్, పాలన సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా షిరిడి సాయినాధుని ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





మహేశ్వరం ప్రతినిధి.జులై 10(నేటి శుభోదయ): ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలోని కొంగర గ్రామం మరియు మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో గురు పౌర్ణమి సందర్భంగా షిరిడి సాయినాధుని ఆలయాన్ని సందర్శించిన మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ: "గురువులు మన జీవితాన్ని మార్గనిర్దేశం చేసే మహానుభావులు. వారి ఆశీస్సులతోనే మన ప్రయాణం సార్థకమవుతుంది," అని అన్నారు. తదుపరి, ఆమె అందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి అకాల మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం ప్రతినిధి.జులై10(నేటి శుభోదయ)మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం దిల్వార్ గూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి దురదృష్టవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాలమరణం చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో భాగస్వాములు అయిన సబితా, "చంద్రశేఖర్ రెడ్డి గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. అలాగే ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబానికి ధైర్యం చెప్పారు.

## భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో అరుదైన శస్త్ర చికిత్స...

### నిరుపేద రాలికి భద్రాద్రి జిల్లాలో తొలిసారిగా లాప్రోస్కోపి ఆపరేషన్...

### పేద ప్రజలు, ఉన్నత అధికారుల మన్ననలు పొందుతున్న భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యులు...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, జూలై 10, (నేటి శుభోదయ), భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలోఎక్కడ లేని విధంగా సూపర్డెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ ఆధ్వర్యం లో, వారి పర్యవేక్షణలో డాక్టర్ వెంకట్ బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన పెరుమళ్ళ రమణ అనే మహిళకు గాలి బ్లాడర్ స్టోన్స్ ఆపరేషన్ లాప్రోస్కోపిక్ పద్ధతులు విజయవంతం గా సక్సెస్ చేశారు, ఈ ఆపరేషన్ కోసం పెరుమళ్ళ రవణ కుటుంబ సభ్యులు ఎన్నో రోజులుగా ఎంతో ఇబ్బంది పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిని ఆశ్రయిస్తే సుమారుగా ఆపరేషన్ రెండు లక్షల ఖర్చు అవుతుందని చెప్పగా, వారి ఆర్థిక స్తోమత సరిపోక భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ గారిని సంప్రదించగా వెనువెంటనే స్పందించి ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఉచితంగా భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గురువారం లాప్రోస్కోపిక్ సర్జరీ చేపించారు, వాళ్ళ కుటుంబ సభ్యులు ఎంతో ఆనందంతో ప్రభుత్వ ఏరియా వైద్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు...



## మైలర్ దేవ్ పల్లి డివిజన్ ఆప్కో కాలనిలో కార్పొరేటర్ పర్యటన



రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై10(నేటి శుభోదయ): రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆప్కో కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లను, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించడం జరిగింది. నాణ్యత పాటిస్తూ ఇటువంటి లోపాలు లేకుండా పనులు పూర్తి చేయాలని రానున్న బోనాలు లోపు పనులు పూర్తి చేయాలని అధికారులతో కలిసి పర్యటించడం జరిగింది. అదేవిధంగా రానున్న బోనాలు దృష్టిలో ఉంచుకొని దేవాలయ పరిసరాల్లో అవసరం ఉన్న చోట ప్యాచ్ వర్క్ మరమ్మతు పనులు నిర్వహించాలని అధికారులు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది ఏఇ నరసింహమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, ఎల్వి రెడ్డి, సురేష్, నరేష్ యాదవ్, మన్మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సతీష్, శంకర్, నారాయణ, శాంతమ్మ, పారిజాతం, లక్ష్మి, ఎస్ఎఫ్ఐ జాషువా, తదితరులు పాల్గొనడం జరిగింది.



## అక్బరుద్దీన్ అక్రమంగా నిర్మించినలు హైడ్రాకూల్చివేయాలి

### బండి సంజయ్ డిమాండ్.



నార్సింగి ప్రతినిధి. జులై 10( నేటి శుభోదయ): శాసనసభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ కి సంబంధించిన కళాశాల ను కూల్చబోమని హైడ్రా తేల్చి చెప్పడం విడ్డూరకరంగా ఉందని ఎంపీ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కళాశాల జోలికి వెళ్ళమని, వెళితే అన్యాయం జరుగుతుందని హైడ్రా అధికారి చెప్పాడం విడ్డురమణి అన్నారు. మరి మూసి పరివాహక ప్రాంతంలో కొన్ని వేల మంది పేద ప్రజల ఇండ్లను పడగొట్టినప్పుడు వారి నిస్సహాయ స్థితి చూసి, వారి గుండెకోత చూసి ఈ అధికారికి జాలి కలగలేదా? ఒక పార్టీకి హైడ్రా అధికారి వత్తాసు పలకడం కన్నా మూర?త్వం మరొకటి ఉంటుందా ప్రశ్నించారు? ఇది హైడ్రా అధికారి నిర్ణయమా? ప్రభుత్వం యొక్క నిర్ణయమా? కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు.. సీ.ఎం. రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలి అని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రజల పేదలకు న్యాయం పెద్దలకు రాజకీయ నేతలకు మరో న్యాయమా అంటూ ఆయన విమర్శలు గుప్పించారు. తక్షణమే ఐ డ్రా బఫర్ జోన్ లో నిర్మించిన ఓవైసీ కళాశాలను కూల్చివేయాలని లేని పక్షంలో అంతవరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన నేతలతో కలిసి నార్సింగ్లో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు చిక్కరి బిక్షపతి యాదవ్ ఇతర నేతలు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి -సైదులు

### ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి -నేషనల్ కమిటీ మెంబర్ బి. దేవేందర్



గండిపేట్ ప్రతినిధి.జులై10(నేటి శుభోదయ): జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టి డబ్ల్యూ జె ఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం . సైదులు అన్నారు. గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టి డబ్ల్యు జే ఎఫ్ ) రాజేంద్రనగర్ నియోజకవర్గ స్థాయి సమావేశం గండిపేట మండల పరిధిలోని ఖానాపూర్ లో నియోజకవర్గ అధ్యక్షులు ఏ. గోపాల్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో నేషనల్ కమిటీ సభ్యులు బి. దేవేందర్ పాల్గొన్నారు. యూనియన్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఇ.బుచ్చన్న కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని తెలిపారు. గత ఎన్నికల్లో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఆ పార్టీ ఇప్పటివరకు ఏ ఒక్క హామీ నెరవేరలేదన్నారు.. సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడుతున్న మీడియా రంగాన్ని పట్టించుకోకపోవడం వల్ల అందులో పని చేస్తున్న జర్నలిస్టుల జీవితాలు ఆగమవుతున్నాయని తెలిపారు. వార్తలు రాసే క్రమంలో జర్నలిస్టులపై అనేకమైన దాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఇండ్ల స్థలాలు, కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. ఉద్యోగ భద్రత, గౌరవ వేతనం, పెన్షన్ హెల్త్ కార్డులు, పిల్లలకు ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ ఇవ్వాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో యూనియన్లకతీతంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. నేషనల్ కమిటీ మెంబర్ దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు పెంచాలని సూచించారు. తమ హక్కుల సాధన కోసం ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. అధ్యక్ష కార్యదర్శులు ఏ. గోపాల్ ఇ. బుచ్చన్న మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం జర్నలిస్టుల సమస్యల కోసం ప్రతిపాదించిన పలు తీర్మానాలను కచ్చితంగా అమలు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మంచర్ల రవీందర్, కే. సుదర్శన్ గౌడ్, ఎం. శ్రీనివాస్, సలహాదారు కే. యాదయ్య, ఉపాధ్యక్షులు ,ఇ. ప్రభాకర్ , పీ.మాధవాచారి, సహాయ కార్యదర్శులు పి. యాదగిరి, ఎం. శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి ఆర్. జ్ఞానేశ్వర్, ఎం . విజయ్, ఎం. కిట్టు ప్రసాద్, సుధీర్ కుమార్, అనిల్ కుమార్, జీ. శ్రీనివాస్ జీ తదితరులు పాల్గొన్నారు.



## త్రాగు నీటిని సరఫరా చేస్తామనడం ఎంత వరకు సబబో అధికారులు తెలియ పరచాలని బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ నాయకులు



మణికొండ ప్రతినిధి.జులై10(నేటి శుభోదయ): ఉస్మాన్ సాగర్ నుండి రోజుకు 26 మిలియన్ గ్యాలన్ల నీటిని ఓపెన్ కండ్యూట్ గ్రావిటీ ద్వారా కోకాపేట, నార్సింగ్గి, పుప్పాలగూడ, మణికొండ, షేక్‌పేట మరియు హకీంపేట మీదుగా ఆసిఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్ వరకు సరఫరా జరుగుతున్నది. ఇట్టి కండ్యూట్ లీకజీలతో కూడుకున్న విషయం పలుమార్లు తెలియ పరిచి నప్పటికీ కూత వేటు దూరంలో ఉన్న స్థానిక జలమండలి అధికారులు, ఆ పై ఉన్నత అధికారులు స్పందించ కుండా నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండడం వారి ప్రత్యేకతగా ప్రజలు భావిస్తున్నారు, చట్టరీత్యా ప్రజల అన్ని అవసరాలకు నీటిని సరఫరా చేయడం విధిగా ఉన్నను కేవలం త్రాగు నీటిని సరఫరా చేస్తామనడం ఎంత వరకు సబబో అధికారులు తెలియ పరచాలని బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ నాయకులు డిమాండ్ చేస్తూ, ప్రజలకు త్రాగునీటి సరఫరాకు సరిపడ నీరు లేదని చెబుతూ, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తు వ్యాపార ధోరణితో అధికారులు వ్యవహరిన్నారని, ఇట్టి వ్యవహారం గురించి సవివరముగా తెలియ పరచ వలసిన అవసరం అధికారులకు ఉన్నదని స్థానికులు వాపోయారు. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రజల అవసరార్థం చర్యలు గైకొనలని స్థానిక నాయకులు అందె లక్ష్మణ్ రావు, రాజేంద్ర ప్రసాద్, రూపా రెడ్డి, సంగం శ్రీకాంత్, యాలల కిరణ్, సుమ నళిని, ముత్తంగి లక్ష్మయ్య, నర్సింగరావు, మంజుల, అనూష, రాజు, బాలాజీ తది తరులు డిమాండ్ చేస్తున్నారు.



## శిష్యుని జీవితాన్ని తీర్చిదిద్దే శిల్పి..గురువు - శ్రీరాములు అందెల





మహేశ్వరం ప్రతినిధి.జులై10(నేటి శుభోదయ): మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ గ్రామంలోని శ్రీ నల్లపోచమ్మ తల్లి దేవాలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురు పూర్ణిమ సందర్భంగా ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు శ్రీ నల్లపోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ప్రసిద్ధ గురువర్యులు శ్రీ శ్రీ శ్రీ కోమందూరి శేషాచార్యులులి కి శ్రీరాములు పాదపూజ చేసి ఘనంగా సత్కరించి గురువర్యుల ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గురువర్యుల సేవలు, ఆధ్యాత్మిక మార్గదర్శనం మన ప్రాంత ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సంస్కృతి పరంగా గురుపూర్ణిమకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరు తమ గురువులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్, పసునూరి బిక్షపతి చారి, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి గాజుల మధు, మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, చెవ్వ శ్రవణ్ కుమార్, భీమ్ రాజ్, నీలా రవి నాయక్, ఇంద్రవత్ రవి నాయక్, అమర్నాథ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సూల ప్రభాకర్, ధ్యాసాన్ని తిరుపతి రెడ్డి, తుమ్మల రమేష్, విక్కీ సాగర్, అంజిరెడ్డి, మురళి చారి, కృష్ణారెడ్డి, పాండురంగా రెడ్డి, శ్యామ్ సుందర్ రావు, వేణుగోపాల్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు హైందవి రెడ్డి, బీజేవైఎం నాయకులు రవీందర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, నిఖిల్ సింగ్, మనీష్ ముదిరాజ్ జెడి పవన్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## బండ్లగూడ పురపాలక సంస్థ లో "ఒక మార్పు అభివృద్ధికి మలుపు" కార్యక్రమం




బండ్లగూడ ప్రతినిధి.జులై10(నేటి శుభోదయ): ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అవతరించి పది సంవత్సరాలు అయిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా 100 రోజుల ప్రణాళికలో భాగంగా గండిపేట మండలం పరిధిలోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కమిషనర్ బి శరత్ చంద్ర నేతృత్వంలో 100 రోజుల ప్రణాళిక "ఒక మార్పు అభివృద్ధికి మలుపు" కార్యక్రమంలో కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశముల మేరకు 100 రోజుల ప్రణాళిక "ఒక మార్పు అభివృద్ధికి మలుపు" కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం 6.30 నిమిషాలకు బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలో 6వ డివిజన్ లోని మధుపార్కు అపార్ట్మెంట్స్ లో తడి చెత్త పొడి చెత్త, హానికారక చెత్త పై కాలనీ ప్రజలకు లికమీషనర్,బి. శరత్ చంద్ర అవగాహన కల్పించారు,అలాగే 5వ డివిజన్ లోని కపిల నగర్ కాలనీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ. యాదయ్య, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి, రాజ్ కుమార్, %×/ౚ% ఎస్.ఐ జి. వెంకట్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్ జహంగీర్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బోనాల పండుగకు దేవాలయాల వద్ద కనీస మౌలిక వసతులు కల్పించాలని కమిషనర్కు వినతి పత్రం అందజేత



రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై10(నేటి శుభోదయ): మైలార్ దేవ్ పల్లి డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ ఆధ్వర్యంలో జి.హెచ్.ఎం.సి రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డా"రవికుమార్ కలిసి మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వివిధ మస్తీ లలో బోనాల పండగ సందర్భంగా డివిజన్ లోని వివిధ బస్తీలల్లో ఉన్న గుంతల రోడ్లకోసం ప్యాచ్ వర్క్ చేయాల్సిందిగా,అలాగే ప్రతీ బస్తీలల్లో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేసి అదేవిధంగా ప్రతీ దేవాలయాల దగ్గర డేలైట్లు ఏర్పాటు చేసి బస్తీలోపల వీధి లైట్స్ రిపేర్ చేయాల్సిందిగా కోరడం జరిగింది,అలాగే నర్సాబాయ్ కుంటను డివిజన్ లోనే అతి సుందరంగా ఒక మంచి పార్క్ అలాగే ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేసి మంచి పూల మొక్కలతో కూడిన గ్రీనరీని ఏర్పాటు చేసి విద్యార్థి యువతీ యువకులకు ఒక మంచి వాతావరనం కలిపించాలి అని కోరడం జరిగింది,మరి ముక్యంగా సాయిబాబానగర్ ఇందిరాగాంధీ విగ్రహం నుండి శివరాంపల్లి రైల్వే గేట్ వరకు ఉన్న 100 ఫీట్ల రోడ్డును 30 ఫీట్లకు కుదించి రోడ్లను ఆక్రమించి ఉన్న వాణిజ్య వ్యవస్థలను తొలగించి దారిని పునరుద్దరించాలి అని కోరడం జరిగింది. దానికి ఉప కమిషనర్ సానుకూలంగా స్పందించారు కమిషనర్ ను కలిసి వారిలో యూత్ అధ్యక్షులు అక్కేం రాఘవేందర్ యాదవ్ ,బుదేవి,ఎడ్లకాడి సూర్యం,కొంపల్లి జగదీష్,సురేష్ ముదిరాజ్,సునీల్, శంకర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## రాజకీయ గురువుకు గురుపౌర్ణమి సందర్భంగా సన్మానం



రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై10(నేటి శుభోదయ): అత్తాపూర్ డివిజన్ లో ఎందరో కార్యకర్తలను భారతీయ జనతా పార్టీలో చేర్చి నాయకులుగా తీర్చిదిద్దిన రాజకీయ గురువైన నారగూడెం మల్లారెడ్డి ని గురుపౌర్ణమి సందర్భంగా అత్తాపూర్ డివిజన్ నాయకులు సన్మానించారు. వేలాది మంది యువతకు ఆదర్శప్రాయులైన నరగూడెం మల్లారెడ్డి చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో బీజేపీ జండా ఎగరేసి ఢంకా మోగించారని వారి చొరవతో బీజేపీలో చేరి దేశభక్తితో ధర్మ నిబద్ధతతో పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ అంచలంచెలుగా ఎదిగిన కార్యకర్తల్లో మేము ఉండడం ఆనందకరమని అత్తాపూర్ డివిజన్ పూర్వ అధ్యక్షుడు సాబాద విజయ్ కుమార్ అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో కుక్కునూరి కిరణ్ చారి, సోల్కర్ రెడ్డి, శ్రీశైలం, రవీందర్ రెడ్డి, కాకులారం కృష్ణ,రాజు పైల్వాన్, సాయి యాదవ్, వెంకటేష్, విజయ్ రావుత్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు మెగా డ్రైవ్

## పట్టు పరిశ్రమ శాఖ మరియు టీజీ ఆయిల్ ఫెడ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారు






దమ్మపేట ప్రతి నిది **(నేటి శుభోదయ):** దమ్మపేట మండల పరిధిలో గల దురదపాడు మరియు లింగాలపల్లి గ్రామములో కోర్సా వెంకటేశ్వర రావు 10.00,పొట్ట చుక్కమ్మ 6.00 ఎకరాల్లో ఆయిల్ పామ్ క్షేత్రంలో మెగా ఆయిల్ పామ్ డ్రైవ్ ను టి.జి ఆయిల్ ఫెడ్ ప్రభుత్వ రంగ సంస్థ, వారి ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. మేగా ప్లాంటేషన్ లో బాగం గా గురువారం దమ్మపేట మండలం లో 147 ఎకరాల్లో 63 రైతులు మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధికారులు డీ.ఓ రాధాకృష్ణ గ ఫీల్డ్ ఆఫీసర్లు సతీష్, అప్పారావు ,యర్షద్ అలాగే రైతులు,సోయం ప్రసాద్ ,మడకం రాజేష్ ,ఎర్రా వసంత రావు ,తుమ్మల శేషబాబు , కాసాని ప్రసాద్ , కాసాని మంగేశ్వరావు ,బుక్క గంగాధర్ ఇంకా ఆ గ్రామంలో చాలా మంది రైతులు పాల్గొన్నారు.అనంతరం ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, లాభాలు, ప్రభుత్వ రాయితీలు మొదలైన అంశములు రైతులకు వివరించడం జరిగింది. ఆయిల్ పామ్ తోటలు ఒకసారి వేసుకుంటే 4వ సంవత్సరము నుండి గెలలు దిగుబడి మరియు ఆదాయం మొదలవై 35 సంవత్సరాల వరకు దిగుబడి మరియు ఆదాయం పొందవచ్చును. ఆయిల్ పామ్ తోటలో 3 సంవత్సరాల వరకు అంతర పంటల సాగుతో లాభం పొందవచ్చును. 4 సంవత్సరాల వరకు పంట యాజమాన్యం, నిర్వహణ మరియు అంతర పంటల సాగు గాను ఎకరానికి రూ. 4200/-ల చొప్పున ప్రభుత్వం రాయితీ అందజేయబడును. ఈ ఆయిల్ పామ్ పంటకు కోతులు, మరియు దొంగలు బెడద, దళారీ వ్యవస్థ లేదు, రైతు పండించిన గెలలు కు ఖచ్చితమైన మార్కెటింగ్ వ్యవస్థ సదుపాయం కలదు ఉండదు. రైతుకు రూ.1,00,000/- నుండి రూ.1,50,000/- వరకు ఎకరానికి స్థిరమైన ఆదాయం వచ్చును. మొక్క జొన్న పంట ఆశించే కత్తెర పురుగు మరియు పత్తి పంట ఆశించే గులాబీ రంగు పురుగుల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కావున మొక్క జొన్న మరియు పత్తి చేపట్టే అందరూ ఆయిల్ పామ్ సాగునకు మొగ్గుచూపవలెను. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ ధర టన్నుకు రూ.17000/- నుండి రూ.21,000/- వరకు ఉన్నది కావున నీటి వసతి గల ప్రతి ఒక్క రైతు ఆయిల్ పామ్ చేపట్టుటకు మొగ్గుచూపాలి. నిర్వహణ, యాజమాన్యం,ఎరువులు, కూలీ ఖర్చులు చాలా తక్కువ. ఒక ఎకరానికి 8-10 టన్నులు దిగుబడి వస్తుంది. బ్యాంకులు కూడా లోన్లు ఇవ్వడానికి ముందుంటాయి. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు కూడా ఈ జిల్లాలోనే రెండు ఉన్నాయి. 10ఎకరాలు ఆయిల్ పామ్ సాగులో ఉన్నట్లైయితే ఒక సాఫ్ట్ వేర్ ఉద్యోగితో సమానంగా ఆదాయం పొందవచ్చును. ఆయిల్ పామ్ మొక్కలు అందుబాటులో ఉన్నాయి. ఫీల్డ్ ఆఫీసర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు



## జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో వనమహోత్సవం



మంథని, జూలై-10 (నేటి శుభోదయ): మంథని కాకతీయ పాఠశాలలో జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో మట్టిలో చేతులు భారతదేశంలో హృదయాలు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ పర్యావరణ కార్యక్రమములో యావత్ భారత దేశంలో జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో చెట్లు నాటు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా గురువారం కాకతీయ పాఠశాలలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ మంథని శాఖ అధ్యక్షులు మోహమ్మద్ సర్దార్ ఖాన్ , ఉపాధ్యక్షులు మోహమ్మద్ వసియుద్దిన్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు మోహమ్మద్ అజీమ్ ఖాన్, అధ్యక్షురాలు తహసిన్, సెక్రటరీ మోహమ్మద్ అఫ్జల్, ప్రచార సెక్రటరీ మోహమ్మద్ అలీమ్ ఖాన్, అఫ్రీన్ రుకునే, నుస్రత్ రుకునే తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఇంటిని సీజ్ చేసిన జిహెచ్ఎంసి అధికారులు






రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై10(నేటి శుభోదయ): జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ మున్సిపల్ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా భారీ బౌల్ అంతస్తులు నిర్మిస్తున్న భవనాన్ని రాజేంద్రనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అలాగే డిప్యూటీ కమిషనర్ రవికుమార్లు సీజ్ చేశారు. గతంలో ఇదే మాదిరిగా అనుమతులు లేకుండా ఇంటిర నిర్మిస్తూ ఉండగా కోర్టు ఇంటి నిర్మాణాలు నిలిపివేయాలని ఆర్డర్లను పాస్ చేసింది. కోర్టు ఆదేశాలను సైతం ధిక్కరించి న నిర్మిస్తున్న ప్రాంతానికి ప్లానింగ్ కమిషనర్ తదితర అధికారుల సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారు. కోర్టు ఆదేశాలనే దిక్కరించి ఎలా నిర్మాణాలు చేపడతారు అంటూ పనులను నిలిపివేశారు. దీంతో కోర్టు ఆదేశాల మేరకు నిర్మాణంలో ఉన్న ఇంటిని నిలిపివేయడమే కాకుండా ఆ ఇంటిని అధికారుల సమక్షంలో సీజ్ చేశారు. ఎవరైనా ఇంటి నిర్మాణాలు చేపడితే జిహెచ్ఎంసి నుంచి అన్ని అనుమతులు తీసుకున్న తర్వాతే ఇంటి నిర్మాణాలు చేపట్టాలని ఇటు టౌన్ ప్లానింగ్ అధికారులు డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు. హైకోర్టు ఆర్డర్ డబ్ల్యూ పి35623.2024 ప్రకారం ఇంటి నంబర్4-1-114 అత్తాపూర్ లో నిబంధనలు విరుద్ధంగా ఏంటి అని నిర్మిస్తున్నారు. తో టౌన్ ప్లానింగ్ ఏసిపి. డిప్యూటీ కమిషనర్ రవికుమార్, సంఘటన స్థలానికి చేరుకొని పండ్లను నిలిపివేయడమే కాకుండా కోర్ట్ ఆర్డర్ ఉంటే ఎలా నిర్మాణాలు చేపడతారు అంటూ ఇంటి వారితో సముదాయించి ఇంటిని సీజ్ చేశారు. సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎవరు కూడా ఇలాంటి అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన మహిళా సంఘం బోనకల్ మండల కమిటీ



రాథోడ్ , బోనకల్,**(నేటి శుభోదయ):** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఈరోజు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం సందర్శించడం జరిగింది. బోనకల్లు ఆరోగ్య కేంద్రంలో 18 మంది ఉండవలసిన స్టాఫ్ 12 మంది ఉన్నారు. ఆరు పోస్టులు ఖాళీగా ఉన్నా కాస్మోటిక్ చార్జీలు కొరకు గవర్నమెంట్ నుండి ఎలాంటి డబ్బులు రావడం లేదు. గోవిందాపురం (ఎల్) ఫస్ట్ ఏఎన్ఎం లేదు . అటెండర్లు ఇద్దరు ఉండాలి కానీ ఒక్కరే ఉన్నారు .ఉన్నవారికి కూడా జీతాలు లేవు స్వీపర్ చనిపోయినారు కానీ ఇంతవరకు కాళీ పోస్టుని భర్తీ చేయలేదు. మోటమర్రి సబ్ సెంటర్లో ఏఎన్ఎం, బ్రాహ్మణపల్లి, కలకోట సెంటర్లో స్టాపు లేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశుభ్రత లోపించింది. మండలం నుండి వస్తున్న పేషెంట్లకు టెస్టులు చేసి మరుసటి రోజు వైద్యం చేస్తామని డాక్టర్ స్రవంతి ని వివరణ కోరగా ప్రభుత్వం పరంగా హాస్పిటల్ కి అందవలసిన సదుపాయాలు కొరవడినాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి జొన్నలగడ్డ సునీత, ప్రజాసంఘాల బాధ్యులు బంధం వెంకటరాజ్యం, ఉమా, తెల్లాకుల రజిని,లక్ష్మీ, వాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవణ్ కళ్యాణ్,రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు...



**రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశ పెట్టిన.తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం...**

**మెగా పి.టి.ఏం.2.0...**

**పిల్లలు బంగారు భవిష్యత్ కోసం బడివైపు ఒక అడుగు కార్యక్రమం...**

వి.ఆర్.పురం,జులై10(నేటి శుభోదయ ప్రతినిధి): గురువారం వి.ఆర్.పురం, మండలం రేఖపల్లి పంచాయితీ అన్నవరంగ్రామంలోని ఏం.పి.పి.ఎస్ ఉపాధ్యాయురాలు నాగమణి, సమక్షంలో అన్నవరం ఎం.పి.పి.ఎస్, స్కూల్ చైర్మన్ బురక కన్నా రావు, వైస్ చైర్మన్ గాలి వెంకటలక్ష్మి, ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థుల






తల్లిదండ్రులకు కలిపి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించామన్నారు. తల్లులందరికీ వాళ్ల పిల్లలతో కాళ్లు కడిగి పాదాభివందనాలు చేస్తూ తల్లులు తనకుమారులను, కుమార్తెలను, దీవిస్తూమీరు నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని, దీవించారన్నారు.మంచి గా చదవాలి మంచిమార్కులు రావాలి,బుద్దిగా ఉండాలి పై స్థాయికి ఎదగాలి పెద్దలను, గురువులను గౌరవించాలని వాళ్ల పిల్లలను ఆశీర్వదించటం జరిగిందన్నారు.అలాగే విద్యార్థి తల్లిదండ్రులకు ఆటలు పోటీలు నిర్వహించారు.తల్లులకు కుర్చీఆట తండ్రులకు తాడులాగే ఆట ఆడించడం జరిగిందని వివరించారు. మొదటి బహుమతి రెండవ బహుమతి కలిపి గెలిసిన వారికి పాఠశాల ఉపాధ్యాయురాలు, చైర్మన్, వైస్ చైర్మన్ చేతులు మీదుగా టిఫిన్ బాక్సులు ప్రైజులు ఇవ్వడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సోడే సత్యనారాయణ,బురక మారయ్య, సోడే దుర్గయ్య,కొవ్వాసి లక్ష్మీ,కారం జానకి,కొవ్వాసి మంజుల రాణి, బురక విజయ,సచివాలయ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ సోడే రాము,హెల్త్ వర్కర్స్ ఉయికె నూతన,కట్టం రాధ,అంగన్వాడి టీచర్స్ మడకం శైలజ, బురక కృష్ణవేణి, కొవ్వాసి సీరమయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి నారుమడుల పరిశీలన



ముత్తారం**(నేటి శుభోదయ):** ముత్తారం మండల కేంద్రంలోని వరి నారుమడులను మండల వ్యవసాయ అధికారి జే అనూష గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులకు ప్రస్తుత పంట పరిస్థితుల గురించి సలహాలు,సూచనలు ఇచ్చారు. నారు ఆరోగ్యంగా పెరగడానికి యూరియా వేస్తున్నప్పుడు ఒక కిలో యూరియాకి రెండు గ్రాముల కార్బన్డిజం,మాంకోజేబ్ మిశ్రమం మందును కలిపి పిచికారి చేయాలని,అలాగే కాండం తొలుచు పురుగు నుండి కాపాడుకోవడానికి కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు సరిపడే నారుమడికి ఒక కిలో చొప్పున చల్లాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మనీషా రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు ప్రమాదం జరిగితే పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారులదే



రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై10(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ సర్కిల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నేషనల్ హైవే రోడ్డుపై సెంటర్ డివైడర్లకు కార్మికులతో పని చేయించకూడదని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రత్నం, గారితో రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ శానిటేషన్ సి.ఎన్ రఘు ప్రసాద్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మున్సిపల్ అధికారులు నేషనల్ హైవే రోడ్డు పై సెంటర్ డివైడర్లకు కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేయించడం జరుగుతుంది. కార్మికులకు ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నావని అన్నారు. వాహనాలు అతివేగంతో వచ్చే యాక్సిడెంట్లు అయ్యే ప్రమాదం ఉన్నది. ఎలాంటి భద్రత పాటించకుండా కార్మికుల ప్రాణాలతో చెలగాటం మాడుతున్నారు.కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారులే పూర్తి బాధ్యత అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు 15 క్యాజువల్ లీవులు సర్కులర్ ఇవ్వడం జరిగింది.కార్మికులకు క్యాజువల్ లీవులు వచ్చే విధంగా పేస్ స్కానింగ్ యాప్ లో ఆప్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలనీ కోరడం జరిగింది. అడిషనల్ కమిషనర్ మీరు ఇచ్చినటువంటి సమస్యల మీద వెంటనే పరిష్కరిస్తానని స్పందించడం జరిగింది. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి పాల్గొనడం జరిగింది.

# తల్లిదండ్రుల అధ్యాపకుల ఆత్మీయ సమావేశం

## మీకోసం మేమున్నాం! జాగ్రత్తలు పాటించాలి

ఎన్డీ.ఆర్.ఎఫ్,ఇన్స్పెక్టర్ రిషి ప్రకాశ్



వి.ఆర్.పురం జులై10(నేటి శుభోదయ ప్రతినిధి): మీకోసంమేమున్నాం మీరు జాగ్రత్త చర్యలుపాటించాలని, వరదప్రభావిత ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా గురువారం వి.ఆర్.పురం జూనియర్ కాలేజీ నందు ఎన్.డి.ఆర్.ఎఫ్, బృందాలతో విపత్తులు సంభవించిన సందర్భంలో ఏవిధంగా వాటిని ఎదుర్కోవాలనే విషయంపై అవగాహన కలిగించడం జరిగిందని, ఎన్డీ.ఆర్.ఎఫ్,ఇన్స్పెక్టర్,రిషిప్రకాశ్, వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, విపత్కర పరిస్థితిలలో వరద బాధితులు ధైర్యంగా ఉండాలని సామాన్య ప్రజలు వరదనీటిలో ఎట్టి పరిస్థితుల్లోనూ దిగోవద్దని సూచించారు.మీశ్రేయస్సుకోసం మేమున్నాం మీరుమాకు సహకరించాలని కోరారు.కూటమి ప్రభుత్వం ముందు జాగ్రత్తగా వరద ప్రభావిత ప్రాంతాలలో ఎన్డీ.ఆర్.ఎఫ్,బృందాలను పంపి మీ కుసహాయ సహాకారాలు అందిస్తున్నారని చెప్పారు. ప్రజలకు అవగాహన కోసం సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీ.ఆర్.ఎఫ్, సిబ్బంది తహసిల్దార్ సరస్వతి, స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు మండల జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి, సర్పంచ్ సోడే నరసమ్మ, తెలుగు దేశం పార్టీఅధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, మాజీ జెడ్పీ.టి.సి ముత్యాల రామారావు,రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ బొర్రా నరేష్ కుమార్, జనసేనపార్టీ అధ్యక్ష కార్యదర్శులు, ములకాల సాయి కృష్ణ, బాగుల అంజన్ రావు, సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు, ముత్యాల సిద్ధార్థ(సిద్దు)రమేష్, చంద్రశేఖర్, ఆది,సూరి,చక్రపాణి,రాంబాబు, రఘు,తదితరులు పాల్గొన్నారు.





## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు



దమ్మపేట ప్రతి నిది **(నేటి శుభోదయ):** దమ్మపేట మండల పరిధిలో గల మొద్దులగూడెం, నాగుపల్లి మరియు మండల కేంద్రంలో ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎరువుల లభ్యత గురించి పరిశీలించారు రైతులు ఎరువులు మరియు పురుగు మందులు కొనుగోలు చేయునప్పుడు జాగ్రత్తలు పాటించాలని మరియు అధికంగా అత్తరు గాని ఎరువులు వాడటం వల్ల పైరు ఎపుగా పెరగటమేతో పాటుఎక్కువగా ఆశించే పరిస్థితి ఉంటుంది అని అదే విధంగా అధికంగా యూరియా ఎరువు వేయటం వలన 100 శాతానికి 70 శాతం భూమి లో కలిసి వృధాగా పోవడమే కాకుండా మొక్క 30% మాత్రమేఉపయోగించుకుంటుంది అని రైతులు ఎరువులు వాడినప్పుడు వ్యవసాయ శాఖ వారి సలహాలు పాటిస్తూ ఏ పంటకు ఎంత మొతదు ఎరువులు వాడాలో అంతే వాడాలి అని తెలిపారు ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి శీలం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు



## డా.నేమాలకు తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ సేవా సామ్రాట్ బిరుదు ప్రధానం



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) (విజయవాడ): తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ సీఈవో యూవీ రత్నం ఆధ్వర్యంలో విజయవాడ గాంధీనగర్ ఆశీస్ స్టూడియోలో గురువారం గురు పూర్ణిమ సందర్భంగా గురుపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న పలువురిని 'సేవా సామ్రాట్' బిరుదుతో ముఖ్య అతిధులుచే గజమాల దుస్సాలువాతో సత్కరించి జ్ఞాపిక ప్రశంసా పత్రం అందచేశారు.



ఈ నేపథ్యంలో విశాఖ నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ డా.నేమాల హేమసుందరరావును సేవా సామ్రాట్ బిరుదుతో సత్కరించి వేద పండితుల ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమానికి ముఖ్య,గౌరవ అతిథులుగా ఏపీ గవర్నమెంట్ విప్ ఓఎస్డీ డాక్టర్ ప్రభాకర్ రావు,రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ,టీటీడీ ఆస్థాన విద్వాంసులు భరద్వాజ్, వేద పండితులు పంతుల వెంకటేశ్వరరావు,ఎస్వీఎస్ ప్రసాద్, జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రతినిధి జ్ఞాన సుందరి,మహానటి సావిత్రి కళాపీఠం అధ్యక్షురాలు డా.పరుచూరి విజయలక్ష్మీ, గిరిజన శిల్పి బోండా జగన్మోహనరావు డా.గోశాల మురళీకృష్ణ,బట్టు పేతురు ఇతర ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆహూతులను అలరించింది.

## గురు పౌర్ణమి సందర్భంగా ఇల్లందులోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



ఇల్లందు,**(నేటి శుభోదయ):** గురు పౌర్ణమి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని లలిత కళామందిర్ సమీపంలో ఉన్న శ్రీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్య దంపతులు డాక్టర్ జి. మోతిలాల్, డాక్టర్ కవిత శ్రద్ధాభక్తులతో పాల్గొని సాయినాధునికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇల్లందు నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం బాబా దివ్యచరణాల్లో మొక్కులు చెల్లించి ప్రార్థనలు చేశారు. పౌర్ణమి సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ కనిపించగా, నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్థానిక భక్తులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా పాల్గొని సాయిబాబాకు నైవేద్యాలు సమర్పించారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భక్తిపూర్వక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.



## మెగా పిటిఎం 2.0 పిల్లలు బంగారు భవిష్యత్తు కోసం కళాశాలవైపు ఒకఅడుగు



వి.ఆర్.పురం జులై 10(నేటి శుభోదయ ప్రతినిధి): అల్లూరిసీతారామరాజు జిల్లా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సాయి రమణ,తహసిల్దార్ సరస్వతి,ఆధ్వర్యంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయత సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన







మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం (మెగా పిటిఎం 2.0 ) అధ్యాపకులు కళాశాలల మధ్య ఈ సమావేశం ద్వారాఒక దృఢమైన బంధం ఏర్పడుతుందని చెప్పారు. తల్లిదండ్రులు తమపిల్లల పరివర్తనపరంగా విద్యాపరంగా ఏస్థాయిలో ఉన్నారో సమాజ అంశాల పట్ల ఏలాంటి అవగాహన కలిగి ఉన్నారో తెలుస్తుందన్నారు.విద్యార్థుల ప్రయోజనాలకోసం అధ్యాపకులు, తల్లిదండ్రుల నుంచిఏలాంటి సహాకారంకోరుకుంటున్నారు , పరస్పరం తెలుసుకొనందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో నోటు పుస్తకాలు పాఠ్యపుస్తకాలు పోటీ పరీక్షల నిమిత్తం ప్రభుత్వం ఇచ్చిన పుస్తకములు అన్ని పూర్తిస్థాయిలో విద్యార్థులకు అందజేశామన్నారు. రెండవ సంవత్సర విద్యార్థుల ప్రగతి నివేదికను ప్రోగ్రెస్ కార్డులో తెలియపరిచామని వివరించారు.ఇంతకుముందు సంవత్సరం కంటే ఈసంవత్సరం విద్యార్థులు ఎక్కువస్థాయిలో అడ్మిషన్లు అయినట్లు తెలిపారు. జడ్పి.టి.సి, వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ ఈఆత్మీయ సమావేశం తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మధ్య పిల్లలు నడవడికను తెలుసుకోవడానికి ప్రభుత్వం చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం మనం చిన్నవయసులోనే మంచి ఆలోచనలతో బాటలు వేసినట్లయితే రాబోయే కాలంలో మంచి భవిష్యత్తుని ఇచ్చినవారమౌతామని తెలిపారు...

### జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో

వి.ఆర్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జన సేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలులోనికి రాగానే విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి పాఠశాలలో ఎన్నడూ లేనివిధంగా తల్లికివందనం పథకం అమలు చేసి పేద విద్యార్థినీ విద్యార్థులకు అండగా నిలిచిందన్నారు.విద్యార్థులకు పుస్తకాలతో పాటు కావాల్సిన మెటీరియల్ ప్రభుత్వం ద్వారానే ఉచితంగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. తల్లికి వందనం కార్యక్రమంతో విద్యార్థుల తల్లి ఎకౌంట్లో 13 వేల రూపాయలు జమ చేయడం విద్యార్థులకు ఇంతకుముందు కంటే మధ్యాహ్న భోజనం మెరుగైన విధంగా సన్నబియ్యంతో భోజనం ఏర్పాటు చేశారని ఇంకా రాబోయే కాలంలో విద్యార్థుల భవిష్యత్తును



ఆలోచించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,భావితరాలకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారని సగర్వంగా తెలియజేశారు.ఈకార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులకు పూలతో పాదాభివందనం చేయించి విద్యార్థులకు తల్లిదండ్రుల యొక్క గొప్పతనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరస్వతి,మాజీ జడ్పీ.టి.సి ముత్యాల రామారావు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర యూత్ నాయకులు బొర్రా నరేష్ కుమార్, సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు,బాగుల అంజన్ రావు, బాగుల ప్రమీల రాణి, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు సర్పంచ్ సోడే నరసమ్మ,కళాశాల సీనియర్ అసిస్టెంట్ ఏం చినబాబు, కాంట్రాక్ట్ లెక్చరర్ తెలుగు శివప్రసాద్, అతిథి అధ్యాపకులుఎంసత్యనారాయణ,వి లక్ష్మయ్య, మురళీదోర,ఏగులయ్య నరసింహారావు, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,జి శివ,నైట్ వాచ్మెన్ బాలు,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ గిట్ల జనార్ధన్ రెడ్డి 87వ జయంతి వేడుకలు



మంథని, జూలై-10( నేటిశుభోదయ): మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మంథని మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు గిట్ల జనార్దన్ రెడ్డి 87వ జయంతి వేడుకలను మంథని వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఆయన విగ్రహానికి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఎక్కడైతే ఒక గొప్ప వ్యక్తులు ఉంటారో ఎక్కడైతే ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేస్తారో ఆ వ్యక్తుల విగ్రహాలు నెలకొల్పి వారి గురించి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. మేము ఎందుకు చెబుతున్నామో ఈ ప్రాంత ఆడబిడ్డలు ఈ ప్రాంత అన్నదమ్ములు ఈ ప్రాంత రైతాంగం ఈ ప్రాంత ఉన్నటువంటి విద్యార్థులు మేలుకోవాలని ప్రతిసారి చెప్పడం జరుగుతుంది. ఎందుకంటే విద్యార్థులు తలుచుకుంటే ఏదైనా జరుగుతుంది కాబట్టి విద్యార్థులారా దయచేసి మేల్కొండి ఇప్పటికైనా ఎవరి ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయో ఎవరు తప్పు చేస్తున్నరో వారి గురించి ఎండ కట్టల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాం. గిట్ల జనార్దన్ రెడ్డి ఆలోచన విధానం వారి పోరాట ప్రతిభ ఎందుకంటే బానిసల బతకద్దు పులిలాగా బతకాలి అని నేర్పినటువంటి సందర్భం ఎన్నేళ్లు వేట్టి చాకిరి చేస్తాం. మనం తిరుగుబాటు చేయాలని చెప్పడం జరిగింది. ఎన్టీ రామారావుకు సలహాదారునిగా ఎమ్మెల్సీ గా పని చేసినటువంటి వ్యక్తి నీ మనం స్మరించుకోవడం జరిగింది. ఆడబిడ్డను ఒక ప్రజా ప్రతినిధిగా, ఏగోలపు కమల ను మంథని ఎంపీపీగా చేసినందుకు మదన్నకి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మంథనిలో ఉన్నటువంటి మేధావులు ఎంత గొప్ప బిడ్డనో మీరు ఆలోచించాలి ఎందుకంటే ఈరోజు జాతి కోసం మాట్లాడుతున్నాం వర్గాల కోసమో కులాల కోసమో కాదు ఎవరైతే గొప్ప బిడ్డ ఉంటారో ఆ గొప్ప బిడ్డను ప్రేమించే గుణం పుట్ట మదన్న దగ్గర ఉన్నది అని నేను గుర్తు చేయడం జరిగింది. పుట్ట మదన్న గొప్ప వ్యక్తిత్వం ఒక బీసీ బిడ్డను మనం కాపాడుకోవాలి.ఈ అవకాశం ఇచ్చినటువంటి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు..జై తెలంగాణ జై కేసీఆర్, జై పుట్ట మదన్న. ఈ కార్యక్రమంలో తగరం శంకలాల్, కనవేనా శ్రీనివాస్ యాదవ్,మంథని లక్ష్మణ్, ప్రకాష్ రెడ్డి,ఆరెపల్లి కుమార్, కాయితి సమ్మన్న,వేల్పుల గట్టయ్య ,ఆకుల రాజబాపూ, పుప్పాల తిరుపతి,యాకూబ్, సమ్మయ్య,గొబ్బూరి వంశీ,పిల్లి సత్తయ్య,మల్లేష్,ఇర్ఫాన్, జావిద్,ధర్మారం సంతు తదితరులు పాల్గొన్నారు.

## 11 సీట్లకు పడిపోయిన తీరు మారని వైసీపీ నేతలు

### ప్రసన్న వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి

### చంద్రా మధుసూదన్ రావు (టిడిపి కన్వీనర్ వరికుంటపాడు)

నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర)( వరికుంటపాడు / ఉదయగిరి) : వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని, 11 సీట్లకు దిగివచ్చిన వైసిపి నేతల మాటల తీరు నేటికీ మారలేదని టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వరికుంటపాడు లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయన సతీమణి కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి జిల్లా



రాజకీయాలలో మకుటం లేని, మచ్చలేని మారాజుగా పేరు తెచ్చుకున్నారు. అటువంటి వారిపై ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని అటువంటి వ్యక్తిని కఠినంగా శిక్షించాలన్నారు. నియోజకవర్గంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధిని ఓర్వలేక ఎన్నికల ఓటమిని జీర్ణించుకోలేక పాలనాపరంగా విమర్శలు దొరకక మతిభ్రమించి ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. సమాజంలో మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాల్సింది పోయి మహిళలను అగౌరవపరచడం వైసిపి నాయకులకు పరిపాటిగా మారిందని అలాంటి పద్ధతి మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. జిల్లాలో వేమిరెడ్డి దంపతులు సొంత నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని వాటిని చూసి తట్టుకోలేక ప్రసన్న కుమార్ రెడ్డి పిచ్చి పట్టినట్లు వ్యవహరిస్తున్నారని ఆయనపై మండిపడ్డారు. వైసీపీ అధినేత బాటలోనే మిగిలిన నాయకులు కూడా వ్యవహరిస్తున్నారని సమాజంలో ఒక ఉన్నతమైన విలువలతో ఉండాలి తప్ప విలువలు కోల్పోయి మహిళలను అగౌరవపరిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రసన్న కుమార్ రెడ్డిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రాజకీయాల నుంచి బహిష్కరించాలని మధుసూదన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

### ముత్తారం మండలంలో విస్తృత పర్యటన

### పలు ప్రాథమిక పాఠశాలలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి:ముత్తారం**(నేటి శుభోదయ):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించారు.ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు,పల్లె దవాఖానా (సబ్ సెంటర్),మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,లక్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,అంగన్వాడీ కేంద్రం,పారుపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల,అంగన్వాడీ కేంద్రం,చెంచుల శిథిలావస్థలో ఉన్న ఇండ్లు,అడవి శ్రీరాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఖమ్మంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఓడేడు ఖమ్మం పల్లి బీటీ రోడ్డు నిర్మాణ పనులు,ముత్తారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం,ఐకేపీ కేంద్రంలోని చిల్లి సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. మచ్చుపేట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు.పల్లె దవాఖాన ద్వారా గ్రామంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,ప్రాథమిక వైద్యానికి అవసరమైన అన్ని రకాల మందులు సిద్ధంగా పెట్టుకోవాలని అన్నారు. పారుపల్లి గ్రామంలోని ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలలో నూతన అడ్మిషన్లు కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులు తీసుకున్నారు.పాఠశాలలో నూతన ప్రీ ప్రైమరీ క్లాసును ప్రారంభించారు.అభివృద్ధి కోసం అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలు అందించాలని అన్నారు. పారుపల్లి ఎంపియూపిఎస్ పీఎం శ్రీ క్రింద ఎంపికైందని,దీని అభివృద్ధికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు.చెంచుల ఎస్టీ కాలనీలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ అర్హత ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.అడవి శ్రీరాంపూర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఆయా గ్రామాలలోని డిజిటల్ క్లాసుల పనితీరు మరియు ఉపాధ్యాయులు బోధించే బోధనా సరళినీ పరిశీలించి,విద్యార్థులతో డిజిటల్ క్లాసులపై విద్యార్థులు నేర్చుకున్న వాటిని డిజిటల్ క్లాసుల ద్వారా వివరించారు.ఐకేపి కార్యాలయంలో ఏర్పాటు చేసే చిల్లి సెంటర్ను లాభసాటిగా నడపాలని,మహిళా సంఘాల ద్వారా కారంపొడి తయారు చేసి విక్రయించాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.డి.ఓ. కాళిందిని,ముత్తారం ఎంపిడిఓ సురేష్,ఐకేపి ఏపిఎం పద్మ,ఏఈ పంచాయతీ రాజ్ జగదీష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## పోలీసు అధికారులకు సయ్యద్ సాదిక్ అలి ఘన సత్కారం



ఖమ్మం,**(నేటి శుభోదయ):** శాంతి భద్రతల పరిరక్షణలో విశేష సేవలు అందిస్తూ వస్తున్న పోలీస్ అధికారులకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి సత్కరించారు. ఖమ్మం జిల్లాలోని వైరా పట్టణంలో వైరా ఏసిపి ఎంఏ రెహమాన్, వైరా ఎస్సై రామారావులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సయ్యద్ సాదిక్ అలీ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ ప్రజల మన్ననలు, ప్రశంసలతో ముందుకు సాగుతుందని అందులో భాగంగానే పోలీసు అధికారులను సత్కరించుకోవడం హర్షణియమన్నారు. ఈకార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ నజీరుద్దీన్, నేలకొండపల్లి మండల అధ్యక్షులు షేక్ సుభాని, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు సైదా జర్నలిస్ట్ జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.



# నా లాగా ఎవరూ మోసపోవద్దు..

### సైబర్ నేరగాళ్ల వలలో చిక్కిన అనూష

### చివరకు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన బాధితురాలు



రాథోడ్, హైదరాబాద్, కూకట్పల్లి, **(నేటి శుభోదయ):** సైబర్ నేరగాళ్లు ఎప్పుడు ఎలాంటి మోసాలకు పాల్పడతారో ఎవరీ అర్థం కావడం లేదు. మెసేజెస్, కాల్స్, బెదిరింపులు, లోన్స్, డిజిటల్ అరెస్టులు.. ఇలా అనేక రూపాల్లో జనాలను మోసం చేస్తున్నారు. ఇప్పటికే ఎంతో మంది సైబర్ నేరగాళ్ల మోసానికి బలయ్యారు. జనాలు ఎంత అప్రమత్తంగా ఉన్నా సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో మాత్రం చిక్కకుండా ఉండలేకపోతున్నారు. తాజాగా వర్క్ఫ్రమ్ హోమ్ అంటూ ఓ మహిళను సైబర్ నేరస్తులు మోసం చేశారు. మోసానికి కలత చెందిన ఆ మహిళ చివరకు ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన హైదరాబాద్ కూకట్పల్లిలో జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లా కంచు స్తంభంపాలెం వాసి అనూషకు దగ్గరి బంధువైన వెంకన్న బాబుతో ఐదేళ్ల కిందట వివాహం అయింది. వీరికి ఓ కుమారుడు ఉన్నాడు. హైదరాబాద్ కెపి హెచ్ బి లోని తులసీనగర్లో నివాసం ఉంటున్నారు. అనూష టెలిగ్రామ్ యాప్లో వర్క్ఫ్రమ్ హోమ్ అంటూ ప్రకటన చూసి ఫాలో అయింది. సైబర్ నేరగాళ్ల మాయమాటలు నమ్మి కొంత నగదు కట్టింది. దీంతో ఆమెకు తిరిగి మరికొంత డబ్బు వచ్చినట్టు యాప్లో చూపించారు. యాప్లో డబ్బులు కనిపిస్తున్నా ఖాతాలోకి బదిలీ అవ్వలేదు. బ్యాంకు ఖాతాలోకి డబ్బులు బదిలీ అవ్వాలంటే ఇంకా కొంత డబ్బులు పెట్టుబడి పెట్టాలని సైబర్ నేరగాళ్లు చెప్పారు. చెప్పిన మాటలకు ఆకర్షితురాలైన అనూషతన దగ్గర ఉన్న బంగారం అమ్మి లక్ష రూపాయల వరకు పెట్టుబడులు పెట్టింది. పెట్టిన డబ్బులు తిరిగి వస్తాయని భావించింది. అయితే సైబర్ నేరగాళ్లు స్పదించలేదు. చివరికి తాను సైబర్ నేరగాల మోసానికి బలి అయ్యానని గుర్తించింది. సైబర్ మోసానికి అనూష కలత చెందింది. కుమారుడిని పడుకోబెట్టి ఇంట్లో ఫ్యాన్కి ఉరి వేసుకుంది. ఆత్మహత్యకు ముందు అనూష లేఖ రాసింది. తనలా టెలిగ్రామ్ యాప్ వలలో పడి మోసపోవద్దని, బాబు జాగ్రత్త అంటూ లేఖ రాసింది. బంగారంతో పాటు లక్ష నగదు కూడా పోగొట్టుకున్న అనూష.. అత్తింటివారు తిడతారన్న భయంతో ఆత్మహత్యకు పాల్పడినట్టు పోలీసులు చెబుతున్నారు.. గాంధీ ఆస్పత్రిలో అనూష మృతదేహానికి పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు కె.పి.హెచ్.బి పోలీసులు.. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ బీజేపీ రాష్ట్ర నేతలతో భేటీ అయిన బిజెపి నేత జి వి



హైదరాబాద్,**(నేటి శుభోదయ):** తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు ని గురువారం ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మోతుకూరి నారాయణరావు , సేవాభారతి అధ్యక్షులు హైదరాబాద్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన పదవికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అలాగే, ఖమ్మం జిల్లా ప్రజల డిమాండ్లలో భాగంగా, బ్రిడ్జి నిర్మాణ పనులు, గ్రీన్వే హైవే, అమరావతి హైవే పనులు వేగంగా ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ఖమ్మం జిల్లా అభివృద్ధికి, ఆర్థిక ప్రగతికి ఎంతో మేలు జరుగుతుందని వారు తెలిపారు.బీజేపీ నూతన అధ్యక్షులు పరిపూర్ణ సహకారాన్ని అందిస్తూ, ఖమ్మం జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు .

## విద్య పట్ల ఆసక్తి కలవారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు ఎస్సై

### ఎస్ఐ కేవిజీవి సత్యనారాయణ



విస్సన్నపేట : నేటి శుభోదయ (ప్రతినిధి కమలాకర్) : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని స్థానిక బైపాస్ రోడ్ నందు గల ఏపీ ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ జూనియర్ బాయ్స్ కళాశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై కేవీజీవి సత్యనారాయణ పాల్గొని విద్యార్థులు బాల్య దశ నుండి చదువు పట్ల ఆసక్తితో ఉండి ముందుకు వెళ్లాలని చెడు అలవాట్లకు చెడు ప్రవర్తనకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పట్ల గౌరవం కలిగి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని తమ తమ భావి భవిష్యత్తుతో



మెరుగైన సమాజం కొరకు విద్యార్థులు అంకితభావంతో చదువుతో పాటు విజ్ఞానం కలిగి ఉండాలని మాదక ద్రవ్యాల అలవాటు వల్ల మానవతా విలువలను హరిస్తాయని మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సైబర్ నేరాలకు పాల్పడ వద్దని బాల్యం ఎంతో విలువైందని ప్రతి ఒక్క విద్యార్థి ఒక లక్ష్యం కలిగి ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు అనంతరం ఎస్ఐ కేవీజీవి సత్యనారాయణకి ఉపాధ్యాయ సిబ్బంది, పేరెంట్స్ కమిటీ మరియు ప్రజా ప్రతినిధులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## మత్స్య రైతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

### - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### భీమా, కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరి అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తాం

### జాతీయ మత్స్య రైతుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్




ఖమ్మం,**(నేటి శుభోదయ):** మత్స్య రైతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, జాతీయ మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మత్స్య రైతుల సాధక బాధకాలను సుదీర్ఘంగా చర్చించారు. మత్స్య రైతులకు భీమా, కిసాన్ క్రెడిట్ కార్డు మంజూరు, ఇతర సదుపాయాల కల్పన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. భారతదేశంలో మూడు సంవత్సరాలకు సరిపడా ఆహార ఉత్పత్తుల నిలువ సామర్థ్యం కలిగి ఉన్నామని అన్నారు. రైతులు దేశానికి వెన్నెముక అని యువత కూడా రైతాంగం వైపు ఆసక్తి చూపాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివ ప్రసాద్, సంబంధిత అధికారులు, మత్స్య రైతులు, తదితరులు పాల్గొన్నారు.




# గుంటూరు లఘు ఉద్యోగ భారతి సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులుగా తులసి యోగిష్ చంద్ర ఎన్నిక

(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ /ప్రకాశం): లఘు ఉద్యోగ భారతి సర్వసభ్య సమావేశం అరండల్ పేట లోని యోగి భవన్ లో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో గత రెండు సంవత్సరాల సంస్థ ప్రగతి, ఆర్థిక నివేదికను సమర్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా లఘు ఉద్యోగ భారతి అఖిల భారత సంఘటన కార్యదర్శి ప్రకాష్ చంద్ర హాజరై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర లఘు ఉద్యోగ భారతి నూతన కమిటీని ప్రకటించి, మార్గనిర్దేశం చేశారు. శ్రీ ప్రకాష్ చంద్ర మాట్లాడుతూ ఆంగ్లేయులు మన దేశం వచ్చే నాటికే దేశం స్వయం సమృద్ధిగా ఉందని, మన ఆహారం, మన వస్త్రాలు మనమే తయారు చేసుకునే వారమని గ్రామాలలో సైతం విద్యాభ్యాసానికి గురుకులాలు ఉండేవని దినదినాభివృద్ధి చెందుతూ ఈనాడు మన దేశం పాకిస్తాన్, చైనా వంటి శత్రు దేశాలకు దీటుగా సమాధాన మిస్తోందని అన్నారు. దేశాభివృద్ధికి చిన్న, పెద్ద తరహా పరిశ్రమలు ముందుకు రావాలని కోరారు. చిన్న తరహా పరిశ్రమలు







ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి 'లఘు ఉద్యోగ భారతి' జాతీయ స్థాయిలో పోరాడుతుందని వివరించారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా శ్రీ తులసి యోగిష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ అట్లూరి రమేష్, కోశాధికారిగా శ్రీ ధరణీష్ ధనికుల, ఉపాధ్యక్షులుగా శ్రీ కమల నయన్ బంగ్, శ్రీ రామలింగ, శ్రీ నల్లమోతు శివప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా శ్రీ గుత్తా సుబ్రహ్మణ్యేశ్వరరావు, కార్యదర్శులుగా శ్రీమతి అట్లూరి సునీతా నారాయణ, శ్రీ హరిదాసుల చంద్ర శేఖర్, శ్రీ తోట రామకృష్ణ, శ్రీ దాట్ల తిరుపతి రాజు మరియు ఎక్సిక్యూటివ్ కమిటీ సభ్యులుగా శ్రీ శ్రీధర్ చిట్టిప్రోలు, శ్రీ విఠల్ ప్రసాద్, శ్రీ మార్పు వెంకటేశం, శ్రీ పందిళ్లపల్లి ప్రవీణ్, శ్రీ రాజులపాటి వెంకట రాజశేఖర్ ఎన్నుకోబడినట్లు శ్రీ ప్రకాష్ చంద్ర తెలిపారు. శ్రీ తులసి యోగిష్ చంద్ర లఘు ఉద్యోగ భారతి నూతన అధ్యక్షులుగా ఎన్నికైనందుకు పలువురు సభ్యులు ఆయనను అభినందించారు. తులసి గ్రూప్ అధినేత శ్రీ తులసి రామచంద్ర ప్రభు, పాపులర్ షూమార్ట్ అధినేత శ్రీ చుక్కపల్లి అరుణ్ కుమార్, రామచంద్ర బ్రదర్స్ అధినేత శ్రీ పుప్పాల సుబ్బారావు, ఆక్వా వాటర్ కంపెనీ అధినేత శ్రీ సాయి, సత్యా ఇంపెక్స్ అధినేత శ్రీ తోటా రామకృష్ణ ఇంకా పలువురు సభ్యులు వివిధ చిన్న తరహా పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రస్తావించగా రాష్ట్రం లోని చిన్న తరహా పరిశ్రమల సమస్యల పరిష్కారానికి తన శాయశక్తులా పనిచేస్తానని అయితే సభ్యుల సంఖ్య పెరిగినప్పుడే మన వాణి గట్టిగా వినిపించటానికి అవకాశముంటుందని, సభ్యుల సంఖ్య 150 నుండి 1000 వరకు పెరగటానికి కృషి చేస్తానని శ్రీ యోగిష్ అన్నారు. నేడు చిన్న, పెద్ద తరహా పరిశ్రమలు ఎదుర్కొనే ఎటువంటి సమస్యలనైనా జాతీయ స్థాయిలో ప్రభుత్వ దృష్టికి లేదా బహుళ జాతీయ కంపెనీల దృష్టికి తీసుకువెళ్లేందుకు వారితో 'లఘు ఉద్యోగ భారతి' అనుసంధానం కలిగివుందని గత 2, 3 సంవత్సరాలలో వ్యవస్థాగత, ఉత్పాదక, మార్కెటింగ్ స్థాయిలో సలహా, సంప్రదింపులను అందించే అనేక ప్రభుత్వ వ్యవస్థలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. అటువంటి వ్యవస్థల గురించి మనం పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ యోగిష్ అన్నారు. నూతనంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శ్రీ అట్లూరి రమేష్ వందన సమర్పణ కావించారు.

## సీపీఐ సాంస్కృతిక సలహా మండలి సభ్యునిగా ఎన్నికైన ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లి నరసింహ కు శుభాకాంక్షలు..



శంషాబాద్ ప్రతినిధి.జులై10(నేటి శుభోదయ): సాంస్కృతిక సలహా మండలి సభ్యునిగా ఎన్నికైన ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లి నరసింహను శంషాబాద్ సీపీఐ నేతలు ఘనంగా సన్మానించారు.తెలియజేసిన సిపిఐ నాయకులు సిపిఐ రాష్ట్ర ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక సలహా మండలి సభ్యునిగా నియమించింది ఆయనను నేడు సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో కలిసి అభినందిస్తూ బొకేను అందజేసిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు శంషాబాద్ సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి శాలువాతో ఘనంగా సత్కరించారు. పూలబోకే అందజేసిన పూలమాలలతో సత్కరించారు.

## సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

### - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### ప్రతి రోజు 40 ఏసికే సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యంగా పని చేయాలి

### సీఎంఆర్ రైస్ డెలివరీపై రైస్ మిల్లర్లతో సమీక్షించిన అదనపు కలెక్టర్




ఖమ్మం,**(నేటి శుభోదయ):** సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ రైస్ మిల్లర్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, సీఎంఆర్ రైస్ డెలివరీపై రైస్ మిల్లర్లతో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి పెండింగ్ 36 అండర్ టేకింగ్స్ రైస్ మిల్లుల నుంచి మూడు రోజుల్లో రావాలని అన్నారు. అండర్ టేకింగ్స్ రాని రైస్ మిల్లులకు సీఎంఆర్ ఆపాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్ సీజన్ పెండింగ్ 45 ఏసికే రైస్ డెలివరీ రైస్ మిల్లర్లు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 2024-25 పెండింగ్ ఖరీఫ్ 45 ఏసికే వారం, పది రోజులలో వస్తాయని, సరఫరా చేసేందుకు రైస్ మిల్లర్లు సన్నద్ధం కావాలని అన్నారు.






రబీ సీజన్ సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ ప్రారంభించాలని, ప్రతి బాయిల్డ్ రైస్ మిల్లు నుంచి రోజు 2 ఏసికే, రా రైస్ మిల్లు నుంచి 1 ఏసికే చొప్పున మన జిల్లాలో ప్రతి రోజు 40 ప్లస్ ఏసికే సీఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. 2025-26 సీజన్ ఖరీఫ్, రబీ నుంచి బ్యాంకు గ్యారంటీ 10 శాతం ఇచ్చేలా చూడాలని అన్నారు. ఎఫ్.సి.ఐ. ప్రతినిధులు ప్రతి రోజు రైస్ డెలివరీ నిర్దేశిత లక్ష్యాల ప్రకారం తీసుకునేలా చర్యలు తీసుకుంటామని, అవసరమైన మేర స్పేస్ ఎఫ్.సి.ఐ. కేటాయించేలా చూస్తామని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మిల్లుల వారీగా పెండింగ్ రైస్ డెలివరీ సంబంధించి సమీక్ష నిర్వహించి త్వరగా రైస్ డెలివరీ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, ఏ.ఎం.ఓ. మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, కార్యదర్శి, ప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కలకోట లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం



రాథోడ్,బోనకల్, **(నేటి శుభోదయ):** మండల పరిధిలోని కలకోట గ్రామపంచాయతీలోని పంచాయతీ సెక్రెటరీ తలుపుల రాము గురువారం ఉదయం క్షేత్ర పర్యటన చేసి అర్హులైన వారికి ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను కలిసి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ముగ్గులు పోయించి అవగాహన కల్పించారు, లబ్ధిదారుల్లో చాలామందికి బ్యాంకు పాస్ పుస్తకాల్లో కలకోట ఐఎఫ్సి కోడ్ ఏపీజీవీబీ పేరు మీద ఉండటం వల్ల సాంకేతికపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు స్థానిక బ్యాంకు నుంచి ఐఎఫ్సి కోడ్ ని సవరించుకోవాలని సూచించారు ప్రభుత్వం నియమనిబంధనల ప్రకారము నిర్మాణము లేనియెడల బిల్లులు మంజూరులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన సూచించారు,అనంతరం ప్రభుత్వం నిర్దేశించిన ఇందిరమ్మ ఇళ్ల యాప్ లో లబ్ధిదారుల సమాచారాన్ని నిక్షిప్తం చేశారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ యంగల దయామణి, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తప్పు గుర్తింపు పత్రాలతో

### విమానం ఎక్కేందుకు యత్నిస్తూ పట్టుబడ్డా నిందితుడు



శంషాబాద్ ప్రతినిధి.జులై10(నేటి శుభోదయ): జె. బాలరాజ్, స్టేషన్ హౌస్ అధికారి, ఆర్జీఐ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ (ఓపి), షాంశాబాద్ తేది 08.07.2025 రాత్రి సుమారు 2210 గంటలకు, శ్రీ హర్ష్ సింగ్, సి ఐ/ఈ ఎక్స్, సీఐఎస్ఎఫ్ , ఆర్జీఐ ఎయిర్పోర్ట్ నుంచి పిర్యాదు అందింది. నేరస్తుడు అయిన హర్యానా కు చెందిన అమిత్ కుమార్ అనే వ్యక్తి ఆగ్రా నుండి హైదరాబాద్ కు వచ్చి, ఇక్కడ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి బెంగళూరు విమానానికి వెళ్ళే గేట్ ఏ టి ఆర్ ఎస్ -16 వద్ద భద్రతా తనిఖీల్లో తప్పు గుర్తింపు పత్రాలతో విమానం ఎక్కేందుకు యత్నిస్తూ పట్టుబడ్డాడు. అతని వద్ద ప్రభుత్వం నియామక పరీక్షల్లో మోసం చేయడానికి ఉపయోగించే బ్లూటూత్ పరికరాలు, అనేక కాపీ అయిన ఆధార్ కార్డులు, పాఠశాల సర్టిఫికెట్లు, జింద్ కాలేజ్ రబ్బరు ముద్ర వంటి అనుమానాస్పద వస్తువులు లభించగా వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. అమిత్ కుమార్ 'అవకాశ్' అనే నకిలీ పేరుతో టికెట్లు బుక్ చేసుకుని, మోసపూరిత పత్రాలతో బెంగళూరులో జరగనున్న నియామక పరీక్షల్లో కాపీకి సాయపడేందుకు ప్రయాణిస్తున్నట్టు తెలుసుకొని కేసు నమోదు చేసి గౌరవ కోర్టు ముందు హాజరు పర్చగా నిందితునికి న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండు పంపడం జరిగింది. తదుపరి నిందితుణ్ణి పోలీస్ కస్టడీ తీసుకొని ఇందులో ఇంకా ఎవరు ఉన్నారనే విషయం తెలుసుకోవడం జరుగుతుంది. విచారణ ఇంకా కొనసాగుతోంది.



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా పనిచేద్దాం

### పి ఆర్ టి యు ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు (వై వి)



ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన పి ఆర్ టి యు ఖమ్మం అర్బన్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు సమస్యల సేకరణలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రోటరీ నగర్, పాండురంగాపురం, కైకొండాయిగూడెం, బల్లేపల్లి,పుట్టకోట, కొత్తగూడెం, వెలుగుమట్ల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం నేత యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి) మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుపరిచి ఓ పి ఎస్ విధానాన్ని అమలు పరచాలని, జిపిఎఫ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని మరియు ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కెవి రమణ,అర్బన్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, రవి కిరణ్ జిల్లా ఉపాధ్యక్షురాలు సుజాత, రామకృష్ణ, అచ్యుత్, మురళీకృష్ణ, రంగారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.





## విస్సన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మెగా పిటియం 2.0 కార్యక్రమం



విస్సన్నపేట : నేటిశుభోదయ(ప్రతినిధి కమలాకర్): పిల్లల భవిషత్తు కోసం-బడివైపు ఒక అడుగు అనే కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన(పిటియం)పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించటం జరిగింది ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థిని విద్యార్థుల తల్లులకుగాను ప్రధమ ద్వితీయ తృతీయ స్థానాలకు గాను ముగ్గురు మహిళా తల్లులకు స్థానిక లలితా సూపర్ మార్కెట్ డైరెక్టర్ లో ఒకరైన లలితా రామకృష్ణ వారికి ప్రోత్సాహక బహుమతులు ఏర్పాటు చేయగా ఆ బహుమతులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాబా శ్రీనివాసరావు,గ్రామ పంచాయతీ సర్పంచ్ సాధుపాటి నాగమల్లీశ్వరి దంపతులు,ఎల్ఐసి రంగారావు,తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు నాదెళ్ల నాగమణి,తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఆకుల రాధాకృష్ణ, జనసేనా నుండి మండల అధ్యక్షులు యాసీన్,వెంకటేశ్వరావు,పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పుల్లారావు,వైస్ చైర్మన్ ల చేతుల మీదుగా బహుమతులు అందించటం జరిగింది అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి ఎంఈఓ ఈ.సుధాకర్ విస్సన్నపేట సర్పంచ్ నాగమల్లేశ్వరి తెలుగుదేశం పార్టీ జనసేనా బిజెపి కూటమి నాయకులు మరియు పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తప్పులను సరిచేసుకోకపోగా రైతులను బెదిరిస్తారా!

### రైతులను బెదిరించే అధికారం బాండ్ పొగాకుయాజమాన్యానికి ఎవరిచ్చారు?

### రైతులను బెదిరిస్తే చూస్తూ ఊరుకోం

### రైతుసంఘం నాయకులు కుంజా నాగిరెడ్డి,వడ్లాది రమేష్,పంకు సత్తిబాబు



వి.ఆర్.పురం,జూలై 10(నేటిశుభోదయ ప్రతినిధి):బాండ్ పొగాకుకు సంబంధించిన గాడ్ ఫ్రై ఫిలిప్స్ కంపెనీ యాజమాన్యంగత ఏడాది రైతులను మోసం చేసి,ఆ తప్పులను సరిచేసుకోకపోగా రైతులకు ఫోన్ చేసి బెదిరించడం ఎంతవరకు సమంజసమని రైతులను బెదిరించే అధికారం ప్రైవేట్ కంపెనీకి ఎవరిచ్చారని రైతు సంఘం నాయకులు కుంజా నాగిరెడ్డి,మండి పడ్డారు.గురువారం పంకు సత్తిబాబు, అధ్యక్షతన రేఖపల్లిలో ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా రైతుసంఘం నాయకులు కుంజా నాగిరెడ్డి, వడ్లాది రమేష్ లు, మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో బాండ్ కంపెనీ వ్యవసాయాలు చేయడానికి ఎటువంటి అనుమతి లేకపోయినా రైతులకు లాభాలు వస్తాయని మాయమాటలు చెప్పి అధిక పంటను పండించేటట్లు చేసి చివరకు తనకు ఇష్టం వచ్చిన ధరలు నిర్ణయించి తక్కువ ధరకే గత ఏడాది పొగాకు కొనుగోలు చేసి కంపెనీ రైతులను మోసం చేసిందని, వారు విమర్శించారు.చిన్న సన్నకారు రైతులకు బాండ్ పొగాకు కంపెనీ తీవ్ర నష్టాన్ని మిగిలిల్చిందని వారు ఆరోపించారు.రైతు సంఘం నాయకులతో చర్చలు జరపకుండా మరల ఈఏడాది పంట వేయాలనివస్తే సహించేది లేదని,గత ఏడాది తక్కువ ధరకు కొనేటప్పుడు రైతులుతమ బాధ ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి మండలంలో నెలకొందని వారు వాపోయారు.ఎంత పొగాకు అయినా కంపెనీ కొంటుందని మీరు చెప్పిన మాటలకు రైతులు పంట పండిస్తే నేటికీ కొనుగోలు చేయకుండా రైతులను మోసం చేశారని,మరల కుంటిసాకులు చెప్పుకుంటూ రైతులను బెదిరించాలని చూస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు.ఈసమావేశంలో రైతులు మల్లయ్య,కన్నయ్య,రాజు, భీమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు లో ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో




బాపట్ల జిల్లా/ వేమూరు నియోజకవర్గం/ కొల్లూరు మండలం /కొల్లూరు(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ /ప్రకాశం): వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలం కొల్లూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఈరోజు జరిగిన తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు దిశ నిర్దేశం చేసి వారికి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల పట్ల ఏ విధంగా మెలగాలి అని వారికి సూచనలు చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి మరియు కొల్లూరు మండల మాజీ ఎంపీపీ డాక్టర్ శ్రీ కనగాల మధుసూదన్ ప్రసాద్. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు స్కూల్ యాజమాన్యం మరియు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

### పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన వారికి

## ప్రోత్సాహకం అందచేత



యాడికి జులై 10 అనంతపూర్ డిస్ట్రిక్ట్ రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) : మండలంలోని వేములపాడు రాయల చెరువు మధ్యగల ఆదర్శ పాఠశాలలో పదవ తరగతిలో



మంచి మార్కులతో పాసైన విద్యార్థినులకు రాయలచెరువు లయన్స్ క్లబ్ తరపున బహుమతులు ఇవ్వడం జరిగింది.పచ్చారుమేకలపల్లి కి చెందినటువంటి శ్రీ శే అమిలినేని వెంకటనాయుడు జ్ఞాపకార్థం ధర్మపత్ని లక్ష్మి దేవి మొదటి బహుమతి 6000 రూపాయలు యాస్మిన్ త్రిబుల్ ఐటీ లో సీట్ వచ్చిన విద్యార్థిని కి ఇవ్వడం జరిగింది. రాయలచెరువు లయన్స్ క్లబ్ సభ్యులు 4000 రూపాయలు భాగ్యలక్ష్మి అను విద్యార్థినికి ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో సెక్రటరీ రామనాథ్, ట్రెజరర్ అల్లాబకష్, సత్యనారాయణ, కులశేఖర్, సూర్యనారాయణ , జయరామిరెడ్డి, ఇస్మాయిల్,భాస్కరరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది...

## సమాజం కు దిక్సూచి గురువులు



నేలకొండపల్లి, **(నేటి శుభోదయ):** సమాజం కు దిక్సూచి లు గురువులేనని నేలకొండపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండలం లోని సింగారెడ్డిపాలెం, నేలకొండపల్లి గ్రామాలలో గురు పౌర్ణమి సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... తల్లిదండ్రుల తరువాత గురువులే మార్గదర్శకులుగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, కళ్యాణం నాగేశ్వరరావు. సూరేపల్లి జ్ఞానరత్నం, ఎలిగేటి గిరి, గెల్లా నాగసాయి, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

## నేరస్తుడు కోసం గుండాల పోలీసులు గాలింపు



నేలకొండపల్లి, **(నేటి శుభోదయ):** హత్యాచారం కేసులో నేరస్తుడు కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల పోలీసులు గురువారం గాలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన కుంభం వీరబాబు (25) అనే యువకుడు 2019 లో గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యాచారం కు పాల్పడ్డాడు. అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం న్యాయస్థానం వీరబాబు ను నేరస్తుడుగా ప్రకటించారు. న్యాయస్థానం కు హజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. న్యాయస్థానం ఆదేశాల మేరకు వీరబాబు కోసం గురువారం రాజేశ్వరపురంలో గుండాల సీఐ ఎల్.రవీందర్ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు. ఇంటి పరిసర ప్రాంతాలలో ఆరా తీశారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి వద్ద నేరస్తుడు కు సంబంధించిన వివరాలు సేకరించారు. 13-08-25 లోపు న్యాయస్థానంలో హజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు.

# గుంటూరు అంజుమన్ పాఠశాల చరిత్రలో తొలిసారి మధ్యాహ్న భోజన పథకం ఎమ్మెల్యే నసీర్ చొరవతో

### విద్యే విజయానికి గురువు
### విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకున్నాం
### విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులను ఒకేచోటకు చేర్చడం గొప్ప విషయం
### నారా లోకేష్ కృషితో యువతకు బంగారు భవిత
### అంజుమన్ పాఠశాలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్
### పాఠశాల చరిత్రలో ఇదే ప్రథమం
### నియోజకవర్గంలో వివిధ పాఠశాలల్లో మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్ నిర్వహణ

(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు /కృష్ణ /ప్రకాశం): "మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్" మన పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే



ఒక గొప్ప గురువు, ఆ విద్యే విజయానికి గురువు అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు



నియోజకవర్గంలో అంజుమన్ పాఠశాలతోపాటు ఇతర స్కూళ్లలో గురువారం మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్ నిర్వహించారు. కార్యక్రమాలకు ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ లో నైపుణ్యం సాధించేలా మార్చాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్ ఏర్పాటు చేయించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తీసుకున్న ఈ కార్యక్రమందేశాన్నే ఆకర్షించిందని తెలిపారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఎదురయ్యే సవాళ్లను ఎలా అధిగమించాలి ? గొప్ప సాధకులుగా ఎలా తయారవ్వాలి ? అనే అంశాలపై మదింపు చేయడమే మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్ లక్ష్యమని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో విద్యార్థులకు ఎలాంటి సాయం అవసరమైనా తాను 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందిస్తామని హామీ ఇచ్చారు. విద్య ద్వారానే జీవితాలు మారతాయని స్పష్టం చేశారు.

### అంజుమన్ పాఠశాల చరిత్రలో తొలిసారి మధ్యాహ్న భోజన పథకం

అంజుమన్ ఏ ఇస్లామియా పాఠశాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా మధ్యాహ్న పథకం అమలుకు ఎమ్మెల్యే నసీర్ తీవ్రంగా కృషి చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వ పెద్దల వద్దకు సమస్యను తీసుకెళ్లి సాధించారు. ఈ క్రమంలో మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్ సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అంజుమన్ ఏ ఇస్లామియా పాఠశాలలో ప్రారంభించారు. ఈ పాఠశాలలో ఈ పాఠశాలలో మొత్తం 8 వందల మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ అంజుమన్ ఏ ఇస్లామియా పాఠశాలలో పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లను అందజేశారు. ఈ కిట్ల




ద్వారా రూ.2500 విలువ చేసే విద్యా సంబంధిత సామగ్రి అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, టిడిపి రాష్ట్ర నాయకులు చిట్టా బత్తిని చిట్టిబాబు, కార్పొరేటర్లు ఎల్లవుల అశోక్, షేక్ మీరావలి, ఇర్రి ధనలక్ష్మి, అన్వర్, జాబి, బెళ్ళ వెంకటేశ్వర్లు, పిచ్చి రెడ్డి, జాగర్లమూడి శ్రీనివాస్, ముప్ప శైలజ, మేకల రవీంద్రబాబు, ఏడుకొండలు, కన్నెబోయిన సాయి, వెంకట రమణ, బట్ట రాజా, అల్లం బాజీ, షేక్ రియాజ్, ఇర్రి సాయి కందుకూరి వెంకట్, హేమంత్, షౌఖత్, జహిద్, సైదా తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి చంద్రబాబు భోజనం తిన్న ప్లేట్ ను స్వయంగా తీసిన మంత్రి నారా లోకేశ్

### శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులో మెగా పీటీఎం 2.0 కార్యక్రమం
### పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సీఎం, మంత్రి సహపంక్తి భోజనం
### డాక్టర్ అవుతానన్న విద్యార్థినికి అండగా ఉంటానని లోకేష్ భరోసా
### ఇస్రో శాస్త్రవేత్త కావాలన్న మరో విద్యార్థినిని అభినందించిన మంత్రి
### మహిళలను కించపరిచే పదాలు వాడొద్దని లోకేశ్ పిలుపు




శ్రీ సత్యసాయి జిల్లా, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆర్డినేటర్, నేటి శుభోదయ ) ::: తన తండ్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భోజనం చేసిన ప్లేటును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్వయంగా తీసి తన వినమ్రతను చాటుకున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఈ ఘటన అందరి దృష్టిని ఆకర్షించింది. తండ్రి పట్ల కుమారుడిగా, ముఖ్యమంత్రి పట్ల మంత్రిగా ఆయన చూపిన గౌరవం అక్కడున్న వారిని ఆకట్టుకుంది. వివరాల్లోకి వెళితే.. కొత్తచెరువు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం వారు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సహపంక్తి భోజనంలో సీఎం, మంత్రులతో పాటు విద్యార్థులు ఒకేచోట కూర్చొని భోజనం చేయడం ప్రత్యేకంగా నిలిచింది. భోజనం ముగిసిన తర్వాత, చంద్రబాబు లేవగానే ఆయన తిన్న ప్లేటును లోకేశ్ స్వయంగా తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించారు. 9వ తరగతి చదువుతున్న సి. అంజలి అనే విద్యార్థిని, ఆమె తల్లి రాధమ్మను పలకరించి వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తాను డాక్టర్ కావాలనుకుంటున్నానని అంజలి చెప్పగా, ఆమె చదువుకు తాను అన్ని విధాలా అండగా ఉంటానని లోకేశ్ భరోసా ఇచ్చారు. అదేవిధంగా, ఇస్రో శాస్త్రవేత్త కావాలనే లక్ష్యంతో ఉన్న బిందుప్రియ అనే మరో విద్యార్థినిని ఆయన అభినందించారు. ఇటీవలి కేబినెట్‌లో 'ఏపీ స్పేస్ పాలసీ'కి ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తుచేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో మార్పు రావాలంటే మహిళలను కించపరిచే పదజాలాన్ని ప్రతి ఒక్కరూ మానుకోవాలని ఈ సందర్భంగా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్లక్ష్య వైఖరి వహిస్తున్న సంబంధిత అధికారులు

### గ్రామంలో త్రాగునీరు ఇవ్వండి గ్రామ ప్రజల వేడుకోలు



యాడికి జూలై 10 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) మండల పరిధిలోని పిన్నేపల్లి గ్రామంలో తాగునీటి కష్టాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. మండలంలో పూర్తిగా నీరు అందివ్వలేక విఫలం అవుతున్న పంచాయతీ అధికారులు తీరుకు నిరసనగా పిన్నేపల్లి గ్రామస్తులు



గురువారం ఉదయం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మెయిన్ బజార్ లోని పంచాయతీ కార్యాలయం ఎదురుగా మెయిన్ రోడ్డుపై ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించి అధికారుల తీరుకు నిరసన వ్యక్తం చేశారు.పిన్నేపల్లి గ్రామంలో సాగునీటి సమస్య కష్టాలు వేసవి నుండి తరచుగా వేదిస్తున్నాయి. గ్రామంలో ప్రజలు పనులు మానుకొని నీళ్లు ఎప్పుడు వస్తాయి అని ఎదురుచూస్తూ ఇంటికి, వాడుకోవడానికి నీరు లేక ఇబ్బందిగా ఉంది అని తెలిపారు. పశువులకు త్రాగునీరు ఇవ్వడానికి కూడా నీళ్లు లేని పరిస్థితి, ఎన్నిసార్లు పంచాయతీ ఆఫీసు చుట్టూ తిరిగిన పట్టించుకోని అధికారులు పొట్ట నింపుకోవడానికి కూలిపనులకు వెళితే కానీ పూట గడవని కొన్ని కుటుంబాలు నీటి కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. ఎన్నిసార్లు ఎదురుచూసిన నీరు వచ్చే పరిస్థితి లేదు గ్రామ ప్రజలు తెలిపిన మేరకు మాకు ఇప్పటికైనా సంబంధిత అధికారులు మా పిన్నేపల్లి గ్రామాన్ని గుర్తించి పిన్నేపల్లి గ్రామంలో కచ్చితంగా త్రాగునీరు అందించాలని పంచాయతీ అధికారులను గ్రామస్తులు కోరారు..



### పిన్నేపల్లిలో తాగునీటి సమస్యకు పరిష్కారం

### తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా

రెండు రోజుల్లో నూతన పైప్ లైన్ ద్వారా గండికోట నీటిని విడుదల చేస్తామని ఈఓఆర్డి శశికళ, ఆర్ డబ్ల్యూ ఎస్ జేఈ దేవా, మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు పిన్నేపల్లి వాసులకు తెలిపారు. సమస్య పరిష్కారం కావడంతో పిన్నేపల్లి వాసులు హర్షం వ్యక్తం చేశారు.

### విజన్ హై స్కూల్ లో ఘనంగా

## మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



యాడికి జులై 10 అనంతపూర్ డిస్ట్రిక్ట్ రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని విజన్ విద్యా సంస్థల యందు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసినటువంటి తల్లిదండ్రులకు స్వాగతం పలుకుతూ విజన్ విద్యార్థులు వారి తల్లిదండ్రులకు వందన కార్యక్రమం నిర్వహించారు..



తల్లిదండ్రుల పాదాలకు నమస్కరిస్తూ రాబోవు రోజుల్లో వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటామని విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేశారు. విజన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కేవలం విద్యార్థుల యొక్క పనితీరును ఏ విధంగా ఉందో చర్చించడానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మధ్య ఒక సమన్వయ వేదికగా ఉపయోగించుకోవాలని అలాగే ప్రతి విద్యార్థి మీద ప్రతి తల్లిదండ్రులు కనీసం ఒక గంట సేపు సమయాన్ని కేటాయించి వారి బంగారు భవిష్యత్తుకు అడుగులు వేసే విధంగా చూడాలని అలాగే ఇంటిదగ్గర టీనేజ్ లో ఉన్న పిల్లల్లో ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని సెల్ ఫోన్ ఉపయోగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించడం జరిగింది.. విద్యార్థులు ప్రవర్తనలో కలిగే మార్పులను నిత్యం గమనిస్తూ ఉండాలని భవిష్యత్తుకు మంచిగా ఉపయోగపడే పౌరులను తీర్చిదిద్దడమే మనందరి లక్ష్యమని తెలపడం జరిగింది.. పాఠశాలలో ఎటువంటి సమస్యలున్న తల్లిదండ్రులు ఉపాధ్యాయుల దృష్టికి తీసుకొని వచ్చి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలని కోరడమైనది..అలాగే తల్లిదండ్రులు మరియు విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వం తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ఏపీ గవర్నమెంట్ ఇంటిలో నలుగురు విద్యార్థులు ఉంటే 52,000, ముగ్గురు విద్యార్థులు ఉంటే 39వేల రూపాయలను అందజేశారని ఇలా ప్రతి ఇంటికి అందిందని హర్ష వ్యక్తం చేశారు..వారు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి మరియు మంత్రి లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.. తల్లికి వందనం పురస్కారం గురించి యాజమాన్యం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు తల్లిదండ్రుల ద్వారా బహుమతులను ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు మరియు విజన్ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది...



## యాచారం మండలం నూతనంగా ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక

### ఆటో డ్రైవర్ల బాధకసాధకాలు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవాలి



ఇబ్రహీంపట్నం జూలై 10 ( నేటి శుభోదయ): యాచారం మండలకేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆటో స్టాండ్ లో నూతన జేండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య.. ఆటో డ్రైవర్ కార్మికుల కోసం ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, నిరుపేదల కులైసెన్స్ లు , ఇప్పించాలని కోరారు.2019 నూతన ట్రాన్స్పోర్ట్ జి వోలె అమలు చేయడం వల్ల సామాన్య ఆటో కార్మికులను కడుపుకోడుతుందని విమర్శించారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఆటో లు ఇవ్వాలని డిమాండ్ చేశారు,, ఫైనాన్స్, వేదింపులు ఆపాలని, ట్రాఫిక్ పోలీసుల చానల్లునుండి కాపాడాలని కోరారు... ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు అక్బర్, కార్యదర్శి యాదగిరి.కోప్పుల శంకర్, జంగయ్య, అశోక్, వెంకటేష్, శ్రీరాములు, శ్రీశైలం, మల్లేష్, యాదయ్య, రవి , తదితరులు పాల్గొన్నారు

## మల్బరీ సాగు చేపట్టు ం- అధిక లాభం కనికట్టు



ఖమ్మం, **(నేటి శుభోదయ):** మల్బరీ సాగు తో నిరంతరం ఆదాయాన్ని పొందవచున్నని, మల్బరీ సాగు లాభదాయకమని ఉద్యాన అధికారి ఆకుల వేణు తెలిపారు. కామేపల్లి మండలం లోని ముచెర్ల గ్రామమంలో రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన రైతు సదస్సులో పాల్గొని వివరించారు. సంప్రదాయ పంటలు కాకుండా మల్బరీ సాగు ఒక సాఫ్ట్ వేర్ ఉద్యోగి లాగా నెల నెల ఆదాయం వస్తుందని, మల్బరీ సాగులో చేపట్టవలసిన చర్యలను, ప్రభుత్వం అందించే రాయితీ లను వివరించారు. రైతులందరు లాభదాయకమైన మల్బరీ సాగు చేపట్టాలని మొక్కల పెంపకం కి, డ్రిప్ పరికరాలను ప్రభుత్వం రాయితీ పై సరఫరా చేస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి డి రాజాను మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ నాయకులు



శంషాబాద్ ప్రతినిధి.జులై, 10**(నేటి శుభోదయ):** భారత కమ్యూనిస్టు పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శి డి రాజా ని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దున్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరిఈసందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యాలయం పునర్ నిర్మాణ ప్రారంభ కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా డి రాజాని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కలిసి శంషాబాద్ మండల రాజకీయ పరిస్థితులను వారికి వివరించడం జరిగింది.

## మున్నూరు కాపు లను నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది : ఆర్జేసి కృష్ణ



ఖమ్మం , **(నేటి శుభోదయ):** మున్నూరు కాపు లను నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది అని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు. సంఘం 27వ డివిజన్ నూతన కమిటీ ఆద్వర్యంలో ఆత్మీయ సమావేశం శ్రీనివాస నగర్ లో జరిగింది.ఈ సమావేశానికి కృష్ణ అతిధి గా హాజరై మాట్లాడారు.జనాభాలో సింహ భాగం ఉన్న మున్నూరు కాపు లకు రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని కోరారు.లేని యెడల తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది అని



అన్నారు.మరో సీనియర్ నాయకులు కొత్తా సీతారాములు మాట్లాడుతూ మున్నూరు కాపు లకు సముచిత స్థానం కల్పించిన వారికే తమ మద్దతు ఉంటుందని అన్నారు.ఈ దిశగా వారు ఐక్యం గా ముందుకు సాగబోతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మెంతుల శ్రీశైలం,మలిశెట్టి వెంకటేశ్వర్లు,కనకం జనార్దన్,యర్రా అప్పారావు,తోట వీరభద్రం , మాటేటి రవి,డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మూగల శ్రీనివాస్, వాకా నవీన్, కోశాధికారి బండారు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల సాగు లాభదాయకం : మధుసూదన్




ఖమ్మం, **(నేటి శుభోదయ):** ఉద్యాన పంటల సాగు లాభదాయకమని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి యం.వి.మధుసూదన్ తెలిపారు. పెనుబల్లి మండలం లోని గంగదేవిపాడు, అగ్రహారం గ్రామాలోని ఉద్యాన పంటలను పరిశీలించారు. గంగదేవిపాడు లో సాగుచేస్తున్న కూరగాయలు, పండ్లు, ఆయిల్ పామ్



తోటలు చూసి సంప్రదాయ పంటలు కాకుండా వైవిధ్యమున్న పంటలు సాగు చేస్తూ లాభాలు గడుస్తున్న రైతులను అభినందించారు. తర్వాత కూరగాయల సాగులో చేపట్టవలసిన చర్యలను, ప్రభుత్వం అందించే రాయితీ లను వివరించారు. రైతులు సంఘటితంగా ఉండి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ నీ ఏర్పాటు చేసుకుంటే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వం ల నుండి ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు. అనంతరం అగ్రహారం లో చేపట్టిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ లో పాల్గొని రైతులందరు లాభదాయకమైన ఆయిల్ పంట సాగు చేపట్టాలని మొక్కల పెంపకం కి మరియు డ్రిప్ పరికరాలను ప్రభుత్వం రాయితీ పై సరఫరా చేస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి నగేష్, ఆయిల్ ఫెడ్ అధికారి శంకర్, ఫీల్డ్ ఆఫీసర్ నాగలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## చిల్లపల్లిలో బొట్ల శంకరయ్య స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్

### మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్



మంథని, జులై-10 (నేటిశుభోదయ): మంథని మండలం, చిల్లపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొట్ల ప్రవీణ్ తండ్రి బొట్ల శంకరయ్య స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్.రాష్ట్ర ఐటీ పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆశీస్సులతో ఈ క్రికెట్ టోర్నమెంట్ మంథని మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ టీం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి బెస్తపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మేడి నరేష్, గాజులపల్లి ఉపసర్పంచ్ దాడి క్రాంతికుమార్, సిరిపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కపాక శ్రావణ్, దుబ్బపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుమ్మరి గణేష్, గుంజపడుగు యూత్ అధ్యక్షులు మబ్బు శ్రీనివాస్, సూరయ్యపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రు విజయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బూడిద రమేష్, ఫహీం, వినయ్, అయితా సదన్, మంథని యూత్ కాంగ్రెస్ నాయకులు, చిల్లపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గిరిజన గ్రామాల కన్నీటి గోస పట్టించుకోరా...?

### వర్షాకాలం వస్తే విద్యార్థుల చదువు ఆగమ్య గోచర్యంగా మారింది...?
### ప్రభుత్వాలు మారుతున్నాయి పాలకులు అధికారులు మారుతున్నారు తప్ప గిరిజన గ్రామాల్లో పరిస్థితి మాత్రం ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉంది
### ఒకవైపు రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగుతుందని చెప్పే పాలకులు గిరిజన గ్రామాల్లో ఎన్నో ఏండ్లుగా మౌలిక సదుపాయాల కల్పనలో విఫలం అవుతూనే ఉన్నారు



ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని సారపాక గ్రామపంచాయతీ శ్రీరాంపురం ఆదివాసి గిరిజన గ్రామంలో



చిన్నారులకు విద్యపై మక్కువ ఉన్నా రహదారి లేక నానా కష్టాలు పడుతున్నారు. సుమారు 30 సంవత్సరాలుగా నివాసముంటున్న గిరిజనులు బతుకులుకు దీర్ఘకాలిక కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఎన్నికల సమయంలో వచ్చి అభివృద్ధి బాటలు వేస్తాం అని చెప్పడం తప్ప వసతుల కల్పన జరగట్లేదని వాదన వినిపిస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజన ప్రాంత ప్రజల అవస్థలు అన్నీ ఇన్ని కావు. క్షణమెక యుగంలా బతుకులు దుర్భరమైన జీవితం అక్కడి గిరిజన ప్రజలు గడుపుతున్నారు. పట్టించుకోవాల్సిన పాలన వ్యవస్థ నిర్లక్ష్యం పాలకుల కల్లబొల్లి మాటలతో ఓట్లు వేసే అంతవరకు మీ గ్రామానికి అన్ని సదుపాయాలు కల్పిస్తాం అని చెప్పి ఓట్లు వేసినంక గిరిజన గ్రామాలను పట్టించుకునే పరిస్థితి లేదు. గిరిజన గ్రామాలలో అభివృద్ధి కుంటుపడింది, సారపాక పంచాయతీ లోని శ్రీరాంపురం ఎస్టి కాలనీ గిరిజన పల్లె గత ముప్పై సంవత్సరాలుగా రహదారి కరెంటు మౌలిక వసతుల కోసం ఎదురుచూస్తోంది. అక్కడి గిరిజన విద్యార్థులు వర్షాకాలం వస్తే మా పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక గ్రామం లో ఎవరికైనా జబ్బు చేస్తే డోలు కట్టుకొని తీసుకెళ్లినవలసిన పరిస్థితి ఏర్పడుతుందని, వర్షాకాలంలో అనారోగ్య సమస్యలు వస్తే హాస్పిటల్ కి వెళ్లాలన్న సరైన దారి లేక నానా అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు పాలకులను వేడుకుంటున్నారు. శ్రీరాంపురం ఎస్టీ కాలనీల్లో గ్రామంలోని విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీరాంపురం వెళ్లాల్సి ఉంటుంది.



అయితే, వర్షాకాలం వచ్చిందంటే ఈ దారి నరకప్రాయంగా మారుతోంది. సరైన రహదారి లేకపోవడంతో చిన్నారులు బురదమయమైన దారుల్లో నానా అవస్థలు పడుతూ పాఠశాలకు చేరుకుంటున్నారు. ఒక్కోసారి వర్షాలు తీవ్రమైతే, మార్గం పూర్తిగా మూసుకుపోయి విద్యార్థులు పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఒకరోజు వెళితే రెండు రోజులు ఇంటి వద్ద ఉంటున్నామని విద్యార్థులు వాపోతున్నారు. శ్రీరాంపురం ఎస్టి కాలనీ గిరిజనులు ఈ సమస్యపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం రహదారిని తక్షణమే ఏర్పాటు చేసి, విద్యార్థుల కష్టాలను తీర్చాలని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న ఈ గిరిజన గ్రామానికి కనీస రహదారి సౌకర్యం కల్పించకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి శ్రీరాంపురం గ్రామానికి మెరుగైన రహదారిని నిర్మించి, విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆటంకాలు లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. మా ప్రాణాలంటే గిరిజన మంత్రులకి గాని, అధికారులకు గానీ గిరిజన సంఘాలు సైతం పట్టి పట్టినట్లుగా ఉండటం చాలా బాధగా ఉందని పలువురు కన్నీరు పెట్టుకుంటున్నారు. బతుకు తెరువు కోసం పొట్ట చేత పట్టుకొని సుమారు 30 సంవత్సరాల క్రితం సారపాక ప్రాంతంకు వచ్చి కూలి నాలి చేసుకొని జీవనం సాగిస్తున్న తమకు కష్టాలు వచ్చినప్పుడు పట్టించుకునే నాయకుడే కరువయ్యాడని ఆవేదన చెందుతున్న గిరిజనులు. నాయకులకు మా ఓట్లు తప్ప మా సమస్యలు పట్టవు, అధికారులకు మా కన్నీటి గోస పట్టించుకోరు, తమ పిల్లల భవిష్యత్తు తమలాగా ఉండకూడదని మంచి చదువులు చదివిద్దామని ఆశతో ఎదురుచూస్తున్న చదువు మాత్రం ఆమడ దూరంలో ఉండి వెక్కిరిస్తుందని అయినా కష్టపడి నడక ప్రయాణం సాగించిన చదువు పూర్తిస్థాయిలో అందటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామానికి సరైన వసతులు ఉండవు వర్షాకాలం బురద కనీసం ద్విచక్ర వాహనం కూడా ప్రయాణించలేని దుస్థితిలో రహదారి ఉండటం సుమారు రెండు కిలోమీటర్ల దూరం కాలినడకతో



ప్రయాణం చేయడం మాకు తప్పని తిప్పలుగా మారాయని మా తలరాతలు ఇంకా ఎప్పుడు మారతాయని గ్రామస్తులు మొరపెట్టుకుంటున్నారు. అర్ధరాత్రి వేళ ఏ వ్యక్తికైనా ప్రమాదం వస్తే ఆ వ్యక్తిని బ్రతికించుకోవడానికి నాన్న అవస్థలు పడాల్సి వస్తుందని కనీసం రోడ్డు సౌకర్యం, మరోవైపు కరెంటు కూడా లేక అనేక ఇబ్బందులుపడుతున్నాం అంటున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా,



ప్రభుత్వాలు మారుతున్న, అధికారులు మారుతున్న తమ సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సామెతగా ఉన్నాయనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతి నిధులు దృష్టి సారించి తమ గ్రామం లో ఉన్న సమస్యలను పరిష్కరించిగ్రామానికి రోడ్డుసౌకర్యం,పాఠశాల, విద్యుత్తు, మంచినీరు, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆ గిరిజన గ్రామం గొంతెత్తి వేడుకుంటుంది.

## గురు పౌర్ణమి సందర్భంగా రౌతు పాలెం లో సాయినాధుని దర్శించుకున్న ముద్రగడ గిరిబాబు



కాకినాడ జిల్లా/ప్రత్తిపాడు, జూలై 10 (నేటి శుభోదయ): గురు పౌర్ణమి సందర్భంగా సాయినాధుని ఆలయాలలో భక్తులతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.సాయినాధుని పర్వదినం గురువారం కావడంతో భక్తులు ఉదయం నుండి ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలతో పూజలు నిర్వహించారు. మండలంలోని రౌతుపాలెం గ్రామంలో సాయినాధుని ఆలయంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సమాజంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామాల్లో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుంది అన్నారు. అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం



అభినందనీయమన్నారు. ప్రతి ఏడాది ఇటువంటి అన్నదాన కార్యక్రమాలను, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి నాని, జల్లిగంపల ప్రభాకర్, రామిశెట్టి వీర్రాజు, గొల్లపల్లి కాశీ విశ్వనాథ్, శిగిరెడ్డి శ్రీనివాస్, గుణ్ణం వెంకటరమణ , నేదుళ్ళ శ్రీనివాస్, లొండ బాబు, దేవర రమేష్, తదితరులు పాల్గొన్నారు

## పారుపల్లి ప్రసాద్ కి ఘనంగా నివాళులు అర్పించిన మాజీ మంత్రి వర్యులు సంభాని చంద్రశేఖర్, బంధువులు మిత్రులు



ఖమ్మం ,**(నేటి శుభోదయ):** దివంగత పారుపల్లి సత్య నారాయణ ప్రసాద్ ( లంబూ ప్రసాద్) అంతిమ యాత్ర ఖమ్మం నగరంలో గల వీడియోస్ కాలనీ, ఇల్లందు క్రాస్ రోడ్, జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ మీదుగా కాల్వొడ్డు శ్మశాన వాటికకు చేరుకొంది. ప్రసాద్ పార్థీవ దేహానికి పట్టణ ప్రముఖులు, బంధువులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు సంభాని చంద్రశేఖర్, పువ్వాడ అజయ్ కుమార్ సెక్రటరీ చిరుమామిళ్ళ రవి కిరణ్ పాల్గొని వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం జూబ్లీ క్లబ్ మాజీ కార్యదర్శి, అడ్వకేట్ పోట్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరుగగా పట్టణ ప్రముఖులు ప్రసాద్ బాబాయిలు డాక్టర్ గోర్కీ, కమల మెడికల్స్ యజమాని పారుపల్లి చిరుకందు, పారుపల్లి సాహు, కృష్ణా హెూటల్






రాము, కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, బిఆర్ ఎస్ నాయకులు సిరిపురపు సుదర్శన్, బత్తుల మురళి, పైడిపల్లి సత్యం నారాయణ, పిల్లి శేఖర్, కామ్రేడ్ వెంకటేశ్వరరావు, ట్రెసరీ రిటైర్డ్ ఉద్యోగి బొగ్గారపు కోటేశ్వరరావు, శరత్, అంబటి పుడి ప్రసాద్, కోదాటి గిరి, వంగవీటి శ్రీను, ఎలిమినేటి రమణ, మిత్రులు టి ఎన్ జి ఓస్ నాయకులు దుర్గ ప్రసాద్, జయరాజ్, ఐటిడిఎ నాగరాజు దేవర, కాంగ్రెస్ నాయకులు ఫరీద్ ఖాద్రి, హరి పట్నాయక్, అపార్మెంట్ వాసులు ఆళ్ళ వెంకటేశ్వరావు, ఏఆర్కే రాజు, ఆద్య హాస్పిటల్ పామర్తి వాసు, కేవిస్ నాయుడు, జూబ్లీ క్లబ్ సీనియర్ సభ్యులు షటిల్ ప్లేయర్ వెంకటేశ్వరావు, రిటైర్డ్ సమాచార శాఖ అధికారి కొండపల్లి జగన్ మోహనరావు, జూబ్లీ క్లబ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రసాద్ కుమారుడు బస్వంత్ చౌదరి అంత్యక్రియలు నిర్వహించారు.

## మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



కాకినాడ జిల్లా,జగ్గంపేట జులై 10 (నేటి శుభోదయ): రాష్ట్ర ప్రభుత్వం జులై 10నఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం గండేపల్లి %% రాగంపేట గ్రామంలో మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఎంపీపీ స్కూల్లో ఘనంగా ప్రారంభమైనది. ముందుగా ఈ కార్యక్రమం సర్వేపల్లి రాధాకృష్ణ సరస్వతి పూజతో ప్రార్థనతో తల్లిదండ్రులు ఉపాధ్యాయ ఆత్మీయ సమావేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జెడ్ రాగంపేట గ్రామ సర్పంచ్ కందుల చిట్టిబాబు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జెడ్ రాగంపేట సొసైటీ చైర్మన్ కందుల కొండయ్య చౌదరి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ఏర్పాటు చేయడానికి ఈరోజు తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ ఆత్మీయ సమావేశాల ద్వారా తల్లిదండ్రులకి ఉపాధ్యాయు లు పిల్లల విద్యకు సంబంధించి దగ్గర సంబంధాలు ఏర్పడతాయని విద్యలో పిల్లలు ఏ స్థాయిలో చదువుకుంటున్నారో తెలుసుకోవచ్చున్న ఆశయంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంచి చదువు నేర్పించడం వల్ల ఫలితాలను పిల్లల సాధించిన పట్ల అభినందించారు. భవిష్యత్తులో కూడా తల్లిదండ్రుల కలలను నిజం చేయడం కోసం ఉపాధ్యాయులు మంచి చదువు అందించి మరింత గుర్తింపును పాఠశాలకు తీసుకురావడానికి కృషి చేయాలని కోరరు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ. వీఆర్వో. తెలుగుదేశం పార్టీ నాయకులు ఉండవల్లి వరప్రసాద్. కురుకూరి శ్రీనివాస్. కురుకూరి సురేంద్ర. బొడ్డు రాంబాబు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి ఐక్యత అవసరం : చల్లా వంశీచంద్ రెడ్డి



ఖమ్మం,**(నేటి శుభోదయ):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతానికి ఐక్యత ఎంతో అవసరం అని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర నేత చల్లా వంశీ చంద్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన గురువారం ఖమ్మం కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సి డబ్ల్యూ సి శాశ్వత ఆహ్వానితులు, మాజీ ఏ ఐ సి సి కార్యదర్శి, మాజీ శాసనసభ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి చల్లా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలని



పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, మహబూబాబాద్ ఇంచార్జి పోట్ల నాగేశ్వరరావు, ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గ ఇంచార్జి చక్కిలం రాజేశ్వరరావు, వైరా, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి దైదా రవీందర్, అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి పెసర మహిపాల్ రెడ్డి,సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు మట్టా రాగమయి,ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్, సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, టి పి సి సి ప్రధాన కార్యదర్శులు కట్ల రంగారావు,మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, టి పి సి సి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్,జెర్రిపోతుల అంజనీ కుమార్,కార్పొరేటర్ మహ్మద్ రఫీదాబేగం ముస్తఫా తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోనే అధిక లాభాలు



వేంసూర్,(నేటి శుభోదయ): వేంసూర్ మండలం కొత్తూరు గ్రామం లో మండల ఉద్యాన అధికారి శ్రావణి రైతులతో నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆయిల్ పామ్ సాగుతోనే అధిక లాభాలు సాధించవచ్చు అని పేర్కొన్నారు. మొదటి మూడు సంవత్సరాల పాటు కంది,వేరు శెనగ,కూరగాయ పంటలు,నువ్వులు వంటి పంటలు వేసుకోవచ్చు. ఆయిల్ పామ్ పంటకు ఇబ్బంది కలగకుండా మొక్క చుట్టూ పాదు చేసి వరుసల మధ్యలో అంతర పంటలు చేస్కోవాలి. మొక్క కొమ్మలు నరకటం చెట్టు మొదట్లో కట్టడం వంటివి చేయరాదు. ఎరువులు, నీటి యాజమాన్యం పాటించాలి. ప్రతి ఆరు నెలలకు ఒకసారి బోరాన్ మరియు మెగ్నీషియం మొక్కలకు వేసుకోవాలి. అంతే కాక ఉద్యాన శాఖ తరుపున అందిస్తున్న ఇతర రాయితీలు వినియోగించుకోవాలని ఎం ఐడిహెచ్ పథకం కింద కూరగాయలకు ఉన్న రాయితీ వినియోగించుకుని కూరగాయల పంటలు సాగు పెంచాలని రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూల్లో చదివిన వారే ఇప్పుడు ఉన్నత శిఖరాలు లో ఉన్నారు..

హెచ్ఎం కోడి శ్రీనివాసరావు






కాకినాడ జిల్లా/ప్రత్తిపాడు, (నేటి శుభోదయ): ప్రభుత్వ స్కూల్లో విద్యను అభ్యసించిన ఎందరో ఉన్నత శిఖరాలకు అధిరోహించారని పెద్దపాలెం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కోడి శ్రీనివాసరావు అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆత్మీయ సమావేశం గురువారం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశంలో పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలు ప్రభుత్వ బడులేనన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యనభ్యసించిన ఎందరో ఉన్నత శిఖరాలను అధిరోహించారని గుర్తు చేశారు. అయితే ఆధునిక పోకూడలతో సర్కారీ బడులను విద్యార్థుల తల్లిదండ్రు నిర్లక్ష్యంగా చూస్తున్నారన్నారు. అధ్యాపకులు కూడా తల్లిదండ్రుల సమన్వయంతో ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. తామంతా గవర్నమెంట్ స్కూల్లోనే విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకున్నామని విద్యార్థులకు తెలిపారు. అలాగే స్కూల్లో తల్లికి పేరుతో మొక్కలు నాటారు. తల్లిదండ్రులకు విద్యార్థులు పాదాభివందనాలు చేశారు. విద్యార్థులతో కలిసి తల్లితండ్రులు మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో దేవర రమేష్, రీసు సత్తిబాబు, కు0డల అప్పారావు, స్కూల్ చైర్మన్, పాఠశాల అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# పాత నేరస్తుడి అరెస్ట్

బంగారు ఆభరణాలు రికవరీ




ఖమ్మం,(నేటి శుభోదయ): నగరంలోని రేవతి సెంటర్ కు చెందిన పాత నేరస్తుడు దొన్ వాన్ ప్రేమ్ కుమార్ ను అరెస్ట్ చేసినట్లు ఖమ్మం టూ టౌన్ సిఐ బాలకిషన్ తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా ఇళ్ళల్లో దొంగతనాలు చేస్తూ అనేక సార్లు జైలు కు వెళ్ళి వచ్చాడు. తిరిగి ఈ సంవత్సరం ఖమ్మం టూ టౌన్ పరిధిలో జనవరి నెలలో మామిళ్ళగూడెం, వెంకటేశ్వర స్వామి గుడిలో కొంత నగదు, ద్వారకా నగర్ లో ఒక ఇంట్లో రాత్రి పూట దొంగతనం చేసి బంగారు వస్తువులు దొంగిలించాడన్నారు. ఏప్రిల్ నెలలో సర్దార్ పటేల్ స్టేడియం వద్ద ఒక వ్యక్తి నడిచి వెళ్తుండగా అతని వద్ద గల రెండు బంగారు ఉంగరాలను దొంగిలించాడని తెలిపారు. ఫిబ్రవరి లో ఖానాపురం హవేలీ పరిధి వరదయ్య నగర్ లో ఒక అపార్ట్ మెంట్ లో బంగారు వస్తువులను దొంగిలించాడని అట్టి వ్యక్తి ని బైపాస్ రోడ్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పద సంతరిస్తున్న ప్రేమ్ కుమార్ ని అదుపులోకి తీసుకుని విచారించగా చోరీల విషయం బయటపడిందని సీఐ తెలిపారు. అతని నుంచి రూ. 7,50,000/- ల విలువచేసే 155 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు.

# సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపిగా మహేష్ బాధ్యతలు



ఖమ్మం,(నేటి శుభోదయ): ఖమ్మం సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపిగా టి. మహేష్ గురువారం భాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయం లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు.

# ఐఐఐటీ లో డొంకేశ్వర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 27 మంది ఎంపిక కావడం అభినందనీయం

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: జులై 10(నేటి శుభోదయ): ఐఐఐటీ లో ఆర్మూర్ నియోజకవర్గం డొంకేశ్వర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి 27 మంది విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు బైండ్ల ప్రశాంత్ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బైండ్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో డొంకేశ్వర్ మండల కేంద్రం లో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు 27 మంది ఐఐఐటి లో సీట్లు సంపాదించినా సందర్భంగా వారికి శాలువాలతో సన్మానించారు.అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ బడులలో చదివే పేద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందిస్తూ వారి ఎదుగుదలకు తొడ్పాటు అందిస్తున్నరు అని అన్నారు. కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమేష్ రెడ్డి,యువజన కాంగ్రెస్ ఉమ్మడి మండల అధ్యక్షులు గుండు హరీష్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బానోత్ సుమన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరిదాస్,వైఎస్ గంగాధర్,నాగరాజు,అశోక్ యూత్ కాంగ్రెస్ నాయకులు గోపి,శివ శంకర్,వంశీ,కిషోర్, శ్యామ్,వెంకటేష్,చింటూ, సుధాకర్,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం

పకడ్బందీగా సంస్థాగత నియామకాలు

యువకులకూ ప్రాధాన్యత కల్పిస్తాం

సిడబ్ల్యూసి ఆహ్వానితులు చల్లా వంశీ చంద్ రెడ్డి



ఖమ్మం,(నేటి శుభోదయ): కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందని అందరికీ సమన్యాయమే కాంగ్రెస్ ప్రధాన సిద్ధాంతమని సిడబ్ల్యూసి శాశ్వత ఆహ్వానితులు, మాజీ ఏఐసీసీ కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు ప్రతి పోలింగ్ బూత్లో కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. పోలింగ్ స్థాయిలో పోలింగ్ బూత్ కమిటీ, గ్రామ శాఖ, మండల శాఖ,జిల్లా శాఖ అన్ని స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేసుకొని ఈ కమిటీలను బలోపేతం చేయబోతున్నామని అన్నారు. అందుకు గాను 2025 సంవత్సరాన్ని సంస్థాగత సంవత్సరంగా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. దానిలో భాగంగా గుజరాత్ ను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోని పూర్తి చేయడం జరిగింది అని అన్నారు .ప్రతి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నియామకం కోసం స్వయంగా రాహుల్ గాంధీ గుజరాత్ వెళ్లి ప్రతి జిల్లాకు ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి స్థాయి వాళ్లను కూడా ప్రతి జిల్లాకి ఒకరని పంపించి అక్కడ ఉన్నటువంటి కార్యకర్తలతోటి నాయకులతోటి ప్రతి ఒక్కరితో మాట్లాడి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను నియమించడం జరిగింది అని అన్నారు. నాతోపాటు ఇంకా 9 మందిని ప్రతి ఒక్కరిని ఒక్కొక్క ఉమ్మడి జిల్లాకు వ్యవహారాలను చూడడానికి మండల కమిటీలు మండల అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ కమిటీలను ఆ నియామకాలని పర్యవేక్షించడానికి తనను కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాకి ఇన్చార్జిగా నన్ను పంపించడం జరిగిందని అన్నారు. వివిధ కార్పోరేషన్లు వివిధ గవర్నమెంట్ డైరెక్టర్లు మెంబర్లకు సంబంధించినటువంటి నియామకాలు రాష్ట్ర స్థాయిలో పూర్తి చేయడానికి ఈ జిల్లా నుంచి ప్రతిపాదనలు 12వ తారీకు వరకు పిసిసి అధ్యక్షులకు పంపించాలని తెలిపారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ముఖ్యమైన నాయకులతో చర్చించి కాంగ్రెస్ పార్టీ కోసం ఎవరైతే కష్టపడి పనిచేస్తున్నారు. మొన్న జరిగినటువంటి శాసనసభ ఎన్నికల్లో మొన్న జరిగినటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరెవరు ఎంత ప్రభావం చూపించగలిగినారు ఎవరు కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ఉపయోగపడ్డారు కాంగ్రెస్ పార్టీకి ఎప్పటినుంచి సేవ చేస్తున్నారు అనేది చర్చించి ప్రతి నియోజకవర్గం నుండి రెండు పేర్లకు తగ్గకుండా ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని అన్నారు. మండల,జిల్లా స్థాయి కమిటీలకు సంబంధించి 15వ తారీకు లోపు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇవాళ అధికారంలో ఉందంటే దానికి ముఖ్య కారణం ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు,కార్యకర్త కష్టమే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వల్ల కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉందనీ, మరి ముఖ్యంగా గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని గ్రామస్థాయిలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పెట్టినటువంటి కష్టాలను ఓర్చుకొని దేనికి అదరకుండా బెదరకుండా కష్టపడి గ్రామస్థాయి కార్యకర్తల వల్ల కాంగ్రెస్ పార్టీలో అధికారం లో ఉందని వారిని గౌరవించుకునే బాధ్యత ఉందని అన్నారు. అంతేకాకుండా జిల్లా కాంగ్రెస్ కమిటీ, నగర కాంగ్రెస్ కమిటీ, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏవైతే ఉన్నాయో వాటిని పూర్తిగా సమీక్షించి నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీలను ప్రతిపాదించబోతున్నామని అన్నారు. ఈ కమిటీ అధ్యక్షులకు సంబంధించి జిల్లా కమిటీ అధ్యక్షులకు కనీసం ఐదు సంవత్సరాలు పార్టీలో కష్ట పని చేసిన వారై ఉండాలని, మండల కమిటీ అధ్యక్షులకు కనీసం మూడు సంవత్సరాలు పార్టీలో విధేయతగా ఉండాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన వారినీ 50 శాతానికి తగ్గకుండా అందరికీ సమన్యాయం చేయబోతున్నామని అన్నారు. ప్రజాస్వామ్యంలో యువత ఎంతో కీలకమని ఆనాడే రాజీవ్ గాంధీ 21 ఏళ్ల ఉన్న వయోజన ఓటు హక్కును 18 సంవత్సరాలకు మార్చిన ఘనత కాంగ్రెస్కు ఉందని నేడు అదే సిద్ధాంతాన్ని ఫాలో అవుతున్నామని అన్నారు సంస్థ గత బలోపేతంలో యువతకూ తగు ప్రాధాన్యత ఇవ్వబోతున్నట్లు తెలిపారు. 12వ తారీకు వరకు జిల్లాలోనే ఉంటానని ఎవరైనా తనని కలవడానికి వీలుగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయ తలుపులు ఎప్పుడు తెరిచి ఉంటాయని తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నాయకుడు సంస్థాగత బలోపే దానికి కృషి చేయాలని సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి,మహబూబాబాద్ ఇంచార్జి పోట్ల నాగేశ్వరరావు, ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గ ఇంచార్జి చక్కిలం రాజేశ్వరరావు, వైరా, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి దైదా రవీందర్,అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి పెసర మహిపాల్ రెడ్డి,సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీమతి మట్టా రాగమయి,ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్, సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, టి పి సి సి ప్రధాన కార్యదర్శులు కట్ల రంగారావు,మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, టి పి సి సి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్,జెర్రిపోతుల అంజనీ కుమార్,కార్పొరేటర్ మహ్మద్ రఫీదాబేగం ముస్తఫా తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న మంత్రి లోకేష్ కు ధన్యవాదాలు

గుడివాడ ఎమ్మెల్యే వెనిగళ్ల రాము

గుడివాడ నియోజకవర్గ పరిధిలోని రుద్రపాక జూనియర్ కళాశాలలో మెగా పీటీఎంలో పాల్గొన్న....

ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి....

మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే రాము

స్వేచ్ఛగా చదువుకొని...

పిల్లలు దృఢంగా ఎదగాలి: ఎమ్మెల్



గుడివాడ, జులై 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న మంత్రి లోకేష్ కు గుడివాడ ఎమ్మెల్యే వేనిగండ్ల రాము ధన్యవాదాలు తెలిపారు. విద్యాసంస్థల గేట్ల వరకే పరిమితమైన తల్లిదండ్రులను పిల్లల భవిష్యత్తులో భాగస్వామ్యం చేయడం గొప్ప కార్యక్రమం అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశంలో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. నందివాడ మండలం రుద్రపాక జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రదర్శనలు తిలకించిన అనంతరం మెగా పీటీఎం సమావేశంలో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, పలువురు తల్లిదండ్రులు, అధ్యాపకులు పలు అంశాలపై మాట్లాడారు. ఎమ్మెల్యే రాము మాట్లాడుతూనేటి సమాజంలో విద్యాసంస్థలు మనకు దూరంగా వెళ్లిపోయాయనీ, విద్యా సంస్థల గేట్ల వరకే తల్లిదండ్రులు పరిమితం అయ్యారని ఆయన అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులకు భాగస్వామ్యం కల్పించడం గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు.ఇలాంటి సమావేశాల ద్వారా పిల్లల చదువు గురించి తల్లిదండ్రులకు చెప్పడం ద్వారా... విద్యార్థికి మరింత స్వేచ్ఛగా చదువు చెప్పి విద్యాబుద్ధులు నేర్పేందుకు ఉపాధ్యాయులకు మరింత అవకాశం లభిస్తుందని ఎమ్మెల్యే రాము అన్నారు. తెలుగువారికి0 స్వతహాగా నైపుణ్యం ఉంటుందని, ప్రపంచవ్యాప్తంగా ఐటీ నిపుణుల్లో అత్యధిక శాతం తెలుగు వారే కావడం గర్వకారణం అన్నారు. అమెరికా లాంటి కొన్ని దేశాల్లో ఐటీ సంస్థల్లో తెలుగులో సమావేశాలు నిర్వహిస్తున్నారంటే తెలుగువారి సత్తా ఏంటో అర్థం అవుతుందని ఆయన అన్నారు. పిల్లలు స్వేచ్ఛగా చదువుకుంటూ, ఎలాంటి సమస్యలు వచ్చిన ఎదుర్కొనేలా దృఢంగా ఎదగాలని, లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఎమ్మెల్యే రాము అన్నారు.ప్రైవేటు స్కూల్లకు దీటుగా , ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందేలా మంత్రి లోకేష్ తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఎమ్మెల్యే రాము అన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులకు ఎమ్మెల్యే రాము స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సరదాగా మాట్లాడుతూ వారితో కలిసి ఎమ్మెల్యే రాము మధ్యాహ్నం భోజనం చేశారు. మెగా పిటిఎం సమావేశంలో గుడివాడ నియోజకవర్గం టిడిపి అబ్జర్వర్ నుకాలమ్మ, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాత్రగడ్డ రవి, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు,డి.సి చైర్మన్ నానారావు, టిడిపి నాయకులు అందుగుల యేసుపాదం,ఉప్పల వెంకటేశ్వర రావు, తమ్మారెడ్డి శ్రీను, తాతినేని మురళి,కళాశాల ప్రిన్సిపల్ పీబి సాల్మన్ రాజ్, ఎంఈఓ డేవిడ్ రాజ్, అధ్యాపకులు సిహెచ్ .శ్రీనివాస్, కావూరి నిర్మల కుమార్, సందీప్, బుజ్జిబాబు, సింధూర, శాంతి కుమారి, భాగ్యలత , నిర్మల ,కానూరు వెంకటేశ్వరరావు, పీవీ నరసింహారావు,జ్యోతి, మూర్తి, లక్ష్మీ, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# లంపకలోవ హైస్కూల్ నిర్వహించే తల్లితండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఈవో రమేష్



కాకినాడ జిల్లా/ప్రత్తిపాడు, (నేటి శుభోదయ): భావితరాలకు అందించే గొప్ప వరం చదువు అని డిఈవో పి రమేష్ అన్నారు. సందర్భంగా డీఈవో మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ప్రైవేటుకు దీటుగా అన్ని వసతులు కల్పించడంతో పాటు విద్యా ప్రమాణాలు మెరుగుపరుస్తున్నామని అన్నారు. తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆత్మీయ సమావేశంలో భాగంగా మండలంలోని లంపకలోవ జిల్లా పరిషత్ హై స్కూల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ పాల్గొన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఆయన మాట్లాడారు ప్రభుత్వం విద్యాలయాల్లో కల్పిస్తున్న వసతులు, పాటిస్తున్న ప్రమాణాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అలాగే ప్రత్తిపాడు జిల్లా పరిషత్ హై స్కూల్లో తాసిల్దార్ సూర్యప్రభ, ఎంపీడీవో కుమార్ బాబు,



ఎంఈఓ రాజబాబు, ఎస్సై లక్ష్మీకాంత తదితరుల నేతృత్వంలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు . పాఠశాలల నిర్వహణ వసతులు తదితర అంశాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పించి విద్యాభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు. ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థులకు ఎంత మంది ఉంటే అంత మందికి తల్లికి వందనం ద్వారా ఆర్థిక చేయూతను ఇస్తుందన్నారు. చక్కని విద్య ద్వారా ఎంచుకున్న లక్ష్యం వైపు అడుగులు వేయాలని కోరారు. గతంలో తాము చదువుకునే సమయంలో ఉన్న వసతులు ప్రస్తుతం విద్య కోసం ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు గూర్చి వివరించారు. అనంతరం ఇటీవల షైనింగ్ అవార్డులు సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలసి భోజనం చేశారు. కార్యక్రమం అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ప్రధానోపాధ్యాయులు వాణి ప్రభ, జాన్ ప్రసాద్, విద్య కమిటీ చైర్మన్ లు, ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రు లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మా అమ్మ, మా కలెక్టరమ్మ మాకు అమ్మ గా అన్నీ తానై



ఏలూరు, దెందులూరు,(నేటి శుభోదయ): మా అమ్మ మా కలెక్టర్ అమ్మ మాకు అమ్మ గా అన్నీ తానే అయి మమ్మల్ని బాగా చూసుకుంటున్నందుకు ఈ బాలసదనంలో బాలలు గా ఉన్నందుకు మా సొంత తల్లిదండ్రులు ఎవరో మాకు తెలియకపోయినా మమ్మల్ని కన్న బిడ్డల కంటే ఎక్కువగా అవకాశం ఉన్న ప్రతిసారి మాతో ఆప్యాయంగా ఉంటూ మాకు ఏమి కావాలి మా అవసరాలు ఏమిటి మేము సంతోషంగా ఉండటానికి మాకు ఇంకా ఏమి చేయాలి అని పరితపించి పోయే మంచి కలెక్టర్ అమ్మ మాకు అమ్మగా ఉండి మా బాగోగులు అన్ని చూసుకుంటున్నందుకు మాపైన మా కలెక్టర్ అమ్మ చూపిస్తున్న ప్రేమకు మేము బాగా చదువుకుని పెద్దయ్యాక గొప్పవాళ్లుగా తయారవుతామని గురువారం మెగా పేరెంట్ టీచర్ 2.0 మీటింగునకు దెందులూరు జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్, ఎంపీ యు పి స్కూల్ ను సందర్శించిన కలెక్టర్మతో వారి భావాలను పంచుకున్న బాలసదనం చిన్నారులు వీరు అనాధలు అన్న పదాన్ని మర్చిపోయి చదువులో ముందుకు సాగటానికి వారిలో మనోధైర్యాన్ని పెంపొందింప చేయడానికి జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి బాలసదనంలోని అనాధలుగా ఉన్న ఎనిమిది మంది బాలలకు తల్లిగా వారి ప్రతి క్లాస్ కి వెళ్లి వారి క్లాస్



టీచర్స్ తో ఈ పిల్లలు కి తనే గార్డియన్ గా ఉన్నారు అనీ వారి చదువు సామర్థ్యము, ఆటపాటలలో వారి కలివిడి తనము , మిగతా పిల్లలతో ను మరియు టీచర్లతోనూ ఈ పిల్లలు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు వారికి ఉన్న ప్రత్యేక అభిరుచులు ఏమిటి వారి ఇష్టాలు ఏమిటి అని అన్నింటినీ క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవడం అయినది. తల్లికి పాదాభివందనం అంటూ బాలసదనం పిల్లలందరూ కలెక్టర్ కాళ్లకు దండం పెట్టి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఈవో యం.వెంకట లక్ష్మమ్మ , ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్,పెదపాడు సిడిపిఓ విజయలక్ష్మి జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సిహెచ్ సూర్యచక్రవేణి, దెందులూరు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ స్కూల్ హెచ్ఎం ఇతర టీచర్లు బాలసదనం సూపర్డెంట్ బేబీ సరోజినీ ఇతర టీచర్లు విద్యార్థులు వారి తల్లిదండ్రులు స్థానిక ప్రజా నాయకులు తదితరులు హాజరయ్యారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం పై సన్నాక సమావేశం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:జూలై 10(నేటి శుభోదయ): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమాలపై వివిధ పిహెచ్ సిల వైద్యాధికారులతో జిల్లాస్థాయి సన్నాక సమావేశాన్ని నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అవగాహన ర్యాలీలు నిర్వహించాలని,ఆరోగ్య ఉపకేంద్ర పరిధిలో అర్హులైన దంపతుల రిజిస్టర్లను సవరించాలని,అర్హులైన దంపతులందరికీ శాశ్వత తాత్కాలిక కుటుంబ పద్ధతులను అవలంబించేలా చూడాలని,ఈ సందర్భంగా జిల్లాలో పురుషుల కొరకు కుటుంబ నియంత్రణ చికిత్స అయిన ఎన్ ఎస్ వి/వాసక్టమీ నీ ఆర్మూర్,డిచ్పల్లి,మోర్తాడ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులైన పి పి ఐ యు సి డి, ఐయూసీడీ,అంతరా ఇంజక్షన్,ఓరల్ పిల్స్, పురుషుల కొరకు నిరోధ్ లాంటివి వాడి జనాభాను నియంత్రించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పిఓఎంసిహెచ్ డాక్టర్ సుప్రియ, పి ఓ ఎన్ సి డి డాక్టర్ సామ్రాట్ యాదవ్,డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు మరియు వివిధ పిహెచ్సి ల వైద్యాధికారులు హాజరైనారు.

## బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష సమావేశం

### వివరాలను సక్రమంగా పొందుపరచాలి ఆర్డిఓ రాజేంద్ర కుమార్ వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూలై 10(నేటి శుభోదయ): రైతు వేదిక సిరికొండ లో సిరికొండ మండలానికి సంబంధించిన బూత్ లెవెల్ అధికారులకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిజామాబాద్ రూరల్ 018 నియోజకవర్గం ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి - ఆర్డీవో నిజామాబాదు కే రాజేంద్ర కుమార్ బి ఎల్ ఓ లకు అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ తో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఫారం -6,7,6బి, 8 లను వివిధంగా వ్రాయాలి,అలాగే ఓటరు నమోదు ఎలా చేయాలి, తొలగింపులు నమోదు,బి ఎల్ ఓ రిజిస్టర్ రాయడం వంటివి శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా ఓటరు జాబితాను అప్డేట్ చేయమని తెలిపారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ రవీందర్ రావు, డిప్యూటీ తహసీల్దార్ అశ్వక్, ప్రవీణ్ కుమార్,ట్రైనర్స్ రవికుమార్,ప్రవీణ్ కుమార్, ఆర్ ఐ లు,అందరూ బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

## కోటయ్య క్యాంప్, కోనాపూర్ లలో ఇందిరా మహిళా శక్తి సంబురాలపై కళాజాత ప్రదర్శనలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూలై 10(నేటి శుభోదయ): వర్ని మండలం కోటయ్య క్యాంపు,కమ్మర్పల్లి మండలం కోనాపూర్ గ్రామాలలో గురువారం ఇందిరా మహిళా శక్తి సంబురాల కార్యక్రమాలపై కళాజాత బృందాలు ప్రదర్శనలు నిర్వహించాయి. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మహిళా సాధికారత సంబురాలలో భాగంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.పద్మశ్రీ నేతృత్వంలో సంస్కృతిక సారథి కళా బృందాలు మహిళా సాధికారత కార్యక్రమాల గురించి తమ ప్రదర్శనల ద్వారా తెలియజేశారు. వడ్డీ లేని రుణాలు,మహిళా సాధికారత,ఉచిత బస్సు ప్రయాణం,ఆరు గ్యారంటీల అమలు తదితర వాటిపై అవగాహన కల్పించారు.

## పదవ తరగతి పాస్ అయిన ప్రతి విద్యార్థిని జూనియర్ కళాశాలలో చేర్పించాలి

### ఇంటర్ విద్య బోర్డు ప్రత్యేక అధికారి ఒడ్డెన్న



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూలై 10(నేటి శుభోదయ): పదవ తరగతి పాసై ఏ జూనియర్ కళాశాలలో చేరని విద్యార్థిని,విద్యార్థులు అందరూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరేట్లుగా ప్రతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులందరూ ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జిల్లా స్పెషల్ అధికారి ఒడ్డెన్న ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా ఇంటర్ విద్యా అధికారి కార్యాలయంలో ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఇంటర్ బోర్డు నుండి వచ్చిన జిల్లా ప్రత్యేక అధికారి ఒడ్డెన్న మాట్లాడారు.పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలలో పాస్ అయిన ప్రతి విద్యార్థిని, విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం,ఇంటర్ బోర్డ్ కమిషనర్ ఆదేశాల మేరకు ఒడ్డెన్న నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో రెండు రోజుల నుండి పర్యటిస్తున్నారు.ప్రిన్సిపాల్ లు తమ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు అన్నిటిని సందర్శించి వివరాలను సేకరించాలని అన్నారు.ఏ విద్యార్థి ఎక్కడ చేరారు అనే సమాచారాన్ని తప్పనిసరిగా సేకరించాల్సి ఉంటుందని అన్నారు.ఇంకా ఏ కళాశాలలో చేరని విద్యార్థుల జాబితాను తయారు చేసుకొని వారందరినీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలను రూపొందించుకొని ఇంటింటికి తిరిగి అడ్మిషన్ చేయాల్సి ఉంటుందని అన్నారు.అడ్మిషన్ ల డేటా మొత్తం ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు నిక్షిప్తం చేయడం తో పాటు,అడ్మిషన్ ల ప్రక్రియ మొత్తం పూర్తి చేయాలని ఒడ్డెన్న ప్రిన్సిపాల్ ల ను ఆదేశించారు.అడ్మిషన్ ల సంఖ్య పెంచడంతో పాటు వంద శాతం విద్యార్థుల హాజరు ఉండేట్లు కృషి చేయాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. కళాశాలకు హాజరు కాని విద్యార్థి సమాచారాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాలని ఒడ్డెన్న తెలిపారు. అడ్మిషన్లు అయిన ప్రతి విద్యార్థి ఐడెంటిటీ రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.కమిషనర్ ఆదేశాల ప్రకారం ప్రతి కళాశాలలో త్వరలో ప్రిన్సిపాల్ లు నిర్వహించబోయే పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు.కళాశాలలో ఫర్నిచర్ ఇతర మరమ్మతులు నిమిత్తం ఇంటర్ బోర్డు మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసుకొని పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా పలువురు ప్రిన్సిపాల్ లు తమ కళాశాలలో సమస్యలను జిల్లా ఇంటర్ విద్య ప్రత్యేక అధికారికి తెలియజేశారు.సమావేశంలో జిల్లా లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.అంతకుముందు ఇంటర్ విద్య బోర్డు ప్రత్యేక అధికారి ఒడ్డెన్న నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల,వర్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల, నిజామాబాద్ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ లు,అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు.

## తాడేపల్లిగూడెం వైసిపి విస్తృత స్థాయి సమావే శంలో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి రాజు..




కాకినాడ జిల్లా/ప్రత్తిపాడు (నేటి శుభోదయ): తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైసిపి కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న వైసిపి పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమంలో నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం మాజీ శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ సీఎం వైసిపి ఇన్చార్జి కొట్టు సత్యనారాయణ అధ్యక్షతన జరుగుతున్న విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్సార్సీపీ పార్టీ ముఖ్య నాయకులు,అనుబంధ విభాగాల అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్స్, జడ్పీటీసీలు, ఎంపీపీలు,ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ఐ.టి.ఐ శిక్షణతో విరివిగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు

### సద్వినియోగం చేసుకోవాలని కోరిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

### కలెక్టర్ తో కలిసి ప్రభుత్వ బాలుర ఐ.టి.ఐ ను సందర్శించిన ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:జులై 10(నేటి శుభోదయ): విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పారిశ్రామిక శిక్షణ సంస్థలను నిరుద్యోగ,యువతీ యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి హితవు పలికారు.కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఆయన గురువారం నిజామాబాద్ పట్టణంలోని శివాజీనగర్ లో గల ప్రభుత్వ బాలుర ఐ.టి.ఐను సందర్శించారు. టర్నర్,ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, స్టెనో తదితర ట్రేడ్ లకు సంబంధించిన వర్క్ షాప్ లు, తరగతులకు వెళ్లి నిశిత పరిశీలన జరిపారు.వివిధ ట్రేడ్ లలో అందిస్తున్న శిక్షణ తీరు గురించి,అందుబాటులో ఉన్న యంత్ర పరికరాల గురించి ప్రిన్సిపాల్ యాదగిరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఐ.టి.ఐ లలో చేరిన వారికి మెరుగైన ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభించేలా నాణ్యతతో కూడిన శిక్షణ అందించాలని ఎమ్మెల్యే సూచించారు.విద్యార్థులతో మమేకమై,వారికి అందిస్తున్న శిక్షణ తీరుతెన్నుల గురించి వాకబు చేశారు.స్కిల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఐ.టి.ఐ శిక్షణకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు.వీటికి అనుసంధానంగా నేటి పారిశ్రామిక ఆవసరాలకు అనుగుణంగా అధునాతన కోర్సులలో శిక్షణ ఇప్పించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను కూడా ప్రభుత్వం నెలకొల్పిందని గుర్తు చేశారు.ఐటిఐ లలో శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి రైల్వే, బీడీఎల్,మిధాని వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు లభించడమే కాకుండా,సొంతగా పరిశ్రమలు స్థాపించుకునేందుకు,ప్రైవేట్ రంగంలో ఆకర్షణీయ వేతనాలతో బహుళ జాతి పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని సూచించారు.గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సాంకేతిక విద్యను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, యువతలో సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచాలని కృతనిశ్చయంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన వారు నేరుగా ఐ.టి.ఐ లలో ప్రవేశాలు పొంది,తాము ఎంచుకున్న కోర్సులలో శిక్షణ పొంది ఉద్యోగ,ఉపాధి అవకాశాలు దక్కించుకోవచ్చని తెలిపారు.శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్లేస్ మెంట్ ల కోసం టాటా వంటి ప్రముఖ కంపెనీలతో కూడా ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు.ప్రభుత్వ తోడ్పాటును విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఐ.టి.ఐలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,ఐ.టి.ఐ ఇన్స్ట్రక్టర్లు లు ఉన్నారు.

## ఆయిల్ పామ్ రైతులకు బైబ్యాక్ ఒప్పంద పత్రాలు అందజేత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:జులై 10(నేటి శుభోదయ): జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్న రైతులకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి,రాష్ట్ర ఉద్యానవన శాఖ సంచాలకులు యాస్మిన్ బాషా గురువారం బైబ్యాక్ ఒప్పంద పత్రాలు అందజేశారు.ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతులకు ప్రీ యునిక్ కంపెనీ తరపున ఈ పత్రాలను అందించారు. లాభదాయకమైన ఆయిల్ పామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలని ఈ సందర్భంగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.పంట సాగుకు ముందుకువచ్చే రైతులకు ప్రభుత్వ సబ్సిడీలతో పాటు,ఇతర అన్ని విధాల తోడ్పాటును అందిస్తామని అన్నారు. ఇప్పటికే జిల్లాలో 5600 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్నారని,ఈ సంవత్సరం 1500 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట దిగుబడి చేతికి వస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ అధికారి జి.వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు తయారు చేస్తే కఠిన చర్యలు

### నగరంలోని కల్లు డిపోలను తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు

### మంచి ఈత కల్లు నే విక్రయించాలి

### ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 10(నేటి శుభోదయ): కల్లు డిపోలలో కల్తీ కల్లు తయారు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని, మంచి ఈత వనం నుండి తెచ్చిన ఈత కల్లుతో కల్లు తయారు చేసి విక్రయించాలని ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి తెలిపారు.గురువారం నగరంలోని 1,2,3 కల్లు డిపోలను,కల్లు తయారీ కేంద్రాలను ఎక్సైస్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీ చేశారు.డిపోల్లో కల్లు తయారీలో తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలించారు.నగర పరిధిలోని మూడు కల్లు డిపోలలో లైసెన్స్ లను పరిశీలించారు.అనంతరం డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా



స్వచ్ఛమైన కల్లునే తయారు చేయాలని,కల్తీ కల్లు తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తయారీదారులకు సూచించారు.అనంతరం మల్లారంలో ఈత వనం తనిఖీ చేశారు.మల్లారంలో 16 ఎకరాల్లో ఉన్న ఈతవనాన్ని ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు తనిఖీ చేశారు. ఈతవనం నుంచే కల్లును సేకరించాలని,ఆ కల్లునే విక్రయించాలని తయారీదారులకు సూచించారు.కూకట్పల్లిలో ఘటనతో అప్రమత్తమయిన ఎక్సైజ్ అధికారులు కల్తీకల్లు తాగి ఐదుగురు మృతి చెందడంతో రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ అప్రమత్తమైంది. దీంట్లో భాగంగా నిజామాబాద్ జిల్లాలోనూ అధికారులు తనిఖీలు చేపట్టారు.నగరంలోని కల్లుడిపోలను అధికారుల తనిఖీలు చేశారు.స్వచ్ఛమైన కల్లునే అమ్మాలని ఆదేశాలు జారీ చేశారు.అధికారుల వెంట స్వప్న,ఎస్ హెచ్ ఓ సుష్మిత, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే వ్యక్తి గురువు

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:జులై 10(నేటి శుభోదయ): అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే వ్యక్తి గురువు అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు.గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మల్లారంలో ఉన్న శ్రీ లింగేశ్వర ఆశ్రమాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆశ్రమాధిపతి పిట్ల కృష్ణమహారాజ్ గురూజీని దర్శించుకొని వారి



ఆశీర్వాదాలను పొందారు.అనంతరం దత్త గుడి,నిరుకొండ హనుమాన్, పలు దేవాలయాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గురువు అంటే అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే వ్యక్తిని గురువులుగా భావిస్తాం అన్నారు.ప్రతి వ్యక్తికి మొదటి గురువులు వారి తల్లి తండ్రులే అని అన్నారు.సనాతన హిందూ ధర్మంలో గురువులకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః,గురుః సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః అంటు గురువులను త్రిమూర్తులతో సమానంగా కొలవడం జరుగుతుందన్నారు.గురుపౌర్ణమి పర్వదినం గురువులకు కృతజ్ఞతలు చెప్పే రోజు మాత్రమే కాకుండా, విజ్ఞానాన్ని, సంస్కారాన్ని,ఆధ్యాత్మికతను విశ్వసించేవారి కోసం గొప్ప అనుభూతిని కలిగించే దినం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భాస్కర్ శివునూరు,శ్రీధర్,సతీష్,బాబీ సింగ్,నాయకులు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

### బీసీలకు 42% రిజర్వేషన్ అమలుపై హర్షం వ్యక్తం చేసిన నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్



(నేటి శుభోదయ): దినపత్రిక శంషాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనేగౌని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఈ రోజు జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు అవసరమైన ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. 2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చేసిన ప్రకటనను ఆయన "సామాజిక విప్లవానికి నాంది"గా అభివర్ణించారు. ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారు భారత్ జోడో యాత్రలో చేసిన "జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి" అన్న డిమాండ్‌ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు,ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారికి,అలాగే మంత్రివర్గ వర్గ సభ్యులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. "తెలంగాణ సమాజం, ముఖ్యంగా బీసీ సామాజిక వర్గం,సామజిక న్యాయం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని" అనేగౌని శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు

## జీవనశైలి వ్యాధులపై సమీక్ష




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: జులై 10(నేటి శుభోదయ): జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య ఉప కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో నిర్వహిస్తున్న జీవనశైలి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు,చికిత్స రిఫరల్ సర్వీసెస్ పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ఎన్సిడి డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ అబ్దుల్ వాసి హాజరైనట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర పరిధిలో ఆశాలు,ఏఎన్ఎంలు ఆబా కార్డు జనరేషన్,ఏఎన్ఎం పరీక్షలు చేసి,పిహెచ్ సి వైద్యాధికారికి రిఫర్ చేయాలని,డబుల్ ఎంట్రీ, డమ్మీ ఎంట్రీ లాంటివి చేయరాదని ఈ సందర్భంగా సూచించారు.ఈ సందర్భంగా డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్



మాట్లాడుతూ హైపర్ టెన్షన్ డయాబెటిస్ క్యాన్సర్ సంబంధించిన 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ చేసే నిర్ధారణ పరీక్షలు,చికిత్స యొక్క నూతన సవరణలపై ట్రీట్మెంట్ ప్రోటోకాల్స్ పై వైద్యాధికారుల సందేహాలను అన్నింటిని నివృత్తి చేయడం జరిగింది. ప్రైవేటులో చికిత్స పొందుతున్న వారందరూ ప్రభుత్వ చికిత్స విధానంలోకి రావాలని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో పిఓఎన్సిడి డాక్టర్ సామ్రాట్ యాదవ్, కోఆర్డినేటర్ పి వెంకటేశం,డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు హాజరయ్యారు.

## సార్వత్రిక సమ్మె విజయవంతం చేసిన కార్మికులకు ధన్యవాదాలు

### సమ్మె స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాటం -ఇఫ్ట్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:జులై 10(నేటి శుభోదయ): సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసినందుకు కార్మికులకు ధన్యవాదాలు తెలుపడంతో పాటు సమ్మెస్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయాలని ఇఫ్ట్ నగర కమిటీ తెలిపారు.గురువారం ఇఫ్ట్ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలో ద్వారకానగర్ ఇఫ్ట్ నగర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించటం జరిగింది. నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ జులై 9న జరిగిన సార్వత్రిక సమ్మెను నిజామాబాద్ నగరంలో ఐఎఫ్టియు అనుబంధ సంస్థ కార్మిక సంఘాలు విజయవంతం చేసినందుకు అలాగే ప్రజలు సహకరించినందుకు ఐఎఫ్టియు నగర కమిటీ నుండి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం శివకుమార్,డి మల్లికార్జున్ లు మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని నిరసన కార్యక్రమంతో డిమాండ్ చేయడం జరిగింది, సమ్మె లో పాల్గొన్న కార్మికులను చూసి ఇప్పటికైనా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కార్మికుల నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.కార్మిక వ్యతిరేక విధానాలు ఈ నిరసన కార్యక్రమం చూసి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే భవిష్యత్తులో ఐ ఎఫ్ టి యు పోరాటాలు కార్యచరణ తీసుకుంటామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూరగాయల హోల్సేల్ మార్కెట్ హమాలి అధ్యక్షుడు ఏం మోహన్,దాసు,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రమేష్, రాజు,నారాయణ,ఇలియాస్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి న్యూసెన్స్ చేసిన వ్యక్తికి ఏడు రోజుల జైలు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:జులై 10(నేటి శుభోదయ) : తేదీ 09 రాత్రి అతిగా మద్యం సేవించి,రైల్వే స్టేషన్ ప్రాంతంలో న్యూసెన్స్ చేసి, శాంతి భద్రతలకు ఆటంకం కలిగించిన షేక్ ఫెరోజ్ తండ్రి ముక్తార్,వయస్సు 30 సంవత్సరాలు నివాసం మగడము నగర్ నాందేడ్ జిల్లా మహారాష్ట్ర ని 355 బి ఎన్ ఎస్ 70 (ఏ) సీపీ యాక్ట్ సెక్షన్ కింద కేసు నమోదు చేసి, స్పెషల్ సెకండ్ క్లాస్ జడ్జి ముందు హాజరు పరచగా అట్టి వ్యక్తికి ఏడు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఒకటవ టౌన్ ఎస్ హెచ్ ఒ రఘుపతి తెలిపారు.కోర్టు ఉత్తర్వుల ప్రకారం సదరు ముద్దాయిని జైలుకు పంపించడం జరిగిందని తెలిపారు.ఎవరైనా మద్యం తాగి పబ్లిక్ ప్లేస్ లలో న్యూసెన్స్ చేస్తూ శాంతి భద్రతలకు ఆటంకం కలిగించిన వారిపైన తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు.